VISALAANDHRA Phone 5301 ఉదయం ★★ Regd No. H. 201

విశాలాంధ్ర

702890

సంపుటి 18 సంచిక 242] విజయవాడ 7—12—1968 శనివారం [6 పేజీలు 12 పై.

"విశాలాంధ్ర"
చందా వివరాలు
దినం 12 పైసలు ఆదివారం సంచిక 15 పైసలు

	ఏజంటుద్వారా		పోస్టుద్వారా
సంవత్సరానికి	రు 44.00	....	రు 58.00
నెలలకు	రు 22.00	....	రు. 29.00
3 నెలలకు	రు 11.25	....	రు 14.50
నెలకు	రు 3.75	....	రు. 5.00

కండ్లకు రక్షణ కలిగించి వారి
అందమును ఇనుమడింప చేయును
దర్బారు కాటుక
(రిజిష్టర్డు)
ఉత్పత్తిదారులు : రాంబీర్ అండ్ కో., బొంబాయి-4
దర్బార్ గంథం, కుంకుమ తయారు చేయువారు

రివెన్యూబోర్డు అధికారి బంధువుకు 74 ఎకరాల బంజరు దత్తం

కుంభకోణంపూర్తివివరాలుసభముందుంచాలన్నస్పీకర్‌సూచనకుమంత్రిసమ్మతి

హైదరాబాద్, డిసెంబరు 6

విశాఖపట్నం జిల్లాలో 74 ఎకరాల ప్రభుత్వ బంజరు భూమిని, రెవిన్యూబోర్డుకు చెందిన ఒక ఉన్నతాధికారి బంధువుకు గ్రాంట్ చేసిన విషయమై రాష్ట్ర శాసనసభలో నేడు కొంత సేపు రభస జరిగింది.

రివెన్యూబోర్డుఉన్నతోద్యోగి బంధువయిన ఒక మహిళకు 74 ఎకరాలబంజరును గ్రాంట్ చేసిన విషయం యదార్థమేనని మొదట రివిన్యూమంత్రి శ్రీ వి. బి. రాజు చెప్పారు.

తర్వాత అదే ప్రశ్నను యింకో రూపంలో అడిగినప్పుడు మంత్రి కాదని చెప్పటంతో సభలో గందరగోళం ఏర్పడింది.

ఈ కుంభకోణానికి బాధ్యుడయిన రివెన్యూ బోర్డు ఉద్యోగిని కాపాడటానికి ప్రభుత్వం యత్నిస్తున్నదని సభ్యులు విమర్శించారు.

1960-65 సంవత్సరాల మధ్య విశాఖపట్నం తాలూకాలోని కొన్ని గ్రామాలలో బంజర్లకు ఏవిధమైన పట్టాలు యివ్వలేదని ఒక ప్రశ్నకు జవాబు యిస్తూ రివెన్యూమంత్రి అన్నారు.

1958-63 సంవత్సరాలలో అదే గ్రామాలలో రివెన్యూబోర్డు పట్టాలు యిచ్చిన భూములు, పట్టాలు పొందినవారి పేర్ల వివరాలను మంత్రి సభవారికి సమర్పించారు.

మంత్రి యిచ్చిన పేర్లలో ఒకరికి 74 ఎకరాలు గ్రాంటు చేయబడింది.

ఇంత పెద్ద మొత్తంలో బంజరు భూమిని ఒకే వ్యక్తికి ఎందుచేత రివెన్యూబోర్డుఇచ్చిందని పలువురు సభ్యులు కోపంగా అడిగారు. ఈ భూమికి పట్టాపొందిన మహిళ ధనవంతురాలని సభ్యులు అన్నారు

రాజకీయ బాధితులకయినా 2½ ఎకరాలు మించి యివ్వని ప్రభుత్వం ఆ జిల్లాకు చెందని ఆ మహిళకు ఎలా అంతభూమి ధారాదత్తం చేసిందని ప్రశ్నించారు

తమ బంధువులకు యిలా పట్టాలు మంజూరుచేయటం 1962 నుండి రివెన్యూబోర్డు అధికారులకు పరిపాటి అయిందని కొందరు సభ్యులు ఆగ్రహం వెలిబుచ్చారు.

రివెన్యూమంత్రి సభ్యులకు సమాధానం చెబుతూ, ఎవరినీ రక్షించాలని ప్రభుత్వం కోరటం లేదని అన్నారు.

ఈ పట్టాల మంజూరుకు సంబంధించిన యావత్తు సమాచారాన్ని శీతాకాల సమావేశం అయ్యేలోగా సభవారి ముందుంచాలని స్పీకర్ చేసిన సూచనను మంత్రి ఆమోదించారు.

హైదరాబాద్ విశాలాంధ్ర విలేకరి యింకా యిలా వ్రాస్తున్నారు:

"ప్రతిపక్ష సభ్యుల ఆరోపణ దుర్బుద్ధితో కూడినదని ముఖ్యమంత్రి జోక్యం చేసుకొని వ్యాఖ్యానించటంతో, ప్రతిపక్ష సభ్యులకూ, అధికార పక్ష సభ్యులకూ మధ్య తీవ్ర వాగ్యుద్ధం జరిగింది

కమ్యూనిస్టు సభ్యులు శ్రీ కె. గోవిందరావు ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ సన్యాసిరావు ప్రశ్నకు జవాబుగా విశాఖపట్నం తాలూకాలో రివెన్యూబోర్డు గ్రాంటు చేసిన పట్టాల వివరాలు సభ ముందుంచారు

రివెన్యూబోర్డు అధికారులు తమ అధికారాన్ని, బంధువులు, మిత్రులకు యిలా పట్టాలు యివ్వటానికి దుర్వినియోగం చేస్తున్నారని కమ్యూనిస్టు పక్ష నాయకులు శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు అన్నప్పుడు, "దుర్బుద్ధితో కూడిన ఆరోపణలు" చేయవద్దని అన్నారు.

దానికి సి హెచ్. రాజేశ్వరరావు జవాబు యిస్తూ తాను చేసిన ఆరోపణలు దుర్బుద్ధితో కూడినవని ముఖ్యమంత్రి రుజువు చేస్తారా, అని సవాలు చేశారు.

"సభ్యులు చేసిన ఆరోపణలు అల్పమైనవి కావనే" తానన్న మాటలకు అర్థమని ముఖ్యమంత్రి అన్నారు.

ప. గో. జిల్లాలో లక్ష ఎకరాల్లో ఐ. ఆర్-8 సాగు

మచిలీపట్టణం, డిసెంబరు 6

పశ్చిమ గోదావరిజిల్లాలో సుమారు ఒక లక్ష యకరాలలో ఎక్కువ పంట పండే ఐ.ఆర్-8 రకం విత్తనాలు సాగుచెయ్యనున్నట్లు భీమవరంలో ఇటీవల జరిగిన వ్యవసాయ సభలో ఆకివీడు బ్లాక్ డెవలప్‌మెంటు అధికారి తెలిపారు. రాబీ పంటల తరుణంలో సుమారు 30 వేల ఎకరాల్లో పై పథకం క్రింద పరిసాగుచేయబడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

మెట్ట ప్రాంతాల బ్లాకులకు సి హెచ్. 45 (దోరన్ బసంగి) విత్తనాలు సరఫరా చెయ్యబడతాయనీ విత్తనాల క్షేత్రాలకు ఏర్పాట్లు జరుగుతున్నాయనీ సకాలంలో విత్తనాలు సరఫరా చెయ్యబడతాయనీ జిల్లా కలెక్టరు శ్రీ కె. సుబ్రహ్మణ్యం చెప్పారు. డిపాగ్ పద్ధతిలో నారు పోసేందుకు పొలిథిన్ సంచులు ఎక్‌స్టెన్షన్ అధికారులకు సరఫరా చేస్తామనీ డిపాగ్ పద్ధతిని చేబట్టే రైతాంగానికి అయిన ఖర్చులలో 50 శాతం సబ్సిడీ యివ్వబడుతుందనీ చెప్పారు.

డార్జిలింగ్ కొండ ప్రాంతాలకు స్వయం ప్రతిపత్తి తిరస్కృతి

లోక్‌సభలో శ్రీ శుక్లా ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 6

డార్జిలింగ్‌లోని కొండ ప్రాంతాలను అభివృద్ధి చేయవలసిన అవసరాన్ని ప్రధాని ఇందిరాగాంధీ గుర్తించినా, ఆ ప్రాంతాలకు స్వయం ప్రతిపత్తి యివ్వవలసిందిగా 1966 అక్టోబర్‌లో ఒక ప్రతినిధివర్గం సమర్పించిన మెమొరాండంలోని సూచనను అంగీకరించలేదని హోం శాఖ స్టేట్ మంత్రి శ్రీ వి. సి. శుక్లా నేడు లోక్‌సభలో వ్రాతపూర్వకంగా తెలియజేశారు.

ఉద్రిక్త వాతావరణంలో శాసనసభ చర్చలు

రాఘవరెడ్డి ఇంటి సోదాపై ప్రవేశపెట్టిన వాయిదా తీర్మానంపై స్పీకర్ రూలింగ్ వాయిదా

హైదరాబాదు డిసెంబరు 6

శాసనసభ్యుడు శ్రీ రాఘవరెడ్డి ఇంటిపై ఆయనలేని సమయంలో పోలీసులు జరిపిన సోదాపై అన్ని ప్రతిపక్ష పార్టీలకు చెందిన నాయకులు, కొంత మంది ఇండిపెండెంటు సభ్యులు, శాసనసభలో ప్రవేశపెట్టిన వాయిదా తీర్మానంపై నేడు ఉద్రిక్త వాతావరణంలో చర్చలు జరిగాయి.

నల్లగొండజిల్లాలో జరిగిన రెండు హత్యలను గురించి, లక్ష్మారెడ్డిని గురించి ముఖ్యమంత్రి వర్ణన ప్రారంభించడంతో, ప్రతిపక్ష సభ్యులు శ్రీ బి. నరసింహారెడ్డి, శ్రీ రాఘవరెడ్డి అడ్డుతగిలి, లక్ష్మారెడ్డికి తమ పార్టీతో సంబంధం లేదనీ, తమ పార్టీ నుండి ఆయనను బహిష్కరించడం జరిగిందనీ అన్నారు. ఆ దశలో స్పీకరు కలుగజేసుకొని ముఖ్య మంత్రి చెప్పేది వినవలసిందిగా చెప్పారు. "మీ పార్టీని, మిమ్మల్ని బయట పెట్టుకుంటున్నారు" అని స్పీకరు నరసింహారెడ్డిని ఉద్దేశించి అన్నారు.

శివయ్య (కమ్యూ) : వారంటు లేకుండా ఏదైనా యింట్లో పోయిన వస్తువులు, వస్తువుల కోసం మాత్రమే అధికారి సోదా జరిపేందుకు భారత శిక్షాస్మృతిలోని నిబంధనలు అవకాశం కలిగిస్తున్నాయేగాని, ఒక యింట్లో రహస్యంగా వున్నట్లు భావించి, ఆ వ్యక్తిని అరెస్టుచేసేందుకు అవకాశంలేదు. అందుచేత పోలీసులు జరిపిన సోదా చట్టవిరుద్ధం.

సి. హెచ్. రాజేశ్వరరావు (కమ్యూ) కావలసిన వ్యక్తి ఆ యింట్లో దొరక్కపోవడంవల్ల ఆ సోదా రాజకీయ దురుద్దేశ్యంతో జరిపినట్లు స్పష్టమైంది ఆ గ్రామంలో రాఘవరెడ్డి ప్రతిష్టను దెబ్బకొట్టటం, గ్రామ ప్రజలలో ఆయనపై అనుమానాలు కలగజేయడం ఆ సోదా ఉద్దేశం.

లక్ష్మారెడ్డి నేరంచేసినట్లు ప్రకటించబడిందనీ రాఘవరెడ్డి యింట్లో ఆ నేరస్థుడు వుంటున్నట్లు పోలీసు అధికారికి సమాచారం అందిందనీ ముఖ్యమంత్రి చెప్పారు. పోలీసు అధికారికి తప్పుడు సమాచారం అందడానికి అవకాశం వుంది అంతమాత్రం చేత, వారంటు లేకుండా ఒక యింటిని సోదా చేసేందుకు పోలీసుకు అధికారం లేకపోదు

కొన్ని రాష్ట్రాల్లో శాసన సభ్యుల ఇళ్లల్లో సోదాలు చేసిన ఘటనలు వున్నాయనీ అందువల్ల యీ సోదా కారణంగా, సభ్యునిహక్కులకు భంగం వాటిల్లలేదనీ ముఖ్యమంత్రి అన్నారు.

వాయిదా తీర్మానంపై స్పీకరు తన రూలింగ్‌ను వాయిదావేసి ఎజెండాలోని యితర అంశాన్ని తీసుకున్నారు.

దక్షిణ మహారాష్ట్రలో స్వల్ప భూకంపన

సాంగ్లీ (మహారాష్ట్ర) డిసెంబరు 6

దక్షిణ మహారాష్ట్రలోని సాంగ్లీలో ఈ రోజు స్వల్పంగా భూమి కంపించింది.

తెల్లవారుఝామున 4 గంటల 20 నిముషాలకు కొద్ది సెకండ్లపాటు ఈ కంపనం వుంది

నష్టం జరిగినట్లు వార్తలు ఇంత వరకు ఏమీలేవు.

అంతా పెద్దలే! మరి యీ కేసు లేమిటి?

న్యూఢిల్లీ, డిసెంబరు 6

గత మూడేండ్ల కాలంలో కేంద్ర గూఢచారి శాఖ పెట్టిన 13 కేసుల్లో ఒక రాష్ట్ర ముఖ్యమంత్రితో బాటు ముగ్గురు ఎం. ఎల్. ఏ.లు ఆరుగురు, పార్లమెంటు సభ్యులు, ఒక మాజీ పార్లమెంటు సభ్యుడు, నలుగురు మునిసిపల్ కౌన్సిల్ మెంబర్లు ఒక రాజకీయపార్టీకి చెందిన ప్రదేశ్ సమితి సభ్యుడు, మరికొందరు యిరుక్కుని ఉన్నారు.

శ్రీ బి. ఎన్. సింగ్ అడిగిన ప్రశ్నకు జవాబిస్తూ హోంమంత్రి శ్రీ వై. బి. చావన్ నేడు లోక్‌సభలో పై సమాచారాన్ని తెల్పారు.

వారిపై మోపబడిన నేరారోపణల్లో ధన దుర్వినియోగం, బంగారం, మోసం, విశ్వాసఘాతుకం, మోటారుకార్ల కంట్రోలు ఆర్డరుకు విరుద్ధంగా మోటారుకారు అమ్మకం లంచంపట్టడం, దిగుమతి లైసెన్సు దుర్వినియోగం ఉన్నాయి,

వీటిలో 3 కేసులను రుజువు చెయ్యలేక పోయారు. ఒక కేసులో ముద్దాయి నిర్దోషి అని విడుదల చెయ్యబడ్డాడు.

రెండు కేసులు కోర్టులో నడుస్తున్నాయి మూడు కేసుల్లో నిందితులకు శిక్షలు విధించబడ్డాయి. సాక్ష్యం లేనందున రెండు కేసులు ఉపసంహరించుకోబడ్డాయి ఒకటి విచారణలో ఉంది. మరో కేసులో కోర్టులో ఛార్జిషీటు పెట్టాలని నిర్ణయించబడింది.

తెలంగాణా కౌల్దారీ సవరణ చట్టం

శాసనసభచే ప్రాంతీయ కమిటీకి దఖలు

హైదరాబాదు, డిసెంబరు 6

ఆంధ్ర ప్రదేశ్ (తెలంగాణా ప్రాంత) కౌల్దారీ, వ్యవసాయ భూముల (మూడవ సవరణ) చట్టాన్ని (1968) శాసన సభ నేడు ప్రాంతీయ కమిటీకి పంపడానికై నిర్ణయించబడింది. రివెన్యూ మంత్రి శ్రీ వి. బి. రాజు ఈ బిల్లును ప్రవేశపెట్టారు.

ఆంధ్రప్రదేశ్ తెలంగాణాప్రాంత కౌల్దారీ చట్టం (1950) లోని ఐదవ అధ్యాయం 47 వ సెక్షన్ క్రింద తెలంగాణా ప్రాంతంలో వ్యవసాయ భూములను బదిలీ చేయడానికి తహసీల్‌దారు అనుమతించవలసిన అవసరం వుంది. ఏ పరిస్థితుల్లో అటువంటి అనుమతి యివ్వడానికి వీలులేదో అదే అధ్యాయంలోని యితర సెక్షన్‌లు 48, 49ఎ, 49, 50, 50 ఎ లలో పేర్కొనబడింది.

పై నిబంధనలు అనేక సంవత్సరాలుగా అమలులో వున్నప్పటికీ, తహశీలుదారు అనుమతి లేకుండానే, విస్తృత ప్రాతిపదికపైన భూముల బదిలీలు జరిగాయి చట్టంలోని 50-బి సెక్షన్ మేరకు ఆ బదిలీలను క్రమబద్ధం చెయ్యటం అవసరమని ప్రభుత్వం భావించింది.

ఈ తృతీయ సవరణ బిల్లువల్ల 47 సెక్షను తొలగించబడుతుంది ఐదవఅధ్యాయంలోని మరికొన్ని సెక్షన్‌లు అందుకు అనుగుణంగా సవరించబడతాయి.

మూల చట్టంలోని 48 వ సెక్షన్‌కుబదులు ఈ క్రింది సెక్షన్ చేర్చబడుతుంది.

1961 ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ భూముల పరిమితి చట్టం సెక్షన్ 4 లో పేర్కొనబడిన మేరకు కుటుంబ కమతం కంటె తక్కువ భూమికి భూములను బదిలీపొందిన వారు కలిగివుంటేనే, వ్యవసాయ భూముల శాశ్వత బదిలీ చెల్లుబడి అవుతుంది

వ్యవసాయదారుకాని వ్యక్తి బదిలీచేసిన భూములకు, ఒక వ్యవసాయదారు తన వృత్తిని వదులుకోవాలనే వుద్దేశంతో, తన స్వాధీనంలో వున్న భూములను అన్నింటినీ బదిలీ చేయడానికి, పైన పేర్కొన్న కుటుంబ కమతాలలో మూడవ వంతు భూమిని అట్టేవుంచుకొని, బదిలీ చేసిన మిగిలిన భూముల విషయంలోను పై క్లాజు వర్తించదు.

తనకు యివ్వబడిన, లేక యివ్వబడనున్న డబ్బుకు హామీగా తన భూమిని స్వాధీనం చేయబడినట్లు గాని, స్వాధీనం చేస్తామనిగాని షరతు పెట్టుకున్న వ్యవసాయ భూముల తనఖాలు ఏవీచెల్లవు.

రు. 650 కోట్లతో రాష్ట్ర చతుర్థ ప్రణాళిక

శాసన సభకు ముఖ్యమంత్రి సమర్పణ

హైదరాబాదు, డిసెంబరు 6

రాష్ట్ర నాల్గవ పంచవర్ష ప్రణాళిక రూ. 650 కోట్లతో తయారు చేయబడింది. అందులో సగము (రూ. 325 కోట్లు) విద్యుచ్ఛక్తి మరియు నీటిపారుదలలకు వినియోగించాలని ఉద్దేశింపబడిందని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు శాసనసభలో రాష్ట్ర నాల్గవ పంచవర్ష ప్రణాళికను చర్చకు ప్రతిపాదిస్తూ తెలియచేశారు.

పైన చెప్పిన రు. 325 కోట్లు ఆ పథకాలకు ఖర్చుపెడితే, ప్రస్తుతం ఉత్పత్తి అవుతున్న580 మెగావాట్లవిద్యుచ్ఛక్తికిమరో 500 మెగావాట్లు కలుస్తుంది. ఈ రు. 325 కోట్లలో 90 శాతం ప్రస్తుతం మిగిలిన పథకాలుపూర్తి చేయడానికి ఖర్చు పెట్టబడుతుంది. పెద్దది మరియు మధ్యతరగతి నీటిపారుదల పథకాలకు రు. 109 కోట్లు అవుతుంది. మొత్తం ప్రణాళికలో ఇర్రిగేషన్, మిగిలిపోయిన పనులతోసహా మిగతా రంగాలలోని మిగిలిపోయినపనులకు రు. 350 కోట్లు కేటాయించబడిందని ముఖ్య మంత్రి చెప్పారు.

కరువుకు గురిఅయినప్రాంతాలను, వెనుకబడిన ప్రాంతాలు, అలాగే తెలంగాణా నిధుల వినియోగానికి ప్రాధాన్యత ఇవ్వబడుతుంది పారిశ్రామికాభివృద్ధికి రూ. 48 కోట్లు కేటాయించబడింది.

విద్యుత్, మరియు నీటి పారుదల పథకాలకు ఇచ్చిన అత్యధిక ప్రాధాన్యతవలన రానున్న అయిదేండ్లలో 20 లక్షల ఎకరాల ఆయకట్టు అభివృద్ధి అవుతుంది,

గతమూడు పంచవర్ష ప్రణాళికలలోను పదిలక్షల ఎకరాలకు మాత్రమే ఆయకట్టు అభివృద్ధి చెందిందని అయన చెప్పారు.

దుర్భరదుర్భిక్షానికి గురి అయిన ప్రాంతాలకు రూ. 51 కోట్లు, తెలంగాణా నిధులకు రూ 40 కోట్లు కేటాయించటం జరిగింది. మేఘాద్రిగడ్డ పథకానికి రు 3 కోట్లు కేటాయింపబడింది. కేంద్రము రాష్ట్రాలకుఇచ్చే మొత్తము సహాయము జనాభా ప్రతిపాదికపై 60 శాతము, మిగిలి పోయిన పథకాలకు 10 శాతం, దుర్భిక్ష ప్రాంతాలకు 10 శాతం తలసరి ఆదాయంపైన 10 శాతము పన్నుల ప్రయత్నాల ఆధారముగా 10 శాతము ఇవ్వవలసి ఉంటుందని తెలిపారు.

శ్రీ సి హెచ్ రాజేశ్వర రావు. (సి.పి.ఐ), పనులా? పన్నులా? అని అడిగారు.

ముఖ్యమంత్రి : పన్నులు అని చెప్పారు

ప్రభుత్వ రంగం ఎంత అయినప్పటికీ అన్ని రాష్ట్రాలకు కేంద్ర ప్రణాళికలో రు. 7,500 ఇవ్వాలని చెప్పామని ముఖ్యమంత్రి చెప్పారు.

రానున్న అయిదు సంవత్సరాలలో మన రాష్ట్రము రూ. 100 కోట్లు సమకూర్చ గలదని ప్రణాళిక సంఘానికి తెలిపాము. వనరుల పెంపుకు కొన్ని చేయవలసివున్నది. వాటి మనమంతా కలసి తదుపరి ఆలోచించిచేద్దామని, ముఖ్యమంత్రి అన్నారు.

మన రాష్ట్రములో అమ్మకపు పన్ను ఆదాయము రూ 85 కోట్లు వున్నపుడు ఎక్సైజ్ డ్యూటీ రూ. 2.5 కోట్లు, వుండే. దాన్నివసూలుచేసుకొనేఅధికారం కేంద్రప్రభుత్వం కోరగా అన్ని రాష్ట్రాలు అంగీకరించి ఇచ్చాయి. ఇప్పుడు మన రాష్ట్రంలో అమ్మకపుపన్ను రూ. 30 కోట్లకు పెరిగింది, అందులో 5 కోట్లు ఎక్సైజు డ్యూటీ వుంటుంది, దానిని మనమే వసూలు చేసుకొనే అధికారాన్ని మనకే ఇవ్వమని కోరుతున్నామని అన్నారు.

కేంద్రములోని విద్యా, వ్యవసాయ, సాంఘిక సంక్షేమ, సహకార మంత్రిత్వ శాఖలను రద్దు చేయమని రాష్ట్రాలు కేంద్రానికి చెపుతోందని, అవి అనవసరమని. అవసరమనుకొంటే రాష్ట్రాలలో గల ఆ యా శాఖల మధ్య సంబంధాలు నెలకొల్పే సంస్థ ఏర్పరచుకోవచ్చునన్నారు.

దృఢమైన రాష్ట్రాలతో గట్టి కేంద్ర ప్రభుత్వము కావాలని తాను కోరుతున్నానన్నారు లోటు బడ్జెట్ విధానము అసలు పనికిరాదని చెప్పడము సబబు కాదన్నారు అనతికాలములో ఫలితాలనిచ్చే పథకాలపై ధనాన్ని వెచ్చించితే ప్రయోజనముంటుంద

(మిగతా 2 వ పేజీలో)

వినోదపు పన్ను బిల్లుపై ప్రభుత్వ వెనకడుగు: తిరిగి వాయిదా

కాంగ్రెసుతోసహా అన్ని పక్షాల సభ్యుల తీవ్ర విమర్శల మధ్య

హైదరాబాద్, డిసెంబరు 6

టిక్కెట్టు, లేదా పాస్ లేకుండా వినోద కేంద్రాలలో విన ప్రేక్షకునికి రు. 50 లు జరిమానా విధించడానికి ప్రభుత్వం తలపెట్టిన ఆంధ్రప్రదేశ్ వినోదపు పన్ను సవరణ బిల్లు (1968) కి కాంగ్రెసుతో సహా అన్ని పక్షాల నుండి తీవ్రమైన వ్యతిరేకత వ్యక్తమైన ఫలితంగా ఆ బిల్లుకు సభ ఆమోద ముద్ర వేయించుకొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం రెండవరోజున చేసిన గట్టి ప్రయత్నం నేడు శాసనసభలో త్రిప్పికొట్టబడింది. ఇది ప్రభుత్వంపై ప్రతిపక్షాల రెండవ విజయం.

సభ్యులకు నచ్చచెప్పడానికి రివెన్యూ మంత్రి శ్రీ వి. బి. రాజు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి తీవ్ర ప్రయత్నంచేసి, తుదకు విఫలులయారు. బిల్లుపై పరిశీలన శనివారానికి వాయిదా వెయ్యబడింది.

ఈనెల 4 వ తేదీన యీ బిల్లును ప్రవేశపెట్టటం, అ రోజే ఆమోద ముద్ర పొందడానికి ప్రభుత్వపక్షం చేసిన తొలి యత్నం విఫలం కావడం పాఠకులకు విదితమే.

నేడు చర్చను శ్రీ యన్. రాములు. (డి యఫ్) ప్రారంభించారు.

సినిమా థియేటర్ల గేట్లవద్ద డబ్బులు పుచ్చుకొని లోపలకు పంపుతుంటారనీ, యీ బిల్లువల్ల యిటువంటి అక్రమ పద్ధతులకుబాధ్యులైనవారు శిక్షింపబడక, అమాయక ప్రజలు శిక్షింపబడతారనీ, కాబట్టి ఆ భాగాన్ని తొలగించాలనీ, శ్రీయుతులు ప్రగడ కోటయ్య (కాం), కె. గోవిందరావు (కమ్యూ), కె. ప్రభాకరరావు (పి. డి. ఎ.), కె. ముసుస్వామి (డి. యఫ్.), జి. సి. వెంకన్న (కాం), టి. వి. యస్. చలపతిరావు (కాం) తదితరులు వక్కాణించారు.

వి. బి. రాజు. బిల్లు సదుద్దేశంతో కూడినది.

ప్రగడ కోటయ్య : గేటుదగ్గర డబ్బులు పుచ్చుకొనేవారిదా తప్పు? లేక లోపల ప్రవేశించిన అమాయక ప్రేక్షకులదా ?

మంత్రి : అందుకే లోపలకువెళ్ళేవారిపై టిక్కెట్టు పుచ్చుకొనే బాధ్యతను బిల్లు ఉంచుతోంది,

ప్రగడ కోటయ్య హాలుమేనేజరు డబ్బులు పుచ్చుకొని, వంద ఉచితప్యాసులు యిస్తూంటే ఏమిచేయగలుగుతున్నారు?

ముఖ్యమంత్రి : అన్ని ఉచిత ప్యాసులు యిచ్చి సినిమాహాలు నడిపే ప్రొప్రైటరు ఎవరు ఉన్నారు? డబ్బు తీసుకొని, ఆ ఫ్రీ ప్యాసులు యిచ్చి పంపితే, ప్రొప్రైటరు శిక్షార్హుడౌతాడు.

వావిలాల : ఫ్రీ పాసులతో చిక్కులేదు లోపలకు వెళ్ళమని, కూర్చోమని ప్రొప్రైటరు క్రిందకు పెడతాడు, చెక్కింగ్ ఆఫీసరు ప్రేక్షకుణ్ణిపట్టుకోవచ్చు అప్పుడు అనుమతి తీసుకోవడం అన్నదానికి అర్థం ఏమిటి ?

టి. వి. యస్: దీనిని అమలు జరపడంలో చాలా చిక్కులు వున్నాయి. పట్టుబడినవారు

(మిగతా 2 వ పేజీలో)

హిందుస్థాన్ షిప్‌యార్డులో కార్మికుల దుర్భర పరిస్థితి

శాసనసభలో సావధాన తీర్మానం

హైదరాబాద్, డిసెంబరు 6

విశాఖపట్టణం హిందుస్థాన్ షిప్‌యార్డులో మేనేజిమెంటు అనుసరిస్తున్న కార్మికవ్యతిరేక విధానాల కారణంగా పరిస్థితి క్షీణిస్తోందని శ్రీ డి. సన్యాసిరావు (ఇండి) నేడు శాసనసభలో తాను ప్రవేశపెట్టిన సావధాన తీర్మానంపై ప్రసంగిస్తూ కార్మికమంత్రి దృష్టికి తెచ్చారు

షిప్ యార్డులోని కార్మికులకు వేతన సంఘం నిర్ణయించిన వేతనాలు అమలు పరచాలని డిమాండ్ చేశారు. షిప్‌యార్డులో, సుమారు 5400 మంది కార్మికులున్నారనీ. వారి వేతన స్కేళ్ళను చాలా కాలం క్రితం నిర్ణయించబడినవని అన్నారు.

అంతే కాకుండా, కొందరు కార్మికులపై మేనేజిమెంటు ఏవో నేరాలు ఆరోపించి, హైకోర్టు నిర్దోషులని తీర్పు యిచ్చినా వారిని ఉద్యోగాల నుండి తొలగించిందని చెప్పారు.

ముగ్గురు కార్మికులు తొలగించబడ్డారనీ. అక్టోబరులో వేతనాలు తీసుకోడానికి కార్మికులు నిరాకరించారనీ మంత్రి శ్రీ వై. వి. రెడ్డి సావధాన తీర్మానానికి సమాధానంగా చెప్పారు.

మద్రాసు రాష్ట్రం పేరు మార్పుకు రాజ్యసభ ఆమోదం

న్యూఢిల్లీ డిసెంబరు 5

మద్రాసు రాష్ట్రం పేరును తమిళనాడుగా మార్చే బిల్లుకు నేటి రాజ్యసభలో ఆమోదం లభించింది.

ఈ బిల్లును గతంలోనే లోక్‌సభ ఆమోదించింది.

1963 లోనే తాను తీసుకవచ్చినరాజ్యాంగ సవరణ బిల్లును ప్రభుత్వంతిరస్కరించడానికి సంబంధించి శ్రీ భూపేష్‌గుప్తా(కమ్యూనిస్టు) నేడు ప్రభుత్వాన్ని విమర్శించారు.

నగరాల, రాష్ట్రాల పేరుమార్పుకు సంబంధించి కేంద్ర, ఒక ఉన్నతాధికార కమిటీని నియమించాలని శ్రీ గుప్తా సూచించారు.

శాసనసభ నుండి శ్రీ సి. వి. కె. రావు వాకౌటు

హైదరాబాదు డిసెంబరు 6

ఆంధ్రప్రదేశ్ వినోదపు పన్ను సవరణ బిల్లుపై నేడు రాష్ట్ర శాసనసభలో జరిగిన చర్చ సందర్భంలో, మాట్లాడేందుకు సభాధ్యక్ష స్థానంలో వున్న డిప్యూటీ స్పీకరు శ్రీ వి. పి. నాయక్ తనను అనుమతించనందుకు నిరసనగా శ్రీ సి.వి.కె. రావు (ఇండిపెండెంటు) సభనుండి వాకౌట్ చేశారు.

సమగ్ర పాల సరఫరా పథకం

విజయవాడ ఫ్యాక్టరీతో మరో నాల్గు ఫ్యాక్టరీల సమన్వయం

విజయవాడ డిసెంబరు 6

విశాఖపట్నం రాజమండ్రి నెల్లూరు, చిత్తూరు పాల ఫ్యాక్టరీలను, విజయవాడ ఫ్యాక్టరీతో జత చేయటం జరుగుతుందని, అలాగే జహీరాబాద్, వరంగల్ ఫ్యాక్టరీలను హైదరాబాద్ ఫ్యాక్టరీతో జతచేయటం జరుగుతుందని. నేడిక్కడ డిప్యూటీ పాల కమిషనర్ శ్రీ డి సంజీవరెడ్డి ప్రకటించారు.

శ్రీ సంజీవరెడ్డి, ఆహార, వ్యవసాయశాఖ డిప్యూటీ కార్యదర్శి శ్రీ ఎం. శ్రీరాములు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ రామకృష్ణారావు ప్లాంట్ ఇంజనీర్ శ్రీ నరసింహులుతో కలిసి మొన్న నెల్లూరు పాల ఫ్యాక్టరీని సందర్శించారు ఆ ఫ్యాక్టరీని ప్రయోగాత్మకంగా పనిచేయించి చూశారు. చిత్తూరు విజయవాడ, సందర్శించి అచట కేంద్రాలలో పాలఫ్యాక్టరీల నిర్మాణాన్ని పరిశీలించారు.

జనవరిలో నెల్లూరు ఫ్యాక్టరీ ప్రారంభం

నెల్లూరు పాల ఫ్యాక్టరీ 1969 జనవరి 1 వ తేదీనుంచి ఉత్పత్తి ప్రారంభించుతుంది. ఈ ఫ్యాక్టరీ యంత్రాల భవనాల నిర్మాణానికి రు 10 లక్షలు ఖర్చయింది. రోజుకు 6 వేల లీటర్ల పాలను ఈ ఫ్యాక్టరీ స్వీకరించగలదు. మొదట 2 3 రూట్లలో పాలసేకరణ జరిపి. 10 టాంకర్ల ద్వారా పంపిణీ చేస్తారు. అప్పుడప్పుడు దగ్గరా సంస్థలకు మొదట ఈ ఫ్యాక్టరీ పాలను సరఫరా చేస్తుంది. క్రమంగా పాలసేకరణ, పంపిణీని అభివృద్ధిచేస్తారు. నేతినికూడా ఉత్పత్తి చేసి అమ్ముతారు.

విశాఖపట్నం ఫ్యాక్టరీ

అలాగే డిసెంబరు నెలాఖరునాటికి విశాఖపట్నం ఫ్యాక్టరీ ఉత్పత్తి ప్రారంభించుతుంది. పాలసేకరణ పంపిణీని ఈ కేంద్రం పెద్ద మొత్తంలో నిర్వహించుతుంది.

జహీరాబాద్ ప్రాంతంలో ఈ నెలాఖరులోగా పాల సేకరణ ప్రారంభించి హైదరాబాద్‌కు రవాణా చేస్తారు.

వరంగల్‌లో కూడా ఇదే విధంగా రానున్న రెండు మూడు మాసాలలో పాలసేకరణ ప్రారంభిస్తారు.

చిత్తూరు, రాజమండ్రి

చిత్తూరు, రాజమండ్రి ఫ్యాక్టరీల నిర్మాణం చురుగ్గా సాగుతున్నది 1969ఆగస్టు సెప్టెంబరు మాసాల్లో ఈ రెండు ఫ్యాక్టరీలు ఉత్పత్తి ప్రారంభిస్తాయి.

1969 జనవరి మాసాంతానికి విజయవాడలోని ప్రధాన ఫ్యాక్టరీలో ప్లూయిడ్ సెక్షన్ ఉత్పత్తి ప్రారంభించుకుంది. ఫిబ్రవరి మాసాంతానికి, పౌడరుసెక్షన్ పని ప్రారంభించుతుంది.

అప్పటికి గుంటూరు జిల్లా, గుంటూరు, తెనాలి తాలూకాలలో పాలసేకరణ ప్రారంభించటం జరుగుతుంది విజయవాడ, ఏలూరు ప్రాంతాలలో యింకా తీవ్రంగా పాలసేకరణ జరుగుతుంది.

విజయవాడ ఫ్యాక్టరీ ఉత్పత్తి ప్రారంభించగానే [illegible] పాలు సప్లై చేయబడతాయి.

ఫారెస్టు ఏరియాలో కరీంనగర్ జిల్లా గ్రామాలు

శాసన మండలిలో శ్రీకృష్ణారావుకు మంత్రి సమాధానం

హైదరాబాదు, డిసెంబరు 6

కరీంనగర్‌జిల్లా, మాథెని తాలూకాలోని మహదేవపురం, నరసింగపురం, నల్లగుంట్లపల్లి గ్రామాలలో కొత్తప్రాంతాలు ఫారెస్టు ఏరియాలో చేర్చబడ్డాయని ఆంధ్రప్రదేశ్ శాసనమండలిలో ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ వై. వి. కృష్ణారావు (కమ్యూ)కు పంచాయితీరాజ్ సమితి మంత్రి శ్రీ తోట రామస్వామి సమాధానం చెప్పారు.

ఫారెస్టు ఏరియాలో చేర్చబడిన కొత్త ప్రాంతాల్లో సాగులోవున్న భూములులేవని అన్నారు.

ఈ క్రింది కంపెనీలకు 4000 టన్నుల అమోనియం సల్ఫేట్ కేటాయించబడినట్లు వ్యవసాయ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి శ్రీకృష్ణారావుకు సమాధానం చెప్పారు.

నాగార్జునకిసాన్ ఫెర్టిలైజర్సు (రాజమండ్రి) కి 1500 (టన్నులు,) డి ఘుమసూధనశెట్టి (రాజమండ్రి) 1,500 టన్నులు. కమలా ఫెర్టిలైజర్సు (రాజమండ్రి) 1000 టన్నులు కేటాయించబడింది.

వ్యవసాయశాఖ అధికారులు విచారణ జరిపి మొదటి రెండు కంపెనీలు బినామీకంపెనీలు కావని తెలిపినట్లు మంత్రి ప్రకటించారు.

జిల్లావ్యవసాయశాఖఅధికారి(రాజమండ్రి) ఎరువుల వ్యాపారం నిమిత్తం పై మూడు కంపెనీలకు లైసెన్సులు యిచ్చారు.

గత 12 నెలల్లోను స్వేచ్ఛా వ్యాపారం కారణంగా 3 వేల కంపెనీలు రిజిస్టరు అయినట్లు మంత్రి చెప్పారు,

---

మద్రాసు. డిసెంబరు 6

బ్రిటిష్ విదేశాంగ, కామన్వెల్తు వ్యవహారాలశాఖమంత్రి మైకేల్‌స్టీవర్ట్ తన సతీ, పరివార సమేతంగా యీ మధ్యాహ్నం ఢిల్లీ నుండి మద్రాసు చేరుకున్నారు, మద్రాసులో ఆయన మూడురోజులుంటారు.

ఎరువులపై కంట్రోలురద్దుకు కేంద్రమంత్రి విముఖత

సప్లయి - డిమాండ్ మధ్య అఘాతం వుండగా ఈచర్య సాధ్యంకాదని జగ్‌జీవన్‌రాం వివరణ

న్యూఢిల్లీ, డిసెంబరు 6

ఎరువుల పంపిణీపై కంట్రోలును రద్దు చేసేందుకు కేంద్ర ఆహార, వ్యవసాయశాఖా మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ నిరాకరించారు.

సప్లయి, డిమాండ్‌లమధ్య పెద్దఅఘాతం వున్న ఎరువుల పరిశ్రమలో కంట్రోలు అవసరమని శ్రీరామ్ అన్నారు. కంట్రోలును తొలగిస్తే వ్యవసాయ దారుడు కొల్లగొట్టబడతాడని భారతఎరువుల అసోసియేషన్.ఎరువుల మార్కెటుపై ఏర్పాటు చేసిన మూడురోజుల గోష్టిని ప్రారంభిస్తు శ్రీ జగ్‌జీవనరామ్ అన్నారు. ప్రాధాన్యతపై ఆధారపడి భూసారాన్ని పరీక్ష చేయాలని భూసారాన్ని సంరక్షించకుండా విచక్షణారహితంగా ఎరువులఫ్యాక్టరీ స్థాపనకు వచ్చిన అప్లికేషన్లకు లైసెన్సులు ఇవ్వటంవలన వ్యవసాయ ఉత్పత్తులకు నిజమైన ప్రమాదం ఏర్పడుతుందని శ్రీ జగ్‌జీవన్‌రామ్ అన్నారు.

విశేషవ్యయం అయ్యే ప్రమాదంవున్నందువలన ప్రభుత్వం ఒక్కటే భూసార పరీక్షను జరుపలేదని అన్నారు. ఎరువుల ఫ్యాక్టరీలు మిక్సర్ ఎరువులను ఉత్పత్తి చేయాలని, ఆ కార్యక్రమాన్ని రైతులకు వదలరాదని ఆయన అన్నారు. భూసారంపై ఆధారపడి ఎరువులను మిక్సర్ చెయ్యాలని ఆయన కోరారు. ఎరువుల పరిశ్రమలకు అధిక ప్రాధాన్యత ఇవ్వబడుతుందని ఆయన హామీనిచ్చారు. విదేశ సహకారంతో ఎరువుల ఫ్యాక్టరీలను స్థాపించే విషయమై ఇంకా తుదినిర్ణయం చేయనందువలన ఎరువుల ఫ్యాక్టరీ స్థాపనలో జాప్యం జరిగిందని ఆయన అన్నారు

అసోసియేషన్ ఛైర్మన్ హెచ్చరిక

ఎరువుల ఫ్యాక్టరీని స్థాపించేందుకు వచ్చిన అప్లికేషన్లపై కేంద్ర ప్రభుత్వం త్వరగా నిర్ణయం చేయకపోతే, శాశ్వతంగా విదేశ ఎరువుల సహాయంపై దేశంఅధారపడవలసి వస్తుందనీ, అందువలన దేశం గడ్డు పరిస్థితులను ఎదుర్కొనవలసి వస్తుందని భారత ఎరువుల అసోసియేషన్ చైర్మన్ శ్రీ ఎ. డి. మాంగో హెచ్చరించారు.

అసోసియేషన్ 13వ వార్షిక సమావేశంలో ప్రసంగిస్తూ ఎరువుల ఫ్యాక్టరీ స్థాపనకు లైసెన్సులు యిచ్చే విషయంలో కేంద్ర ప్రభుత్వం చేస్తున్న జాప్యాన్ని శ్రీ మాంగో విమర్శించారు.

దేశంలో తయారయిన నాఫ్తాద్వారా ఎరువుల తయారుచేసే విధంగా ఫ్యాక్టరీలను మార్చవలసిందిగా ఆయన ఫ్యాక్టరీ యజమానులకు విజ్ఞప్తి చేశారు. అంతవరకు ఎరువుల తయారీలో అమోనియా, సహజ వాయువులను వుపయోగించాలని అన్నారు.

ఎరువులకువున్న డిమాండ్‌ను తట్టుకొనాలంటే జాతీయ పరిశ్రమలను అభివృద్ధి చేయాలని శ్రీ మాంగో అన్నారు. 1973-74 సంవత్సరాంతానికి పెట్టుకున్న లక్ష్యాన్ని సాధించాలంటే నాలుగవ ప్రణాళికకాలంలో రు. 1400 కోట్లు కావలసి వుంటుందని అన్నారు. ప్రస్తుతంవున్న 600 కోట్ల పెట్టుబడితోకలిపి మొత్తం ఎరువుల పరిశ్రమలో రు. 2000 కోట్ల పెట్టుబడి వుంటుంది. ఎరువుల పంపిణీకి రుణాలను ఇచ్చేందుకు జాతీయ వనరులనుండి మరొక రు. 1000 కోట్లు కేటాయించాలని ఆయన అన్నారు.

'కేరళలో పోలీసు చర్యలు నక్సల్‌బరీ వాదుల నణచలేవు'

హోం మంత్రి చావన్ వివరణ

న్యూఢిల్లీ, డిసెంబరు 6

కేరళలో నక్సల్‌బరీ వాదుల కార్యకలాపాలను కేవలం పోలీసు చర్యతోనే అణచజాలమని కేంద్ర హోంశాఖ మంత్రి వై. బి. చావన్ నిన్న ఇక్కడ హోంశాఖ సమాలోచనా కమిటీలో చెప్పారు.

నక్సల్‌బరీవాదుల చర్యలు ప్రజా సమస్యలతోనూ, ప్రజల కష్టనష్టాలతోనూ ముడిపడివున్నాయని, అందువల్ల వాటిని రాజకీయ పద్ధతులద్వారానూ, ప్రజాసమస్యలను పరిష్కరించడం ద్వారానూ నిరోధించవగలమని అయన అన్నారు.

ఈసమావేశం ఉగ్రవాదుల గురించేగాక కేరళలో రెండు కొత్తజిల్లాల ఏర్పాటు ఆర్. ఎస్. ఎస్. కార్యకలాపాలు. ఉద్యోగుల సమ్మెవిషయంలో కేంద్రప్రభుత్వ అదేశాలపట్ల కేరళ ప్రభుత్వవైఖరీ, మిజో పరిస్థితి, సరిహద్దురాష్ట్రాలలోని ప్రజలకు ప్రత్యేకించి అస్సాంలోని ప్రజలకు గుర్తింపు కార్డులు యివ్వడం మున్నగు సమస్యల గురించి ఈ సమావేశం చర్చించింది.

మిజో ప్రాంతంలోని పరిస్థితిని గురించి శ్రీ చావన్ వివరిస్తూ, అక్కడ పరిస్థితి పూర్తిగా అదుపులోకి వచ్చిందనీ, మిజో విద్రోహులు 15 వందల మందిదాకా లొంగిపోయారనీ వీరిలో అత్యధికులు తమ తమ ఆయుధాలతోసహా లొంగిపోయారనీచెప్పారు.

నక్సల్‌బరీ వాదుల చర్యలను గురించి వివరిస్తూ వీటి కార్యకలాపాలు, అస్సాం పశ్చిమబెంగాల్‌తో పాటు ఉత్తరప్రదేశ్‌లోని ఉత్తరప్రాంతాలకు, బీహార్ ఆంధ్రప్రదేశ్. కేరళ రాష్ట్రాలకు విస్తరించాయనీ అయితే వీరు అఖిల భారత స్థాయిలో సంఘటితులు కాలేదనీ చావన్ అన్నారు.

ఆర్. ఎస్ ఎస్. కార్యకలాపాలను గురించి వివరిస్తూ కొన్ని నెలల క్రితం దేశంలో జరిగిన కొన్ని మత కల్లోలాలలో ఆర్. ఎస్. ఎస్ పాత్ర వుందని అనేకుల నుండి ఫిర్యాదులు వచ్చాయని, అలాగే ముస్లిం సంస్థల మీద వచ్చాయనీ, అందువల్ల కేవలం ఒక్క ఆర్. ఎస్. ఎస్. కార్యకలాపాలపైనే దర్యాప్తు జరపడం సరికాదనీ చావన్ అన్నారు. ఈ మత కల్లోలాలపై దయాళ్ కమిషన్ నివేదిక అందిన తరువాత ఏయే సంస్థల పాత్ర ఎంత వుందో విశదం కాగలదని చెప్పారు.

భారత - పాక్ వివాదంలో బ్రిటన్ తటస్థ వైఖరి

స్టువార్ట్ ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 6

భద్రతా సంఘంలో కాశ్మీరు సమస్యను పాకిస్తాన్ తిరిగి లేవనెత్తిన పక్షంలో బ్రిటన్ ఎటువైపు మొగ్గబోదని, వివాద పరిష్కారానికి ఒప్పందం కుదుర్చుకోవలసిందిగా ఉభయ పక్షాలను కోరుతుందని బ్రిటిష్ విదేశాంగ మంత్రి మైకేల్ స్టీవర్టు నేడిక్కడ ఒక పత్రికా గోష్టిలో తెలిపారు.

భారతీయ నాయకులతో తన చర్చల ముగింపు సందర్భంగా ఆయన పై ప్రకటన చేశారు.

భారత్‌కు చైనా ప్రమాదంపై విషయం వేసిన ఒక ప్రశ్నకు సమాధాన మిస్తూ, చైనా అనుసరిస్తున్న విధానం అన్ని దేశాలకు ప్రమాదకరంగా ఉన్నదని అన్నారు.

రొడీషియాలో ఇయాన్‌స్మిత్ పాలనకు స్వస్తి చెప్పడం మాత్రమే లక్ష్యం కాదని, జాతుల మధ్య క్రమమైన జీవన విధానాన్ని స్థాపించాలని ఆయన చెప్పారు.

బలప్రయోగంద్వారా ఈ సమస్యను పరిష్కరించడానికి పూనుకొనిన పక్షంలో రొడీషియాలో సంతృప్తికరమైన జీవన విధానం నెలకొనదని ఆయన అన్నారు.

ఆయుధాల అమ్మకాల విధానంపై ప్రస్తావిస్తూ, దక్షిణ ఆఫ్రికాకు ఆయుధాలు అమ్మకూడదనే నిర్ణయానికి సంబంధించి మార్పు వున్నదనే విషయాన్ని ఆయన నిరాకరించారు. సహాయంగా ఏవ్వరికీ ఆయుధాలు యివ్వలేదని, అమ్మటం మాత్రమే జరిగిందని అన్నారు.

వియత్నాంలో అంతర్జాతీయ కంట్రోలు కమిషన్ పాత్రను విస్తృతం చేయడానికి పారిస్ చర్చలు దారితీస్తాయా? అని ప్రశ్నించగా, జరగవచ్చునని అన్నారు.

ప్రధానితో చర్చలు

విస్తృతంగానున్న అంతర్జాతీయ సమస్యలపైన భారత్ బ్రిటన్‌లమధ్య ద్విపక్ష సంబంధాలను గురించి బ్రిటిష్ విదేశాంగ మంత్రి మైకేల్ స్టీవర్టు, భారత ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ మధ్య నేడు అర్ధగంటపాటు చర్చలు జరిగాయి.

భారత - పాకిస్తాన్ సంబంధాలను కూడా చర్చలలో ప్రస్తావించారు,

భారత - పాకిస్తాన్ సంబంధాలలో మూడవ పక్షం జోక్యం సహాయకారి కాదని స్టీవర్టు వెలిబుచ్చిన అభిప్రాయంతో శ్రీమతి గాంధీ ఏకీభవించినట్లు తెలుస్తున్నది.

మద్రాస్ ఎన్. జి. వోల డి. ఎ. పెంపుదల: త్వరలో నిర్ణయం

మద్రాసు, డిసెంబరు 6

మద్రాసు రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు కరువుభత్యం హెచ్చించే విషయమై ఈనెలాఖరులోగా తన నిర్ణయాన్ని ప్రకటించగలనని ముఖ్యమంత్రి శ్రీ సి. ఎన్. అన్నాదురై చెప్పారు.

తమిళనాడ్ ఎన్. జి. ఓ. అసోసియేషన్ గత బుధవారం నాడు ముఖ్యమంత్రి వద్దకు వెళ్ళగా ఆయన ఈ విషయం చెప్పారు. దానిపై ఎన్. జి. ఓ. సంఘం ఈ నెల 16వ తేదీని జరపదలచుకొన్న "కోర్కెల దినోత్సవాన్ని" వాయిదా వేసింది.

వరంగల్ జిల్లా మార్కెటింగ్ సొసైటీ రద్దు

వరంగల్లు డిసెంబరు 6

నిధుల దుర్వినియోగం నేరంపై వరంగల్ జిల్లా మార్కెటింగ్ సొసైటీ నిన్న రద్దు చెయ్యబడింది.

అంగళ్ల సెలవు ఆదివారమే

బిల్లుకు అసెంబ్లీ ఆమోదం

హైదరాబాద్, డిసెంబరు 6

ఆంధ్రప్రదేశ్ షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ నిర్బంధ సెలవు దినాన్ని సోమవారం నుండి తిరిగి ఆదివారానికి మార్చుతూ రాష్ట్ర శాసనసభ నేడు సవరణబిల్లును ఆమోదించింది.

ప్రస్తుతం సెలవుదినంగా పరిగణింపబడుతున్న ఆదివారాన్ని సోమవారంగా మార్చుతూ గత శాసనసభ సమావేశంలో ప్రభుత్వం సవరణ బిల్లును ఆమోదించిన విషయం విశాలాంధ్ర పాఠకులకు విదితమే

వాణిజ్యసంస్థలు అందుకు సమ్మతించక విజ్ఞాపనలు చేస్తున్నఫలితంగా ఆ బిల్లుకు గవర్నర్ ఆమోదముద్ర వేయనందున దానిని తిరిగి పరిశీలించి, ఆదివారానికే మార్చుతూ ప్రభుత్వం బిల్లును ప్రతిపాదించింది సభ అందుకు అంగీకరించింది.

విద్యాసంస్థల (స్వాధీనం) సవరణబిల్లు ఆమోదం

హైదరాబాద్, డిసెంబరు 6

ఆంధ్ర ప్రదేశ్ (ఆంధ్ర ప్రాంత) విద్యా సంస్థల (స్వాధీనం) సవరణ బిల్లును రాష్ట్ర శాసనసభ నేడు ఆమోదించింది.

ఈబిల్లుఆంధ్రప్రదేశ్ మొత్తానికివర్తిస్తుంది

ప్రస్తుతం అమలులో వున్న చట్టం 1956లో చేసింది. ఇది ప్రైవేటు యాజమాన్యం క్రిందగల శాలలను ప్రభుత్వం స్వాధీనం చేసుకొనడానికి, లేదా ప్రభుత్వ రికగ్నిషన్‌ను ఉపసంహరించుకొనడానికి వీలుకల్గిస్తుంది. ఇది తెలంగాణాకు వర్తించదు. ఈ చట్టాన్ని తెలంగాణాకు సైతం వర్తింపచేయడం అవసరమని ప్రభుత్వం భావించి ప్రస్తుత సవరణ బిల్లును రూపొందించింది.

ఉయ్యూరు చక్కెర ఫ్యాక్టరీలో అక్రమ "లేఆఫ్"

ప్రభుత్వ జోక్యానికి యూనియన్ నాయకుని అభ్యర్థన

ఉయ్యూరు, డిసెంబరు 6

నవంబరు 24వ తేదీ నుండి పని ప్రారంభించాల్సిన ఉయ్యూరు చక్కెర ఫ్యాక్టరీలో అసలు ప్రారంభించ కుండా, మేనేజిమెంటు ప్రకటించిన 'లేఆఫ్' అక్రమమైనదని, ఈ అక్రమ చర్యలను ఆపుచేయించి, వెంటనే ఫ్యాక్టరీ పని ప్రారంభించేటట్టు చూడాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను వర్కర్స్ యూనియన్ కార్యదర్శి శ్రీ కృష్ణమూర్తి నిన్న నొక ప్రకటన ద్వారా కోరారు.

ఆయన ప్రకటనలో యిలా వుంది.

"వుయ్యూరు పంచదార ఫ్యాక్టరీ యీ సంవత్సరపు సీజను నవంబరు 24 నుండి ప్రారంభమౌతుందని యజమానులు నోటీసు ద్వారా తెలియపరచారు. కానీ ఆ ప్రకారం సీజను ప్రారంభంకాలేదు. యజమానులు 'లే ఆఫ్' ప్రకటించారు. 10 రోజులు అయినా యింతవరకు "లే ఆఫ్"ను రద్దు చేయులేదు. 'లే ఆఫ్' ప్రకటించుటకు యజమానులు చెప్పే కారణాలు అక్రమమూ అసంబద్ధమైనవి. పద్ధతిరీత్యా చెల్లవు. చెరకు ఉత్పత్తి దారులు చెరకు ధరను నిర్ణయించుటను గురించి యజమానులతోను, ప్రభుత్వముతోను మూడుమాసముల పైనుండి రాయబారములు జరుపుతున్నారు. ప్రభుత్వం త్రైపాక్షిక సమావేశములలో తన విధానం ప్రకటించింది. తుదకు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఉభయులమధ్య రాజీగా చెరకుధర టన్ను 1కి రు. 100 నిర్ణయించారు. చెరకు ఉత్పత్తిదారులు అంగీకరించినా యజమానులు యింతవరకు అంగీకరించక మొండి పట్టుదలతో ప్రతిష్టంభనను సృష్టించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వముల మధ్య అగాధమును సృష్టించి తాము లాభపడాలనిచూస్తున్నారు మిల్లుయజమానుల యీ కుటిల ఎత్తుగడలవల్ల వుయ్యూరు పంచదార ఫ్యాక్టరీలో యీ 10 రోజుల నుండి 400 మంది సీజను కార్మికులు పనులు లేకుండా ఖాళీగా వున్నారు. ఇందుకు బాధ్యులైన, అక్రమంగా "లే అఫ్" ప్రకటించిన మిల్లు యజమానుల చర్యలను ఆపుచేయించి అక్రమ "లే అఫ్"ను రద్దుచేయునటుల యునని. యీ కాలములో కార్మికులకు పూర్తి వేతనము యిప్పించవలసిందిగా. కేంద్ర. రాష్ట్ర ప్రభుత్వములను కోరుతున్నాను. వెంటనే కేంద్ర ప్రభుత్వం జోక్యం కలుగచేసుకుని యీ ప్రతిష్టంభనను పరిష్కరించాలని కోరుతున్నాను."

కేంద్ర కార్మిక సంఘాల సంయుక్త సమావేశం

[విశాలాంధ్ర విలేకరి]

న్యూఢిల్లీ, డిసెంబరు 6

మొన్న యిక్కడ సమావేశమైన ట్రేడ్ యూనియన్ల జాతీయ స్థాయి సమన్వయ సంఘం ట్రేడ్‌యూనియన్ సంఘాల సంయుక్త సమావేశాన్నొకదాన్ని జరపాలని నిశ్చయించుకుంది.

ఈ అఖిలభారత సమావేశంలో అన్ని ట్రేడ్‌యూనియన్ సంస్థల కార్య నిర్వాహక వర్గ సభ్యులూ పాల్గొంటారు. జాతీయ స్థాయిలో యిక ముందు చేపట్టవలసిన కార్యక్రమ వివరాలను నిర్ణయించేందుకై 1969 జనవరి 4, 5 తేదీలలో ఈ సమావేశం న్యూఢిల్లీలో జరుగుతుంది.

జనవరిలో ట్రేడ్‌యూనియన్ల కార్య నిర్వాహక వర్గసభ్యుల సంయుక్తమహాసభ జరపాలన్న నిర్ణయందృష్ట్యా, సమన్వయ సంఘం ఢిల్లీలో డిసెంబరు 14, 15, 16 తేదీలలో జరపాలనుకున్న ట్రేడ్‌యూనియన్ల జాతీయస్థాయి సమావేశాన్ని వాయిదా వెయ్యాలని తీర్మానించింది.

అన్ని ట్రేడ్ యూనియన్లు నవంబరు మాసంలో జరిపిన కోర్కెల దినాలు, నిరాహార దీక్షలకు సంబంధించిన నివేదికలను సమన్వయ సంఘం విని, ఒక ఉమ్మడి కార్యక్రమం ప్రాతిపదికపైఅనుబంధ ట్రేడ్‌యూనియన్లన్నీ ప్రదర్శించిన అపూర్వమైన ఐక్యత పట్ల తన హర్షామోదాలను వ్యక్తం చేసింది.

జరగబోయే ట్రేడ్‌యూనియన్ కార్య నిర్వాహక సభ్యుల సంయుక్త మహాసభ అఖిల భారత స్థాయిలో, అవసరాల ప్రాతిపదికపై వేతనాల కోసం, ట్రేడ్ యూనియన్ హక్కుల కోసం సమీకృత పోరాటం జరపడానికి అవసరమైన చర్యలను తీసుకుంటుందని కూడా సమన్వయ సంఘం ఆశాభావం వెల్లడించింది.

నాల్గవ ప్రణాళికలో ఎరువుల వాడకం పెరుగుదల

న్యూఢిల్లీ, డిసెంబరు 5

నాలుగవ ప్రణాళికాంతానికి ఎరువుల వాడకంలోవుండే డిమాండ్ అంచనా వేయబడింది. ఈ కాలంలో 38 లక్షల టన్నుల నైట్రోజన్, 19 లక్షల టన్నుల ఫాస్ఫేటు, 9 లక్షల టన్నులపొటాష్ కావలసి వుంటుంది.

1973-74 సంవత్సరంలో 48 లక్షల నైట్రోజన్ ఎరువులు, 24 లక్షల ఫాస్ఫేటు ఎరువులు లభ్యం అవుతాయని. ఎరువుల కొరతకై వుండే డిమాండ్ దేశ ఉత్పత్తుల ద్వారానె తీర్చుకోవచ్చునాని భారత ఎరువుల అసోసియేషన్ అంచనా వేసింది. 1969 సంవత్సంలో నైట్రోజన్ ఉత్పత్తి 10.1 లక్షల టన్నులు. ఫాస్ఫేటు ఉత్పత్తి 43 లక్షల టన్నులు ఉంటుందని అంచనా వేయబడింది, మిగిలిన 37.9 లక్షల టన్నుల నైట్రోజన్, 19.7 లక్ష టన్నుల ఫాస్ఫేటు 1970-73 సంవత్సరంలో ఉత్పత్తి అవుతుంది.

'కేరళలో విద్రోహచర్యలు అమెరికా గూఢచారిశాఖ సృష్టి': ఉగ్రవాద నాయకుడు శ్రీ అచ్యుతన్ ఆరోపణ

కాలికట్, డిసెంబరు 6

"విప్లవోద్యమాన్ని రక్తపుటేరుల్లో ముంచే ఏకైక లక్ష్యంతో అంతర్జాతీయ స్థాయితో పాటు జాతీయ స్థాయిలో నిర్ణీత పథకం ప్రకారం సాగిన బ్రహ్మాండమైన కుట్రలో భాగమే ఇటీవల పోలీసుస్టేషన్లపై జరిగిన దాడులు" అని ఉగ్రవాద నాయకుడు ఎ. అచ్యుతన్ నిన్న ఇక్కడ చెప్పారు.

నవంబరు 23వ తేదీన తెల్లిచెరి పోలీసు స్టేషన్‌పై జరిగిన దాడి సందర్భంగా అరెస్టు చేయబడిన శ్రీ అచ్యుతన్ హైకోర్టు ఆదేశాల మేరకు కన్ననూర్ జైలునుండి జామీనుపై విడుదలయ్యారు.

"నీచమైన ఈ కుట్ర"లో అమెరికన్ గూఢచారి శాఖ, కేంద్ర గూఢచారి శాఖ కుమ్మక్కైనాయని అయన ఆరోపించారు.

"మావోను, చైనా కమ్యూనిస్టు పార్టీని అప్రతిష్ట పాల్జేయడం, దేశంలో చైనా వ్యతిరేక భావాలను రెచ్చగొట్టడంతోపాటు కమ్యూనిస్టులు సనిర్మూలించడానికి మరో ఇండోనీషియాను సృష్టించడమే ఈ కుట్రలక్ష్యం" అని ఆయన అన్నారు.

ముఖ్యమంత్రిపై విమర్శ

"నారాయణన్‌ను పార్టీనుండి బహిష్కరించేసమయంతో ఆయనను ప్రభుత్వ ఏజెంటుగా పేరుపెట్టి మార్క్సిస్టుపార్టీ బహిష్కరించింది. అతని కార్యకలాపాలపట్ల ముఖ్యమంత్రిశ్రీఇ.యం.యస్.నంబూద్రిపాద్.పోలీసులూ పట్టీపట్టని వైఖరిని అవలంభిస్తున్నా"రని ఆయన విమర్శించారు.

తెల్లిచెరి పోలీసుస్టేషన్‌పై నవంబరు 20వ తేదీనే దాడి జరపాలని తొలుత పథకం వేసుకున్నారని, కానీ ఈదాడి నవంబరు 22వ తేదీన జరిగిందనీ. ఈ దాడి గురించి సమాచారం పోలీసులకు ముందుగానే తెలుసుననీ అయన అన్నారు.

పట్టుబడి నేరం ఒప్పుకొన్న నేరస్తులపై పోలీసులు గట్టి చర్యలు తీసుకోలేదని విమర్శించారు.

కున్నిక్కల్ నారాయణ్ ను స్వేచ్ఛగా వదలివేసి, అతనిపై కేసు పెట్టకుండా వుండే ఉద్దేశంతోనే అతడురాష్ట్రంవదలిపారిపోయాడన్న కథలను పోలీసులు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు.

కేంద్ర ప్రభుత్వ ఏజంటు

కున్నిక్కల్ నారాయణన్ కేంద్ర ప్రభుత్వ "ఏజెంటు" అని మార్క్సిస్టుపార్టీ నాయకురాలూ రాష్ట్ర రెవిన్యూమంత్రి అయిన శ్రీమతి గౌరీఅమ్మ విమర్శించారు, రాష్ట్రంలో "విప్లవోద్యమాన్ని గొంతు నులమడమే "ఈ దుస్సాహసికుల" ధ్యేయంఅని ఆమెఅన్నారు.

* * *

మొన్న ఢక్కాలో పత్రికా స్వాతంత్ర్యాన్ని డిమాండ్‌చేస్తూ పాక్ పాత్రికేయులు ప్రదర్శనలు జరిపారు.

జనవరి 20 న హారిమన్ రాజీనామా

న్యూయార్క్, డిసెంబరు 5

పారిస్ శాంతి సంభాషణల్లో అమెరికా ప్రతినిధి వర్గ నాయకుడుగా పని చేస్తున్న అవెరెల్ హారిమన్ జనవరి 20న పదవీ విరమణ చేస్తారు.

జనవరి 20న నిక్సన్ అమెరికా అధ్యక్షుడుగా పదవీ స్వీకారం చేస్తారు.

ఇలా వుండగా శాంతి సంభాషణల విబంధనల విషయమై మరొక అంశంపై అమెరికా ఉత్తర వియత్నాంలమీద అంగీకారం కుదిరింది.

ఇంకా చర్చల విషయమై స్థిరమైన కాల నిర్ణయం జరగలేదు,

హారిమన్ రాజీనామా చేసేవరకూ, నిక్సన్ తరపు ప్రతినిధులు పారిస్ శాంతి సంభాషణలకు పరిశీలకులుగా హాజరవుతారు,

జాతీయైక్యతకు హానిచేసే శంకరాచార్య రాతలు

గోవర్ధన పీఠాధిపతిపై చర్యలకు వీలుకాదని లోక్ సభలో చావన్

న్యూఢిల్లీ, డిసెంబరు 6

దేశంలో కులవ్యవస్థ గురించి 1967 అక్టోబరు "కల్యాణ్" సంచికలో గోవర్ధన పీఠాధిపతి శ్రీ శంకరాచార్య వెలిబుచ్చిన అభిప్రాయాలు, ఆయనలాంటి ఉన్నత స్థానంలోవున్న వ్యక్తి వెలిబుచ్చదగినవికావని కేంద్ర హోంమంత్రి చావన్ ఈ రోజు లోక్‌సభలో అన్నారు.

శంకరాచార్య అభిప్రాయాలు, వాటిని ఆయన వెలిబుచ్చిన తీరు అభ్యంతరకరంగా వుందని శ్రీ ఫెర్నాండెజ్ ప్రశ్నకు జవాబుగా మంత్రి అన్నారు.

ఈ పత్రికను గోరఖ్‌పూర్ గీతా ప్రెస్ ప్రచురించింది.

ఈ పత్రిక మీద, శంకరాచార్యులమీద ప్రభుత్వం చట్టరీత్యా చర్యలు తీసికోవాలనీ, దేశంలో మత సామరస్యానికి ఆయన వెలిబుచ్చిన అభిప్రాయాలు విఘాతం కల్గించే ప్రమాదం వున్నదని కొందరు సభ్యులు కోరారు.

అయితే ఈ వ్యాసంరాసినందుకు కోర్టురీత్యా చర్యతీసుకోవటానికి వీలులేదని మంత్రి అన్నారు.

శంకరాచార్యునిపై చర్య తీసుకోవలసిందిగా కొన్నిసంస్థలవ్యక్తులు, ప్రభుత్వాన్ని కోరారని మంత్రి తెలిపారు.

శంకరాచార్య రాతలు అభ్యంతరకరమవటంలో ప్రభుత్వానికి సందేహంలేదు. అటువంటి వ్యాసాలు జాతీయ ఐక్యతకు భంగకరం, అయితే కొన్ని అభిప్రాయాలను వ్యక్తులు కల్గివుండటంవేరు. వాటిని అమలు పర్చటంవేరు అని మంత్రి అన్నారు.

రాజీకి యు.పి. టీచర్ల సుముఖత

న్యూఢిల్లీ, డిసెంబరు 6

ఉత్తర ప్రదేశ్ ఉపాధ్యాయ సమస్యా పరిష్కారానికి అనువైన వాతావరణాన్ని సృష్టించేందుకుగాను గవర్నరు శ్రీ గోపాలరెడ్డి చొరవ చూపుతారని ఉపాధ్యాయులు ఎదురు చూస్తున్నారని ఉత్తర ప్రదేశ్ మాధ్యమిక శిక్షక్ సంఘ తాత్కాలిక అధ్యక్షుడు లక్నోలో నేడు చెప్పారు.

కేంద్ర విద్యాశాఖ సహాయమంత్రి శ్రీ భగవత్‌ఝా ఆజాద్ ఉత్తరప్రదేశ్ గవర్నరును కేంద్ర ఉపాధ్యాయ సమస్యాపరిష్కారానికి తోడ్పడే వాతావరణాన్ని సృష్టించమని కేంద్రప్రభుత్వం కోరుతుందని లోక్‌సభలో చేసిన ప్రకటన దృష్ట్యా ఉపాధ్యాయ సంఘాధ్యక్షుడు యీ ప్రకటనచేశారు.

నిరవధిక సమ్మె చేస్తున్న ఉత్తర ప్రదేశ్ ఉపాధ్యాయుల పట్ల పార్లమెంటులో సానుభూతిని వ్యక్తంచేస్తూ, డాక్టర్ త్రిగుణసేన్ ఉపాధ్యాయులు సమ్మెకు పూనుకోవటం విద్యార్థులకు చెడ్డ ఆదర్శాన్ని చూపడం వంటిదని అన్నారు.

ఉత్తరప్రదేశ్‌లోని ప్రాథమిక, మాధ్యమిక ఉపాధ్యాయుల వేతనాలు దేశం మొత్తం మీదనే చాలా తక్కువ అనటంలో సందేహం లేదని శ్రీ అజాద్ అన్నారు.

ఉపాధ్యాయులు కోరుతున్నట్లు కొఠారీ సంఘ సూచనలను అమలుజరపాలంటే చాలా పెద్దమొత్తం అవసరమవుతుందనీ, అందుకు రాష్ట్రానికిగాని,, కేంద్రానికిగాని ఆర్థిక స్తోమతులేదనీ శ్రీ అజాద్ అన్నారు. ఏదో ఒక రాష్ట్రానికికాక యీ సమస్య దేశానికంతటికీచెందటమే అందుకు కారణమన్నారు.

కేంద్ర విద్యామంత్రి డాక్టర్ త్రిగుణసేన్ మాట్లాడుతూ సదుద్దేశాలు వల్లించటం తన కిష్టంలేదనీ, ఈ సమస్యా పరిష్కారానికి తగిన మార్గాన్ని కనుగొనేందుకు మాత్రం చేతనైనంత కృషి చేస్తాననీ చెప్పారు.

ఒక్క ఆర్థిక కోర్కెలకోసమే యీసమ్మె జరగటం లేదని ఉపాధ్యాయ సంఘాధ్యక్షుడు శ్రీ ఆర్. ఎన్. ఠాకురాయ్ అన్నారు.

డిసెంబరు 10వ తేదీ లోగా ఉపాధ్యాయులు తిరిగి పనుల్లో చేరకపోతే పూర్వ సర్వీసును రద్దుచెయ్యటం వంటి తీవ్ర శిక్షణ చర్యలు తీసుకోబడతాయని గవర్నరు చేసిన హెచ్చరికను ఉపాధ్యాయులు ఖాతరు చెయ్యరాదని శ్రీ ఠాకురాయ్ హెచ్చరించారు.

ఈ లోగా 30 జిల్లాలనుండి ఉపాధ్యాయుల సమ్మె దిగ్విజయంగా జరుగుతున్నట్లూ, రెండు వేల మంది ఉపాధ్యాయులు యిప్పటికి అరెస్టయినట్లూ ఉపాధ్యాయ సంఘ కేంద్ర కార్యాలయానికి వార్తలందాయి.

రాష్ట్రంలోని 54 జిల్లాల్లోనూ సమ్మె జరగని జిల్లా అంటూ ఏ ఒక్కటీ లేదని ఉపాధ్యాయ సంఘాధ్యక్షులు ప్రకటించారు.

వారణాసిలో గురువారంనాడు జిల్లా మేజిస్ట్రేటు కార్యాలయాన్ని ఉపాధ్యాయులు 6 గంటల పాటు ఘెరావో చేసినట్లు కూడా వార్తలందాయి

ఉత్తర ప్రదేశ్ ఉపాధ్యాయుల సమ్మె విషయమై లోక్‌సభలో జరిగిన చర్చ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ జవానులకన్నా యు. పి. ఉపాధ్యాయులకు తక్కువ జీతం వస్తున్నదని శ్రీమతి తారకేశ్వరీ సిన్హా (ప్రభు[illegible])తులు చెప్పారు,

శ్రీ యస్. ఎమ్. బెనర్జీ (కమ్యూ). శ్రీమతి తారకేశ్వరీ సిన్హాలు కొఠారీ సంఘ సూచనలను అమలుజరపాలని కోరారు.

ఉపాధ్యాయులతో సంప్రతింపులు జరపటం ద్వారా యీ సమస్యను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని శ్రీ యస్ యమ్. బెనర్జీ కోరారు.

వివిధ రాష్ట్రాలలోని ఉపాధ్యాయుల జీతాలను సమన్వయం చేసేందుకు కేంద్రం ప్రయత్నిస్తోందని చర్చకు జవాబిస్తూ శ్రీ భగవత్‌ఝాఆజాద్ చెప్పారు.

అవినీతి అధికారి రాజీనామా ఆమోదం!: రాష్ట్ర శాసనసభలో పలువురి సభ్యుల ఆక్షేపణ

హైదరాబాద్, డిసెంబరు 6

అవినీతి నిరోధక శాఖ ఒక అధికారిపై దర్యాప్తు జరుపుతుండగా ఆ అధికారి రాజీనామా చేస్తే ప్రభుత్వం ఆమోదించటం తగునా? అనే ప్రశ్నపై రాష్ట్ర శాసనసభలో నేడు కొంతసేపు తర్జన భర్జన జరిగింది.

వైద్య కళాశాలల్లో విద్యార్థులకు సీట్లు యిచ్చే విషయంలో అవినీతి పద్ధతులు అవలంబించారనే ఆరోపణ విషయమై ఉస్మానియా వైద్యకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్, బి. కె. నాయక్‌పై అవినీతి విరోధకశాఖ దర్యాప్తు చేస్తుండగా ఆయన తన పదవికి యిచ్చిన రాజీనామాను ప్రభుత్వం ఆమోదించటం పట్ల పలువురు సభ్యులు ఆక్షేపణ తెలిపారు.

ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వంమీద కేంద్రంనుంచి ఒత్తిడి వచ్చిందని కొందరు సభ్యులు ఆరోపించారు.

నాయక్ రాజీనామాను ఆమోదించటం సరైనదనేనని ముఖ్యమంత్రి ప్రభుత్వచర్యను సమర్థించుకున్నారు. నాయక్‌పై ఆరోపణలు యదార్థమేనని రుజువుఅయితే, రాజీనామాను ఆమోదించినా ఆయనపై చర్య తీసికోవటానికి ఆటంకం ఏమీ వుండదని శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు

రాష్ట్ర ప్రభుత్వం మీద ఎవరి నుండి ఒత్తిడి రాలేదని చెప్పారు.

ఉద్యోగులపై ఆరోపణలు వుండి, వారిపై దర్యాప్తు జరుగుతుంటే ఆ ఉద్యోగుల్ని సస్పెండు చేయటం ఆచారం కాదా? అని సభ్యులు మంత్రిని నిగ్గదీశారు. ఎందువల్ల డాక్టర్ నాయక్ విషయంలో ప్రభుత్వం ఆయన యిచ్చిన రాజీనామాను ఆమోదించిందని అడిగారు.

ఈ విషయమై యింకా చర్చ కావాలంటే సభ్యులు వేరే నిబంధనలక్రింద ప్రత్యేకంగా తీర్మానం ప్రతిపాదించ వచ్చునని స్పీకర్ అన్నారు.

* * *

అఖిల భారత వార్తాపత్రికల సంపాదకుల మహాసభ డిసెంబరు 21 న శ్రీ మురార్జీ ప్రారంభిస్తారు.

జూట్ కార్మికుల సమస్యల పరిశీలన

రాజ్యసభలో మంత్రి హామీ

న్యూఢిల్లీ, డిసెంబరు 6

జనపనార పరిశ్రమలోని కార్మికుల సమస్యలను గురించి చర్చించేందుకై జూట్ పారిశ్రామిక కమిటీ సమావేశానికి ఈ నెల 28వ తేదీన ఏర్పాటుచేశానని కేంద్ర కార్మిక మంత్రి శ్రీ జె ఎల్. హథీ నేడు రాజ్యసభలో చెప్పారు.

జనపనార పరిశ్రమలో నేడు నెలకొన్న సంక్షోభాన్ని, కార్మికుల స్థితిగతులనూ గురించి చర్చించేందుకై ఒక ప్రత్యేకమైన త్రైపాక్షిక కమిటీచే దర్యాప్తు చేయించాలన్న శ్రీ చిత్తబాసు సూచనను మంత్రి నిరాకరిస్తూ, పారిశ్రామిక కమిటీ త్రైపాక్షిక సంస్థేనని చెప్పారు.

ప్రస్తుతం జూట్ పరిశ్రమలో సంక్షోభానికి కారణం జనపనార కొరత మూలంగానేనని, అయినప్పటికి పరిశ్రమలు మూతపడకుండా తాము చూడగలమని చెప్పారు.

ఇప్పటికే రిట్రెంచిచేయబడిన కాంట్రాక్టు కార్మికుల ప్రయోజనాలను ప్రభుత్వం సంరక్షించుతుందా? అని అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం చెబుతూ "తొలుత తాము పర్మనెంటు కార్మికులగురించి శ్రద్ధ తీసుకోవాలనీ, వారిని రిట్రెంచ్‌చేయకుండా చూడాలని అన్నారు. ఈవిషయాలన్నింటినీ ఈ నెల 28వ తేదీన జరిగే సమావేశంలో పరిశీలిస్తామన్నారు.

ప్రభుత్వ వెనుకడుగు

(1వ పేజీ తరువాయి)

మారుపేరు చెప్పి తప్పించుకోవచ్చు. పట్టుబడిన వారిని అక్కడికక్కడే శిక్షించడానికి సంచార న్యాయస్థానాలు కావాలి.

జి. శివయ్య: ఫ్రీపాస్ అన్నది. చట్టంలో లేదు, ప్రొప్రైటరు ఏమి యిచ్చినప్పటికీదానికి వినోదపు పన్ను చెల్లించేలా చెయ్యాలి. ఇలాంటి బిల్లు ద్వారా అమాయకులు శిక్షింపబడుతారు.

టి. వి. యస్: ప్రేక్షకుని వద్ద డబ్బు తీసుకొని పంపినా. వానివద్ద అందుకు తగు రుజువు వుండ నందున వానిని శిక్షించ బోతున్నారు. అలా కాదు. అందుకు ప్రొప్రైటర్ని శిక్షించాలి. ఇలాంటి ఘటనలు పదేపదే జరుగుతే, అతని లైసెన్సు రద్దుచెయ్యాలి.

ముఖ్యమంత్రి: టికెట్టులేకుండా సినిమా హాలులోకి వెళ్ళడాన్ని మనం నిరుత్సాహపరచాలి.

ఎ భాస్కరరావు: ప్రొప్రైటరు, లేదా అతని సిబ్బంది ప్రేక్షకుణ్ణి హాలులోకి పంపనిదే, ప్రేక్షకుడుటిక్కెట్టులేకుండా హాలులోకి ఎలాప్రవేశిస్తాడు? గేటువద్ద టిక్కెట్టు తనిఖీ చేసే సిబ్బంది వుంటారుకదా?

జి. వెంకటరెడ్డి (కాం): గేటువద్ద వారు డబ్బు తీసుకొని తన చేతిలో వున్న చిన్న ముక్క యిచ్చి, లోపలకు పంపుతూవుంటారు ఇది నా స్వీయానుభవం దానిని ఎలా తనిఖీ చేస్తారు?

ప్రగడ కోటయ్య: డబ్బులు తీసుకొని ఫ్రీపాస్‌లు యిచ్చి లోపలకు పంపుతే; ప్రొప్రైటరును శిక్షించడానికి చట్టంలో నిబంధనలు ఏమివున్నాయి?

వి. బి. రాజు. అందుకు చర్యలు తీసుకోబడుతాయి.

ప్రగడ కోటయ్య: అదికూడా ఇదే బిల్లులో రావాలి.

ముఖ్యమంత్రి: ప్రొప్రైటర్లు అలాచేస్తే అది మోసం చెయ్యడం అవుతుంది అందుకు చర్యలు తీసుకొనేందుకు చట్టంలో అవకాశం వుంది.

కె ప్రభాకరరావు (పి. డి. పి.): ఫ్రీ పాస్‌లకు ప్రభుత్వ అధికారులు, వారి కుటుంబాలు అర్హులు కాజాలరని ప్రకటిస్తారా?

ముఖ్య మంత్రి: ఫ్రీ పాస్‌లు ఇవ్వవచ్చు. వాటిపై ఆంక్షలు విధించలేదు

టి. వి. యస్.: ఫ్రీ పాస్‌లను తగ్గిస్తూ, ఆంక్ష విధిస్తే, అక్రమ పద్ధతులను అనుసరించడం కూడా తగ్గుతుంది.

జి.వి.యస్.: ఫ్రీ పాస్‌లు ఎన్ని అయినా, యిచ్చుకో నివ్వండి, అయితే ఎన్ని ఇచ్చినా వాటికి కూడా వినోదపు పన్ను చెల్లించేలా చెయ్యండి.

సినిమాహాళ్ళ వర్గీకరణ ప్రకారం సాలీనా వివిధ తరగతి హాళ్ళపై ఎంత పన్ను విధించాలో కొందరు సూచించారు.

బిల్లును ప్రభుత్వం పునః పరిశీలనచెయ్యాలని పలువురు సూచించారు.

తీవ్రంగా వాదోప వాదాలు జరుగుతున్న దశలో ముఖ్యమంత్రి లేచి, మనం యీ బిల్లును సోమవారానికి ఎందుకు వాయిదా వేయకూడదు. కొన్ని సవరణలు తేవడానికి యిది సహకరిస్తుందని అన్నారు.

అదే మంచిదనీ, సందేహాలు తీరతాయనీ స్పీకరు అన్నారు.

బిల్లును సోమవారానికి వాయిదా వేసేందుకు సభ అంగీకరించింది.

బ్రిటన్ డిపాజిట్ పథకం నుండి రక్షణ

లోక్‌సభలో మంత్రి హామీ

న్యూఢిల్లీ, డిసెంబరు 6

బ్రిటన్ అనుసరిస్తున్న దిగుమతి డిపాజిట్ పథకంవలన భారతీయ ఎగుమతులకు దెబ్బ తగలకుండా వుండేందుకు ప్రభుత్వం అవసరమయిన చర్యలను తీసుకుంటుందని నేడు లోక్‌సభలో వాణిజ్య శాఖామంత్రి శ్రీ దినేష్‌సింగ్ హామీనిచ్చారు.

బ్రిటన్ డిపాజిట్ పథకం వలన భారతదేశంలో తయారు అయిన వస్తువులపై ప్రభావం పడుతుందని, అయితే ముడిసరుకులపై దాని ప్రభావం వుండదని సంయుక్త సోషలిస్టుపార్టీ సభ్యులుశ్రీఎస్.ఎన్.ఝా సావధాన తీర్మానంకు సమాధానం చెపుతూ శ్రీ దినేష్ సింగ్ అన్నారు. ఈ విషయమై ఇటీవల భారత్‌లో పర్యటించిన బ్రిటన్ విదేశాంగ మంత్రితో చర్చించానని ఆయన అన్నారు.

భారత్‌తో చర్చలను దృష్టిలో పెట్టుకుని, బ్రిటిష్ ప్రభుత్వం ఈ విషయమై ఇంకా పరిశీలన జరుపుతుందని బ్రిటిష్ విదేశాంగ మంత్రి తెలియ చేశారని శ్రీ సింగ్ అన్నారు. బ్రిటన్ పథకం వలన బడుగు దేశాల వాణిజ్య అభివృద్ధి మరింత కుంటుపడుతుందని స్టీవర్టుకు తెలియచేశామని శ్రీ దినేష్ సింగ్ తెలియచేశారు.

భారతీయ ప్రత్తిబట్టలపై ప్రస్తుతం ఐచ్ఛికంగా ఆంక్షలు పాటిస్తున్నందువలన భారతీయ ఎగుమతులు తగ్గాయని, ప్రత్తిపై కూడ డిపాజిట్ పథకాన్ని అమలు పరచటం సముచితం కాదు

చేతివస్త్రాలు, ఇతర పరిశ్రమల ముడి సరుకులపట్ల డిపాజిట్ పథకాన్ని అమలు పరచరాదని ప్రభుత్వం బ్రిటన్‌ను కోరింది బ్రిటన్‌కు ఎగుమతిచేసే మరికొన్ని యితర వస్తువులపై డిపాజిట్ పథకం పడకుండ చూడవలసిందిగా భారతీయ హైకమిషనర్‌ను కోరటం జరిగిందని శ్రీ దినేష్‌సింగ్ అన్నారు.

దిగుమతి డిపాజిట్ పథకం అమలు పర్చటంద్వారా బ్రిటన్ వాణిజ్యం. తారిఫ్‌లపై చేసుకున్న సాధారణ ఒప్పందాన్ని ఉల్లంఘించిందని యస్. యస్. పి సభ్యులు శ్రీ ఝా కాంగ్రెసు సభ్యులు యస్. కె సాల్వే విమర్శను అంగీకరించేందుకు శ్రీ దినేష్‌సింగ్ నిరాకరించారు.

భారతదేశంతో చేసుకున్న కొన్ని దీర్ఘకాల ఒప్పందాలను కూడ బ్రిటన్ ఉల్లంఘించిందని శ్రీ ఝా విమర్శించారు.

చతుర్థ ప్రణాళిక

(1వ పేజీ తరువాయి)

న్నారు.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు (సి. పి. ఐ.): బ్యాంకులలోని ద్రవ్యాన్ని వినియోగించుకోవాలని రాష్ట్రం, కేంద్ర ప్రభుత్వానికి తెలిపిందా? అని ప్రశ్నించారు.

ముఖ్యమంత్రి అందుకొరకే బ్యాంకులపై సామాజిక అజమాయిషీ విధించబడుతోందన్నారు.

ఒక సభ్యుని సూచనకు జవాబు ఇస్తూ, కేవలము మద్యనిషేధము రద్దువల్లనే ఆర్థిక వనరులు అన్నింటినీ సమకూర్చుకోలేము అని అన్నారు.

శ్రీ రాజేశ్వరరావు: ప్రస్తుత పరిస్థితులలో మద్యపాన నిషేధము రద్దువల్ల కొంతమేరకు వనరులు సమకూరుతాయనటాన్ని కాదనగలరా? అని ప్రశ్నించారు.

ముఖ్యమంత్రి: కేవలము ధన దృష్టితోనే అయితే అదీ నిజమే అవుతుందన్నారు

కొద్దిమందివద్ద కేంద్రీకృతమైన సంపద జాతీయాభివృద్ధికి ఉపయోగపడేట్లు చేయాలని ముఖ్యమంత్రి చెప్పారు.

శ్రీ పి. సుబ్బయ్య (సి. పి ఐ): కొద్దిమంది వద్ద చేరిన సంపదలో వారు సినిమా హాల్స్‌ను నిర్మిస్తున్నారు. పట్టణములలో భవనాలు కట్టి అద్దెకిస్తున్నారు. వారిపై చర్య తీసుకొంటారా? అని ప్రశ్నించారు.

ముఖ్యమంత్రి. ఇందులో చర్య తీసుకోవాల్సినది ఏమీ లేదండి.

శ్రీ సుబ్బయ్య: వాటిని జాతీయాభివృద్ధికి కేంద్రీకరించేందుకు చర్యతీసుకోండి.

ముఖ్య మంత్రి: అటువంటి వ్యక్తులచే పరిశ్రమలకు పెట్టుబడులు పెట్టించేటట్లు మనము ప్రయత్నం చేయాలి అటువంటి ప్రయత్నమువల్ల గత కొద్ది మాసాలలో దాదాపు 50-60 మంది పారిశ్రామికసంస్థలు స్థాపించారు. పన్ను [illegible] కొనసాగుతుంది.

బద్వేలు తాలూకాలో తీవ్ర కాటక పరిస్థితి

బద్వేలు, డిసెంబరు 6

కరువు రాకసికి స్థావరమైన రాయలసీమలోని కడప జిల్లా బద్వేలు తాలూకాను గురించి ప్రత్యేకంగా చెప్పవలసి వుంది.

ఈ ప్రాంతంలో జూన్ నెల మొదటి వారంలో రావలసిన తొలకరి వానలు చాలా ఆలస్యంగా అంటే జూలై నెల మూడవ వారంలో కొద్దిగా పడినవి. ఈ వర్షాలకు తాలూకాలోని ఏ చిన్న చెరువుకుకూడా నీరు రాలేదు అదును పోతుందని భయపడిన రైతులు వర్షం కురవకపోతుందా అనే ధీమాతో వరినార్లు వేసినారు.

ఆశతో జీవించే రైతులకు వర్షం పూర్తిగా నిరాశ కలిగించింది. జూలై, ఆగస్టు, సెప్టెంబరు నెలలు గడిచినా వర్షం రాలేదు వేసిన నార్లు పూర్తిగా ఎండిపోయినవి. క్రితం సంవత్సరంకూడా ఒక్క పంటమాత్రమే పండటంతో సన్నకారు రైతుల యిండ్లలోని ధాన్యం అయిపోయింది. వ్యవసాయ కూలీలకు, చేతివృత్తుల వారికి పనులు లేకుండా పోయినవి. పశుగ్రాసం కొరత ఏర్పడింది. తాలూకా అంతటా భయంకరమైన కరువు ఏర్పడింది. కొంతమందిరైతులు తమపశువులను అమ్ముతున్నారు. ప్రత్యేకించి చేతివృత్తులవారు, నిరుపేదలు, హరిజనులు, గుంపులుగా దూరప్రాంతాలకు వలసపోయినారు, వారు తిరిగివచ్చే పరిస్థితి ఇంతవరకూ తాలూకాలో ఏర్పడలేదు.

"ఏలా బ్రతకాలి" అని ప్రజల ఆందోళన

ఏ గ్రామానికి వెళ్ళిచూచినా పరిస్థితి అధ్వాన్నంగా తయారైంది. వ్యక్తులను పలకరించితే "ఎలాబ్రతకాలి" అనేఅంశంపై చర్చలు ప్రారంభిస్తారు.

పనులకు పిలిచేవారు లేరు. అప్పు దొరకటం అసాధ్యమైనది. బ్రతుకు భారమైన సామాన్యమానవులు దిగులుపడిపోయినారు గోరుచుట్టుపై రోకటిపోటన్నట్లు కొన్ని గ్రామాలలో త్రాగేందుకు మంచినీరు కూడా కరువు అయినాయి. తాలూకాలో పరిస్థితి వర్ణనాతీతంగా తయారైంది.

సెప్టెంబరు నెలలో చెప్పతగ్గవి కాకపోయినా వర్షాలు కొద్దిగా పడినవి చెరువులలోనికి 1 లేక 2 మాసముల నీరువచ్చింది. వరినారు పోయనందుకు నిరాశ చెందిన రైతులు జొన్న బరిగిలాంటి మెట్టపైర్లయినా వేయాలని విఫల ప్రయత్నం చేసి మానుకొని, నవంబరు నెల రెండవ వారంలో రాగిపైరు వేసినారు. సరిఅయిన అదును కావటం మూలంగా పైరుబాగానే మొలకెత్తింది తీరచూస్తే పొలంలో ఒక విధమైన పురుగుపడి, మొలకెత్తిన పైరునంత మూడురోజులలో పూర్తిగా తినేసింది. కొన్ని మిగిలినవి. మొత్తం పోసిన రాగి పైరు పోవటంతో రైతులపై పిడుగుపడినట్లయినది పోరుమామిళ్ళ చెరువుక్రింద రైతులు కృంగిపోయినారు.

మొత్తం తాలూకా అంతటా కరువు విలయతాండవం చేయపోంది ఒక్క దిగువసగిలేరు ప్రాజెక్టుక్రింద ప్రస్తుతం వరిపైరు వున్నా పండుతుందనే ధైర్యం, ఆశ ఎవ్వరికీ లేదు,

మెట్టపైర్లన్నీ నాశనమైనాయి. చెరకు, పసుపు పేరుకనగ పంటలు బాగా దెబ్బతిన్నాయి. పై అన్నిపరిస్థితులతాకిడివలన రైతులలో బ్రతుకు ఎలా సాగించాలనే మీమాంస బయలుదేరింది

కరువుపనులు చేపట్టపోతే తీవ్రపరిణామాలు

కరువు రాకసి నగ్న స్వరూపం ప్రత్యేకంగా కనుపిస్తున్నప్పటికి ప్రభుత్వం చాలా ఆలస్యంగా కరువు పనులు నామ మాత్రంగా చేపట్టింది చేపట్టిన పనికూడా పూర్తి చేయలేదు, ప్రకటించిన పనులలో ఎగువసగిలేరు కాలువ మరమ్మతు మున్నెల్లి గ్రామచెరువుకు నీరు సప్లైచేయు కాలువ. యిలాంటి అనేకపనులు ప్రారంభించలేదు. ప్రభుత్వం చౌకడిపోలను సరఫరాచేస్తున్నది. నాసిరకం సరుకు అయినా ధరలు మాత్రం కొన్నిచోట్ల పల్లికో బజారు ధరలకన్నా అధికంగా అమ్ముచున్నారు. నీటిని గురించి విచారించే అధికారులే లేరు.

పంటలన్నీ పోగొట్టుకొని. చేయుటకు పనులు లేక. తినుటకు అన్నము లేక, అప్పుల సహితం దొరకని యీ దారుణ పరిస్థితిలో రైతులు పశువులనుమాత్రం ఎలా పోషించగలరు.

ప్రజల ముఖాలలో సంతోషం మచ్చుకైనా కనుపించటంలేదు హరిజనవాడలు నిర్మానుష్యంగా వున్నాయి అందరూ వలస పోయారు తిరిగి వచ్చే సూచనలు లేవు.

ఈ తాలూకాలోని ప్రజలను వారి కష్టాలను ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో పరిశీలించి వెంటనే ఆపివేసిన పనులను ప్రారంభించాలి. పని నిలిచిపోయివున్న అన్ని నీటి పారుదల పథకాలను వెంటనే చేపట్టాలి తాలూకాలో ఏర్పడిన కరువు పరిస్థితిని ప్రభుత్వం దృష్టికి తీసుకొని రావాలని తాలూకా నుండి ఎన్నికైన శాసన సభ్యులు, సమితి అధ్యక్షులు, ప్రత్యేక శ్రద్ధ వహించి తిరిగి కృషి చేయాలని ఈ సందర్భంలో ప్రజలు ప్రజాసంఘాలు పూర్తిగా సహకరించాలని తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ జి. అబ్దుల్ ఖాదర్ ఒక ప్రకటనలో కోరినారు.

తిరుపతి పట్టణ సహకార బ్యాంకు సర్వసభ్య సమావేశం

తిరుపతి డిసెంబరు 5

తిరుపతి పట్టణ కోఆపరేటివ్ బ్యాంకు సర్వసభ్య సమావేశం ఈ నెల 1 వ తేదీన జరిగింది

1918 వ సంవత్సరంలో 91 మంది (ఏ తరగతి) సభ్యులతో ప్రారంభించబడిన ఈ బ్యాంకులో నేడు 9067 మంది (ఏ తరగతి) 6240 మంది (బి తరగతి) సభ్యులున్నారు.

ప్రారంభంలో 3090 రూ వున్న షేరు ధనం యిప్పుడు రూ. 11 0000 లకు పెరిగింది.

ఈ బ్యాంకు నికరలాభం రూ. 1.35 లక్షలు రాగా సభ్యులకు 6 శాతం లాభాన్ని పంచేందుకు, బ్యాంకు సిబ్బందికి 20 శాతం బోనసు ఇచ్చుటకు యీ సర్వసభ్య సమావేశం తీర్మానించింది.

వరంగల్‌లోని ఆంధ్రబ్యాంకులో 'నిబంధనమేరకే పని'

వరంగల్ డిసెంబరు 6

వరంగల్‌లోని ఆంధ్ర బ్యాంకులోని ఉద్యోగులు తమ న్యాయమైన కోర్కెల సాధనకు 'నిబంధనల మేరకే పని' ఉద్యమాన్ని జరుపుతున్నారు,

బ్యాంకుముందు పోలీస్ బందోబస్తు, మేనేజరువద్ద ఇద్దరు సర్కిల్ యిన్‌స్పెక్టర్లు ఉన్నారు.

రోజు విడిచి రోజు అన్ని బ్యాంకుల ఉద్యోగులు సంఘీభావ సూచకంగా ఆంధ్ర బ్యాంకు ముందు ప్రదర్శనలు చేస్తున్నారు వారి న్యాయమైన కోర్కెలు ప్రచారమవుతున్నాయి.

క్యాషియర్ సస్పెన్షన్

నవంబరు 28 వ తేదీన వరంగల్‌లోని ఆంధ్రబ్యాంకు క్యాషియర్‌ను సస్పెండు చేశారు. [illegible] తెలియచేయలేదు నవంబరు 30 వ తేదీనుండి బ్యాంకులో పెన్ డౌన్ జరుగుతున్నది మేనేజరు మొత్తం వ్యవహారాలు [illegible] అటకపెట్టి [illegible] మొండిగా వ్యవహరించి ఏమీ మాటాడటంలేదు

ఆదోని మున్సిపల్ కార్యదర్శి వద్దకు టీచర్ల రాయబారం

ఆదోని, డిసెంబరు 5

ఆదోని పట్టణ మునిసిపల్ ప్రాథమికోపాధ్యాయుల వివిధ సమస్యలపై కర్నూలుజిల్లా ప్రాథమికోపాధ్యాయ సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ వి. కృష్ణయ్య నాయకత్వాన నవంబరు 30వ తేదీన ఒక రాయబార వర్గం స్థానిక మునిసిపల్ సెక్రటరీ వద్దకు వెళ్ళడం జరిగినది. ఈ రాయబార వర్గంలో స్థానిక టౌన్ టీచర్సుయూనియన్ సెక్రటరీ, శ్రీ కె. అయ్యన్న, జిల్లాసంఘ కార్యవర్గసభ్యుడు శ్రీ జి. దేవవరం, జిల్లా కౌన్సిలు సభ్యుడు కాంత వీరయ్య, కొంతప్ప నంద్యాల కార్యకర్త శ్రీ పుల్లోజీరావుకలరు.

స్థానిక మునిసిపల్ ఉపాధ్యాయుల వివిధ సమస్యలపై, మునిసిపల్ సెక్రటరీతో పై రాయబార వర్గంవారుసుదీర్ఘంగా చర్చించడం జరిగినది.

మునిసిపల్ సెక్రటరీ శ్రీ నారయ్య రాయబార వర్గ సభ్యుల యెడ ఆదరాభిమానములు చూపారు. ప్రతిసమస్యను వివులముగా చర్చించి, అందుకు తగిన ఫైలును తెప్పించి వివరించారు. సాధ్యమైనంతవరకు ఉపాధ్యాయుల జీతములు సక్రమముగా చెల్లించుటకు కృషి చేయుదునని, ఉపాధ్యాయులే స్వయముగావచ్చి తమ కష్ట నిష్టూరములను చెప్పుకొనినను తగిన సహాయం చేయుటకు సిద్ధముగా నున్నాననియు తెలిపారు.

తిరువూరులో అగ్నిప్రమాదం

తిరువూరు, డిసెంబరు 5

తిరువూరులోని 'బాలాజీ కేఫ్' హోటల్‌లో ఈ నెల 2 వ తేదీ రాత్రి అగ్నిప్రమాదం సంభవించి ఆ హోటల్‌కు సంబంధించిన వంటపాక కాలిపోయింది.

సుమారు వెయ్యి రూపాయలు నష్టం జరిగింది. సినిమాహాలులోని ప్రజలు వచ్చి దానిని ఆర్పివేశారు.

కమ్యూనిస్టు శాఖ సమావేశాలు

భువనగిరి, డిసెంబరు 6

నల్లగొండ జిల్లా, భువనగిరి తాలూకాలోని పలు గ్రామాల్లో పార్టీ శాఖాసమావేశాలు జరుగుతున్నాయి.

భువనగిరి తాలూకా బ్రాహ్మణపల్లి గ్రామ శాఖా సమావేశం ఇటీవల జరిగింది శ్రీ మంత్రి లక్ష్మీనారాయణ అధ్యక్షత వహించారు.

సమావేశంలో పాల్గొన్న సభ్యులంతా సభ్యత్వాన్ని పునరుద్ధరించుకున్నారు

రాత్రి బహిరంగసభ జరిగింది. బహిరంగ సభకు మునుపు 3 వందల మందితో వూరేగింపు జరిగింది

కపరాయిపల్లె

కపరాయిపల్లె గ్రామ కమ్యూనిస్టు శాఖ సమావేశం నవంబరు 28వ తేదీన జరిగింది. శ్రీ గంగాదేవ్ పెద్దస్వామి అధ్యక్షత వహించారు.

రుద్రవెల్లి

రుద్రవెల్లి గ్రామ రైతు సంఘ సమావేశము నవంబరు 29 వ తేదీన జరిగింది. ఈ సమావేశానికి శ్రీ జంగ ఎల్లయ్య హాజరై తక్షణ సమస్యలపై రిపోర్టు యిచ్చారు.

గ్రామ రైతు సంఘ అధ్యక్షులుగా శ్రీ కాటం సాలయ్య, ఉపాధ్యక్షులుగా శ్రీ ఘంట రామిరెడ్డి, కార్యదర్శిగా శ్రీ ఇల్లపల్లి నర్సిరెడ్డి. సహాయ కార్యదర్శిగా శ్రీ సూర్య ఎల్లారెడ్డి 20 మందితో కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనారు.

నూగూరు తాలూకాలో దోశెళ్ళపల్లి శాఖ

ఖమ్మంజిల్లా, నూగూరు తాలూకాలో దోసిళ్ళపల్లి గ్రామకమ్యూనిస్టుశాఖ నిర్మాణం, ఇటీవల జరిగినది. నూతనముగా అయిదుగురు భారత కమ్యూనిస్టుపార్టీ సభ్యత్వం తీసుకున్నారు. శాఖ కార్యదర్శిగా శ్రీ కనితి పుల్లయ్య ఎన్నుకున్నారు. దీనికి, చర్లపట్టణ కమిటీ కార్యదర్శి, శ్రీ యిమ్మంది కన్నారావు షేక్ మహబూబ్ హాజరయినారు.

రామానుజపురం

నవంబరు 19న రామానుజపురం శాఖ నిర్మాణం జరిగినది 11 మంది కమ్యూనిస్టుపార్టీ సభ్యత్వం తీసుకున్నారు. రామానుజపురం శాఖ కార్యదర్శిగా, శ్రీ యిర్పా పుల్లయ్యను ఎన్నుకున్నారు.

దీనికి, షేక్ మహబూబ్ హాజరైనారు

మల్లాపురం

నవంబరు 21 న మల్లారం నూతనశాఖ నిర్మాణం, 8 మందితో జరిగినది మల్లారం. శాఖ కార్యదర్శిగా శ్రీ సోయం వస్సయ్యను ఎన్నుకున్నారు. దీనికి షేక్ మహబూబ్ హాజరయి. కమ్యూనిస్టుపార్టీ పాలసీ వివరించారు.

పై శాఖలన్నింటిలోను ఈ ప్రాంతములోని చెట్టివాకికి (ప్రాజెక్టు) నిర్మించుతూ మేజర్ ఇరిగేషన్ పనులు ప్రారంభించాలని గిరిజన సొసైటీ అప్పులు యివ్వాలని. మొదలగు ప్రజాసమస్యలపై తీర్మానాలుగావించారు.

రేపల్లె తాలూకాలో

గుంటూరుజిల్లా రేపల్లెతాలూకాలో కమ్యూనిస్టు శాఖ సమావేశాలు జరిగాయి. సమావేశమునకు తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ మేకా రామకోటేశ్వరరావు హాజరయ్యారు.

ప్రస్తుత రాజకీయపరిస్థితులమీద పార్టీ నిధి కొరకు వరికోతలు కోయవలసిన అవుసరాన్ని సభ్యత్వం పునరుద్ధరణ, ప్రజాసంఘాల నిర్మాణంమీద మాటాడారు.

చింతమోటు, పేటేరు, రేపల్లెటవునులో రాసంశెట్టివారిశాఖ, ఫాక్టరీల ఏరియాశాఖ (6. 7 వార్డులు) సమావేశము జరిగాయి. కనగాల. చెరుకుపల్లిశాఖలు పునర్నిర్మాణము చేయుటకు ప్రయత్నాలు జరుగుతున్నాయి.

పవరు మగ్గాలు నిరోధించాలి

కాతేరు సభలో నాయకుల ప్రసంగాలు

రాజమండ్రి డిసెంబరు 6

రాజమండ్రి తాలూకా కాతేరు గ్రామంలో శ్రీ బిళ్ళా మల్లికార్జునుడు అధ్యక్షతను డిసెంబరు 2 వ తేదీన చేనేత కార్మికుల సభ జరిగింది

ఈ సభను శ్రీ నాగేశ్వరరావు ప్రారంభిస్తూ చేనేత వారంతా కలసి పరిశ్రమను రక్షించుకోవలసిన అవసరాన్ని పేర్కొంటూ ప్రసంగించారు.

తరువాత రాష్ట్ర చేనేతసంఘ సంయుక్త కార్యదర్శి శ్రీ అల్లక తాతాచార్యులు ప్రసంగిస్తూ యిలా అన్నారు.

చేనేత పరిశ్రమకు ఈనాడు అవసానదశ సమీపిస్తున్న పరిణామం మనకు గోచరిస్తోంది. 3 పంచవర్ష ప్రణాళికలు అమలుజరిగినా చేనేత రక్షణకై సెస్సు పథకాలతో కొన్ని కోట్ల రూపాయలు వెచ్చించిన తరువాత మనకు ఈ భయం కలుగుతోంది

పవరు మగ్గాల నిర్మాణానికి స్వస్తిచెప్పి చేనేత పరిశ్రమ ఉత్పాదక శక్తిని పూర్తిగా వినియోగించాలనీ. చేనేతబట్ట అమ్మకానికి రిబేటు ప్రోత్సాహాన్ని పునరుద్ధరించాలనీ మొదలగు తక్షణ కోర్కెలసాధనకు మనం వెంటనే పోరాటానికి సమాయత్తం కావలసి యున్నది. అందుచేత మనలోగల భేదాలను తొలగించుకుని ఈ ఐక్య కార్యాచరణను ఉపక్రమించటం నేటి ప్రధాన కర్తవ్యమని శ్రీ తాతాచార్యులు విజ్ఞప్తి చేశారు

అనంతరం జిల్లా చేనేత సంఘ నాయకులు శ్రీ [illegible] ప్రసంగిస్తూ పవరు మగ్గాలు చేనేతకారిని పూర్తిగా మట్టుపెట్టడానికే [illegible] చేనేతవారి [illegible] వాటిని నిర్వహించే స్తోమత ఎలాగూ ఉండదనీ ప్రభుత్వం ఊహించినా వాటిని ప్రవేశ పెట్టనున్నదని ఇందుకు ప్రభుత్వ సోషలిజం చెప్తానంటున్నదనీ అయినా [illegible] తొలగాలనే భావం వర్తిస్తూనే వున్నందున తిరిగి పవరు మగ్గాలు పెట్టుకోవాలని ఇచ్చి చేనేత పెట్టుబడిదారీ విధానాన్ని ప్రోత్సహిస్తూ, మన పంగాన్ని శాశ్వత సమాధిని కట్టడానికి పూనుకొన్నిందనీ. ఈ దురన్యాయ విధానాన్ని ప్రతిఘటించటానికి, ఐక్యంగా మనం ఉద్యమించాలనీ, ఉద్బోధించారు

ప్రదేశ్ రైతు సంఘం డిమాండ్

(4 వ పేజీ తరువాయి)

మానుల ఒత్తిడులను, లాకౌట్లను ప్రతిఘటించి. తమ పంటకు న్యాయమైన రేటు రాబట్టుకొనుటకు రాష్ట్రంలో చెరుకు ఉత్పత్తి చేసే రైతాంగం ఇంత వరకు ప్రదర్శించిన సంఘటిత శక్తిని ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం అభినందిస్తూ, వారి కోర్కెల సాధనకు తన సహాయ, సహకారాలు వుంటాయని తెలియ జేస్తున్నది

రాష్ట్రంలో ప్రయివేటు పంచదార మిల్లువారు టన్నుకి రు. 100/- చెల్లింప నిరాకరించి, చెరకు వుత్పత్తిదారులను ఇక్కట్లుల పాలుజేసి అసాధారణ పరిస్థితి కల్పించారు, వారు. చెరకు రైతాంగం ఓరిమిని పరీక్షించటం ఇంకెంతమాత్రము క్షేమంకాదని హెచ్చరిస్తున్నాం, ఇప్పటికైనా ప్రయివేటు మిల్లులవారు చెరకు రైతాంగం కోర్కెల్లోని న్యాయాన్ని అంగీకరించి టన్నుకి రు. 100 చెల్లించుటకు ఆమోదించి విజ్ఞత ప్రదర్శించగలరని ఆశిస్తున్నాం.

మిల్లు యజమానులపై చర్య గైకొనాలి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించిన టన్నుకి రు 100/రేటును ప్రయివేటు చక్కెర మిల్లులవారు చెల్లింప నిరాకరించి కల్పించిన ప్రతిష్టంభనను పరిష్కరించుటకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు తక్షణమే తగు చర్యలు తీసుకోవలయుననీ, అవసరమైతే ఆ మేరకు కేంద్రప్రభుత్వం చెరకునకుటన్నుకి రు.100/ చెల్లించేలాగున ప్రయివేటుమిల్లు యజమానుల పై చట్టరీత్యా తగు చర్యలు తీసుకొవలెనని ఆంధ్ర ప్రదేశ్ రైతుసంఘం కోరుతుంది.

ఆంధ్ర ప్రదేశ్ లో ప్రధానమైనవ్యవసాయోత్పత్తి పరిశ్రమగా ఉన్న చక్కెర పరిశ్రమను ప్రయివేటు యజమానుల యాజమాన్యం నుంచి తప్పించి జాతీయం చేయుట ద్వారానే, ఇటు చెరుకు ఉత్పత్తి దారుల, అటు వినియోగ దారుల ప్రయోజనాలకు రక్షణ కలుగగలదని ఈ సంవత్సరం ప్రభుత్వ నిర్ణయమును కూడా ధిక్కరించి చక్కెర పరిశ్రమలో తీవ్ర సంక్షోభం కలిగించిన అనుభవం రుజువు చేస్తున్నది. అందువలన ఆంధ్రప్రదేశ్ ప్రయివేటు రంగంలో చక్కెర మిల్లులను జాతీయం చేయుటకు తగు చర్యలు తీసుకో వలసిందిగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, రాష్ట్ర ప్రభుత్వమునకు సిఫార్సు చేస్తున్నది.

నర్సాపురం కౌన్సిలర్ వితరణ

నర్సాపురం డిసెంబరు 2

నర్సాపురం మున్సిపల్ టీచర్లకు మూడు నెలలనుండి జీతాలులేని కారణంగా అనేక ఇబ్బందులు పడుతూ వున్నారు. ఈసందర్భములో నర్సాపురం 14 వ వార్డు కౌన్సిలర్ మున్సిపల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుడు శ్రీ కొక్కిరిగడ్డ వసయ్య ఒక్కొక్క టీచరుకు 25/ రు చొప్పున వడ్డీ లేకుండా 64 మంది టీచర్లకు అప్పిచ్చి తోడ్పడ్డారు.

సభలు - సమావేశాలు

నల్లగొండజిల్లా రైతుసంఘ కార్యవర్గ సమావేశము 15 వ తేదీ తిరుమలగిరిలో జరుగుతుంది. శ్రీ అచుట్ల రామచంద్రారెడ్డి శ్రీ [illegible]ల్లలమర్రి వెంకటేశ్వర్లు హాజరు కానున్నారు.

* * *

అమరవీరుడు శ్రీ గల్పిట గోపాలరెడ్డి స్మారకసభ భువనగిరి తాలూకా బొందుగుల గ్రామంలో ఈనెల 9 వ తేదీ జరుగుతుంది. ప్రదేశ్ రైతుసంఘ ఉపాధ్యక్షులు శ్రీ బద్దం ఎల్లారెడ్డి కార్యదర్శి శ్రీ అచుట్ల రామచంద్రారెడ్డి హాజరు కానున్నారు

* * *

బోదిలి తాలూకా కమ్యూనిస్టు సమితి సమావేశం ఈ నెల 11 వ తేదీ ఉదయం 9 గంటలనుండి బోదిలిలో ప్రారంభమౌతుంది. శ్రీ జి. ఎల్లమందారెడ్డి శ్రీ వి. రామకోటయ్య సమావేశంలో పాల్గొంటారు.

* * *

గుంటూరులోని కాస్మోస్ కల్చరల్ సెంటర్ సర్వసభ్య సమావేశం ఈ నెల 8 వ తేదీన జరుగుతుంది

* * *

ప్రథమ ఆంధ్రప్రదేశ్ ఎడ్యుకేషనల్ కన్వెన్షన్ ఏలూరులో 1969 జనవరి 10 వ తేదీన జరుగుతుంది.

* * *

వరంగల్ జిల్లా పరకాల తాలూకా రైతు సంఘ విస్తృత సమావేశం పరకాలలో డిసెంబరు 12 వ తేదీన జరుగుతుంది. ఈ సమావేశంలో జిల్లా రైతు సంఘ కార్యదర్శి శ్రీ తోకల రాజిరెడ్డి పాల్గొంటారు

* * *

వరంగల్‌జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సమావేశం డిసెంబరు 16 వ తారీఖు ఉదయం వరంగల్‌లో జిల్లా పార్టీ కార్యాలయంలో జరుగుతుంది.

వరంగల్ జిల్లా కమ్యూనిస్టు సమితి సమావేశం డిసెంబరు 17 వ తారీఖు ఉదయం నుండి ప్రారంభమౌతుంది ఈ సమావేశానికి శ్రీ ఎల్లమందారెడ్డి హాజరౌతారు.

ప్రదేశ్ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ ప్రతినిధుల ఎన్నిక

విశాఖపట్నం ప్రభుత్వోద్యోగుల సహకార సంఘ డైరెక్టర్లుగా

విశాఖపట్నం, డిసెంబరు 4

విశాఖపట్నంలోని స్టేట్ గవర్నమెంటు ఎంప్లాయీస్ కన్స్యూమర్సు కో ఆపరేటివ్ స్టోర్సు డైరక్టర్ల ఎన్నికల్లో ప్రదేశ్ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ అభ్యర్థులు నాలుగు స్థానాలకు ఎన్నికైనారు.

విశాఖపట్నంలోని స్టేటుగవర్నమెంటుఎంప్లాయీస్ కన్స్యూమర్సుకోఆపరేటివ్ స్టోర్సు డైరెక్టర్సు ఎన్నికలు నవంబరు 29న రహస్య ఓటింగుపద్ధతిలో జరిగాయి. ఆంధ్రప్రదేశ్ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ ప్రతినిధులు 4 స్థానాలకు పోటీచేసి అఖండ విజయం సాధించారు ప్రధానకార్యదర్శి శ్రీగురుమూర్తి అభ్యర్థులందరికంటే మొదటిస్థానంలో నెగ్గి ఆధిక్యత సాధించారు.

13 స్థానాలకుగాను వివిధ గ్రూపులకు చెందిన 43 మంది అభ్యర్థులు ఈ ఎన్నికల్లో పోటీచేశారు. వారంతా వైద్య ఉద్యోగుల సంఘ నాయకులను ఓడించడానికి తీవ్ర ప్రయత్నాలు చేసి విఫలమైనారు.

దాదాపు 1 లక్ష 50 వేల రూపాయల స్టోర్సు నిధులు దుర్వినియోగమైనవి. అనేక మందిపై యిప్పటికే అభియోగాలున్నవి. వైద్య ఉద్యోగుల సంఘ ప్రతినిధులు ఎప్పటికప్పుడు ఈ అపహస్యాలను బయటపెట్టుతూ వచ్చారు. అందువల్ల వీరు నెగ్గితే మరికొన్ని బయటపడతాయనే భయంకొలది వారిని రాకుండా చేయడానికి ప్రయత్నించి ఆశాభంగం పొందారు

గత సెప్టెంబరులో జరిగిన జనరల్ బాడీలో బహిరంగి పద్ధతిలో ఎన్నికలు నిర్వహించారు. అప్పుడు శ్రీ గురుమూర్తికి 200 పైచిలుకు వోట్లు రావడంలో బేజారైతిన ముఠా కొన్ని సాంకేతిక కారణాలతో ఆ ఎన్నికలను రద్దు చేయించి రహస్య బ్యాలెట్ కు పూనుకున్నారు.

13 డైరెక్టర్ల స్థానాలకు నెగ్గిన అభ్యర్థులకు ఈ క్రింది విధంగా వోట్లు వచ్చాయి

1. కె. గురుమూర్తి: 751. ఆంధ్ర ప్రదేశ్ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి, 2. శ్రీ ఆర్. అప్పారావు: 645, నట్ ట్రజరీ వరాబ్, 3. శ్రీ డి. డి. ప్రసాదరావు: 579 ఆంధ్ర ప్రదేశ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రతినిధి. (యు. డి. క్లర్క్) 4. శ్రీ పి. శ్రీరాములు 564 మెడికల్ కాలేజి అటెండరు, 5. శ్రీ ఎమ్. రామమూర్తి 558 ప్రజారోగ్య ఇంజనీరింగ్, 6 శ్రీ యస్. బాబూరావు 520 ఆంధ్ర ప్రదేశ్ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ సహాయ కార్యదర్శి, 7. శ్రీ ఎ. సత్యనారాయణ 469 ఆంధ్ర ప్రదేశ్ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ కె. జి. హెచ్ శాఖ సంఘకార్యదర్శి (యస్. డి. క్లర్క్)8 శ్రీ ఎ. వి. యస్. సోమయాజులు. 468 ఉపాధ్యాయ ఫెడరేషన్. 9. శ్రీ ఆర్. శ్రీనివాసరావు-458 జిల్లా యన్. జి. ఓ సంఘ అధ్యక్షులు. 10. శ్రీ డి సి హెచ్. తిరుపతిరాజు - 392, జిల్లా యన్. జి. ఓ. సంఘ కార్యదర్శి 11. శ్రీ ఎ. నరసింగరావు 376 టీచర్సు గిల్డు 12. శ్రీ సి. హెచ్. నరసింగరావు 346 ఫైరుసర్వీసు.

తక్కిన ముప్పదిమంది అభ్యర్థులు వోడిపోయారు. మొత్తం వోటర్లు 7 వేలమంది పోలయిన వోట్లు 1751.

మహబూబ్‌నగర్ జిల్లా విద్యార్థి సంఘ ఎన్నికలు

హైదరాబాద్ డిసెంబరు 6

మహబూబ్‌నగర్ జిల్లా. విద్యార్థి సంఘం ఎన్నికలు నవంబరు 24 వ తేదీన ఆ జిల్లా పరిషత్ హాలులో జరిగాయి.

జిల్లాలోని 12 తాలూకాలకుగాను 8 తాలూకాలనుండి ప్రతినిధులు హాజరయ్యారు.

968.69 సంవత్సర ఎన్నికలను జిల్లా విద్యార్థి సంఘ సలహాదారు శ్రీ పి. యల్ కాంతారావు నిర్వహించారు.

సంఘాధ్యక్షులుగా శ్రీ పీ రామిరెడ్డి (వనపర్తి). ఉపాధ్యక్షులుగా రామచంద్రయ్య (మహబూబ్‌నగర్), గోపాలరెడ్డి(గద్వేల్). ప్రధాన కార్యదర్శిగా బి. నారాయణరావు (మహబూబ్‌నగర్).సహాయ కార్యదర్శులుగా బాలప్ప (మహబూబ్‌నగర్),ఎం. సాయిబాబా (గద్వేల్). మహమ్మద్ ఆలీ (నారాయణపేట), కోశాధికారిగా బి నరసింగరావు. బి. షబ్బార్ (మహబూబ్‌నగర్). సలహాదారుడుగా పి. ఎల్. కాంతారావులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

రేడియో

ఆదివారం డిసెంబరు 8

శక 1890 ⊙ అగ్రహాయన 17

విజయవాడ

357-1 మీ 840 కిలో సై)

ఉదయం: 6-00 వందేమాతరం, ప్రసార విశేషాలు; 6-10 భక్తిరంజని; 6-40 ఆం. వా; 6-45 సూక్తిముక్తావళి; 6-50 పొలం పనులు; 7-00 తె. వా; 7-15 సంగీత శిక్షణ: (సీనియర్లకు) 7 30 అమరవాణి; 7-45 హిందీ పాఠము; 8-00 హిం. వా; 8-15 అం. వా. 8-30 బొమ్మరిల్లు 9-15 ప్రసార సమాప్తి

మధ్యాహ్నం 12-30 కార్మికుల కార్యక్రమం; 1-00 రంగవల్లి; 1-30 అం. వా; 1-40 విరామ సంగీతం; 1-50తె. వా; 2-00 వాతావరణ సూచన; 2-01 పసిడిపంటలు; 2-10ప్రసార సమాప్తి.

3-00 సప్తపది - నాటిక; 4-00 ప్రసార సమాప్తి

సాయంత్రం: 5-30 సంగీతం. 5-55 స్థానిక ప్రకటనలు, 6-00 అం వా; 6-05 ప్రాంతీయ వార్తలు; 6-15 [illegible]: 6-45 లలిత సంగీతం; 7-00 తె. వా; 7-15 పంటసీమలు; 7-45 తరుణ భారతి - హై రిలే; 8-15 చిత్రతరంగిణి; 8-45 హిం. వా: 9-00 అం. వా; 9-15 రాగం. తానం. పల్లవి: 10-00 ఎస్ బాలచందర్: వీణ: 10-30 అం. వా; 10-35 జన గణ మన ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (ఎ)

405.4 మీ. (740 కిలో సై.)

62.50 మీ (4800 కిలో సై)

ఉదయం 6-30 వందేమాతరం; 6-40 భక్తిరంజని. 7-00 తె వా. 7-15 సంగీత శిక్షణ; 7-30 అమరవాణి. 7-45 స్తుతిమాల. 7-55 సూక్తిముక్తావళి 8 00 హిం వా. 8-15 అం వా; 8-30 మీనాక్షీ రామానాథన్ 9-30 వాతావరణ సూచన ప్రసార సమాప్తి

మధ్యాహ్నం. 12-30 కార్మికుల కార్యక్రమము; 1-00 రంగవల్లి; 1-30 అం వా: 1-40 చిత్రసీమ; 1-50 తె వా: 2-00 వాతావరణ సూచన చిత్రసీమ, 2-1[illegible] వినోదం; 3-00 [illegible] 4-00 ప్రసార సమాప్తి

సాయంత్రం 5-55 స్థానిక ప్రకటనలు, 6-00 అం. వా: 6-05 ప్రాం వా. 6-15 ఉర్దూ కార్యక్రమం (హైదరాబాద్ కేంద్రం మాత్రమే); 6-25 ముఖ్య ప్రకటనలు: 6-30 గ్రామసీమలు: 7-00 తె వా: 7-15 వెలుగుబాట: 7-30 దేశభక్తిగేయాలు: 7-45 తరుణ భారతి: 8-15 వివిధ దశలలో మహాత్ముని ఆదర్శాలు: 8-25 ఈ మాసపుపాట: 8-30 మీరుకోరిన పాటలు: 9-00 అం. వా: 9-15 రాగం, తానం, పల్లవి: 10 00 విజయవాడ వలె; 10-30 అం. వా: 10-35 వాతావరణ సూచన - ప్రసార సమాప్తి.

కడప

333-3 మీ. (900 కిలో సై.)

సా॥ 5-55 నుండి రాత్రి 10-40 వరకు

శనివారములు మాత్రము

సా॥ 5-55 నుండి రాత్రి 11-10 వరకు

విశాఖపట్నం

322.8 మీ. (930 కిలో సై.)

సా॥5-55 నుండి రాత్రి 10-40 వరకు

హైదరాబాద్ (బి)

283 మీ. (1060 కిలో సై.)

ఉదయం: 6.30 వందేమాతరం; 6-40 ఆం. వా; 6-45 సుగమం సంగీత్: 7-00 వేణువు: 7-30 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 2-00 చిత్రపట్ సే. 2-10 ఉ వా: 2-20 సుగమం సంగీత్, 2.30 బచ్చోంకేలియే: 3-10 ప్రసార సమాప్తి.

రాత్రి 8-00 సద్గం; 8-30 శాస్త్రీయ సంగీత్; 8-45 హిం. వా: 9-00 చిత్రపట్ సే. 9-15 ఉ. వా: 9-30 ఉర్దూ కార్యక్రమము: 10-00 పాశ్చాత్యసంగీతం; 10-30 జనగణమన - ప్రసార సమాప్తి.

మద్రాసు - (బి)

211.3 మీ . (1420 కిలో సై.)

ఉదయం: 6-55 వందేమాతరం,మంగళధ్వని: 7-00 తె. వా: 7-15 అంజలి గీతం: 7-30 చిత్రగానం. 8-00 హిం. వా. 8-15 అం వా. 8-30ఆట విడుపు. 9-15 చిత్తిర అరంగం: 9-30 కలారంగం - (మలయాళం): 10-00హూమాలె-(కన్నడములో): 10-30 సమాప్తి.

(211-3 మీ 1420 కి సై)

మధ్యాహ్నం · 1-00 పాశ్చాత్యసంగీతం: 1-30 అం వా. 1-40 వాద్యగోష్ఠి: 1 50 తె వా. 2 00 [illegible] 3-00 ప్రసార సమాప్తి

211.3 మీ (1420 కిలో సై.)

(సా॥ 5 30 నుండి 6-05 వరకు 60.98 మీటర్ల పై కూడా)

సాయంత్రం 5-30 పాశ్చాత్యసంగీతం. 6.00 అం వా. 6-05 ప్రాంతీయ [illegible] 7-00 తె వా. 7-15 మెల్లిసై. 7-30 గీతమాలిక: 8 00 [illegible]: 8-30 [illegible]: 8-45 హిం. వా. 9.00 అం వా: 9-15 [illegible] నుండి రిలే, 9.30 ఆంధ్ర [illegible] నుండి రిలే: 10-00 పాశ్చాత్య సంగీతం. 10-30 వాతావరణ సూచన జనగణమన సమాప్తి.

నర్సాపురం మున్సిపల్ బడ్జెటు ఆమోదం

నర్సాపురం డిసెంబరు 6

పశ్చిమ గోదావరి జిల్లా నర్సాపురం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం శ్రీ చెరుకూరి లక్ష్మణరావు అధ్యక్షతను ఇటీవల జరిగింది.

1969 70 సంవత్సరం బడ్జెట్ ప్రతిపాదనలు ఆమోదించబడ్డాయి. 2,03.754 రూపాయలు లోటుతో ఈ బడ్జెట్ తయారుచేయబడింది. జనరల్ ఫండ్సు నుండి పాఠశాలలకు ఖర్చు చేయుట వలన పాఠశాలల నిర్వహణకు ప్రభుత్వం నుండి గ్రాంటురానందున ఈ లోటు ఏర్పడింది ఇంతవరకు 3 నెలలనుండి టీచర్లకు జీతాలు లేవు యే నెల కానెల మున్సిపల్ సిబ్బందికి కూడా జీతాలు ఇచ్చుట కష్టమవుతున్నది.

1959-60 సం॥ నుండిప్రభుత్వ ఉత్తర్వు ప్రకారం పాఠశాలల నిర్వహణకు గ్రాంటు ఇచ్చుటకు ప్రభుత్వం అంగీకరించింది అయినప్పటికీ గ్రాంటు ఇచ్చుటలేదు.

వెంటనే ప్రభుత్వం 1 లక్ష రూపాయలైనా గ్రాంటు బాపతుసొమ్ము ఇస్తే తప్ప ఆఫీసు నిర్వహణ కష్టసాధ్యం అని ప్రభుత్వాన్ని ఏకగ్రీవంగా కోరుతూ కౌన్సిల్ తీర్మానించింది.

గత కౌన్సిల్ వారు బస్‌డిపో వద్ద ఆఫీసు బిల్డింగు నిర్మించడానికి తీర్మానించారు.

బస్‌డిపో వద్ద ఆఫీసు నిర్మాణం చేయడం సరైనదికాదని,రణగొణధ్వనులమధ్య ఆఫీసు పనులు జరగవని పట్టణ మధ్యభాగంలో మున్సిపల్ ఆఫీసు వుండాలని ప్రజలు కోరుతున్నారు.

ఈ విషయమై కోర్టులో దావా కూడా వేసినందున బస్ డిపోవద్ద ఆఫీసు నిర్మాణం ఆపుజేయబడింది

ప్రజాభిప్రాయం ప్రకారం పట్టణమధ్యలో ఆఫీసు నిర్మాణం చేయాలనే అంశాన్ని కొంతవరకు చర్చించి తుదినిర్ణయం చేయకుండా వాయిదా వేశారు.

మున్సిపల్ ఆదాయాన్ని పెంచుటకు సుమారు 18 వేల రూపాయలు వచ్చే విధముగా వర్తక, వ్యాపారాలపై పన్నుల ప్రతిపాదనను కౌన్సిల్ ఆమోదించింది.

పెద్దాపురం పంచాయితీ సమితి సర్వసభ్య సమావేశం

పెద్దాపురం, డిసెంబరు 5

పెద్దాపురం పంచాయితీ సమితి సర్వసభ్య సమావేశం నవంబరు 28వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు సమితి కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశానికి సమితి అధ్యక్షులు శ్రీ పంతం రాజారావు అధ్యక్షత వహించారు.

సమితి 1968 69 సంవత్సర సవరణ బడ్జెట 1969-70 సంవత్సర అంచనా బడ్జెట్ ఏకగ్రీవంగా ఆమోదించబడింది.

1969—70 వ సంవత్సరానికి ఆదాయం రు. 14 80,120 లు ఖర్చు రు. 13,65 180 లకు అంచనా చేయబడిన బడ్జెట్ వివిధ కార్యాలయాలక్రింద చూపబడిన ఆదాయ, ఖర్చుల వివరాలతో ఆమోదించబడినది.

దక్షిణ మధ్య రైల్వే టీచర్ల సమావేశం

బిట్రగుంట, డిసెంబరు 6

దక్షిణ మధ్య రైల్వే ఉపాధ్యాయ మండలి సర్వసభ్య సమావేశము బిట్రగుంటలో ఇటీవల జరిగినది.

ఈ క్రిందివారు మండలి కార్యనిర్వాహక సభ్యులుగా ఏకగ్రీవముగా ఎన్నుకోబడ్డారు.

అధ్యక్షులు శ్రీ మతి జి. సుభాషిణి. ప్రైమరిస్కూలు టీచరు. బిట్రగుంట.

ఉపాధ్యక్షులు శ్రీ మతి లిల్లీ మార్గరెట్. ఇంగ్లీషుమీడియం మిడిల్ స్కూలు-టీచరు, బిట్రగుంట,

కార్యదర్శి శ్రీ తుమ్మల పూర్ణచంద్రరావు డి ఓ. యల్ హైస్కూలు టీచరు. బిట్రగుంట.

ఉపకార్యదర్శి శ్రీ బి శ్రీనివాసమూర్తి, ప్రైమరీస్కూలు టీచరు. బిట్రగుంట

కోశాధికారి శ్రీ షేం పిచ్చయ్య ప్రైమరీ స్కూలు టీచరు,బిట్రగుంట.

IMPORTANT DOCUMENT OF CURRENT INTEREST

On the Events in Czechoslovakia

(Facts, Documents, Press Reports and Eye-witness Accounts)

Illustrated pp. 215 Rs 0-50

CONTENTS :

1. From the Editor
2. Attempts to Discredit the Communist Party of Czechoslovakia and Subvert the Constitutionally Established State and Social Institutions
3. Revision of the Basic Marxist-Leninist Principles Ideological Preparation to Counter-Revolution
4. The Slogan of Freedom of Speech in the Hands of the Counter Revolution
5. Seizure of Power Aim of Counter Revolution Attack on Socialist Foreign Policy.
6. The Counter - Revolution in Czechoslovakia is an offspring of World Imperialism
7. Counter-Revolutionary Underground Comes Out in to the Open
8. The People's will not be Hood-winked.
9. Conclusion

This book will be a valuable guide for an understanding of the recent developments in Czechoslovakia

Also Available :

Defence Of Socialism : Supreme Internationalist Duty

pp. 36. Rs. 0-20

Postage Extra Order from

VISALAANDHRA PUBLISHING HOUSE,
Eluru Road Centre VIJAYAWADA-2.

VISALAANDHRA BOOK HOUSE,
Sultan Bazar, HYDERABAD

ADMARK

మామూలు జీవితానికి, నిత్యం చేసే కృషికి, ఎలాంటి అంతరాయం లేకుండా తన స్వంత ఇంటివద్దనే టి బి రోగిని బాగుచేయుటకు నేడు మంచి శక్తివంతమైన మందులున్నాయి. అవి 1. ఐసోనియాజిడ్, 2. స్ట్రెప్టోమైసిన్, 3. థీసిటజోన్, 4. పాస్ మామూలుగా రెండు మందులు ఇవ్వబడతాయి. ఇందులో ఐసోనియాజిడ్ తప్పక ఉండాలి రోగ లక్షణాలు నిర్ధారించే సమయంలో వ్యాధి యే మేరకు ఉన్నదో ఈ చికిత్సవల్ల రోగి స్థితి ఎలా ఉన్నదో డాక్టరు పర్యవేక్షణమీద ఆధారపడి యీ మందులు నిత్యమూ తగిన మోతాదులలో కనీసం 12 నెలలపాటు అంతరాయం లేకుండా - కొన్ని సందర్భాలలో ఎక్కువ కాలం కూడా ఈ మందులు తీసుకోవడం చాలా అవసరం.



టి. బి సీల్స్ అమ్మకం ఇపుడు జరుగుతూన్నది. 1969 జనవరి 26 తో ఈ అమ్మకం ముగుస్తుంది టి బి సీల్స్ కొని గెలుచేయుటకు మరచిపోకండి ఇవి హాస్పిటల్స్, బ్యాంకులు [illegible] రియం, క్లినిక్ ప్రభుత్వ ఆఫీసు మొదలగు చోట్ల దొరుకును ఒక టి బి సీలు ఖరీదు 10 పైసలు మాత్రమే

ప్రచారకులు : విశాలాంధ్ర

విశాలాంధ్ర

1968, డిశంబరు 7 శనివారం

ఇండో-బ్రిటిష్ సంబంధాలు

బ్రతికిచెడ్డ సంసారం బ్రిటిష్‌వాళ్ళది. చెడి బ్రతకదలచుకున్న సంసారం మనది.

రవి అస్తమించని సామ్రాజ్యానికి అధిపతు లొకనాడు, ఖండఖండాంతరాలకు తమ సేనా వాహినులను తరలించి ఎదురులేని పెత్తనం సాగించిన సామ్రాజ్యాధినేతలు. 1970 తర్వాత హిందూ మహా సముద్ర ప్రాంతంనుంచి తమ నౌకా, సైనిక స్థావరాలను పోషించగల శక్తి గూడా క్షీణించి, ఉపసంహరించుకునేందుకు సిద్ధమయ్యారు నేడు.

ఒకనాడు యావత్ ప్రపంచానికి పారిశ్రామిక కర్మాగారంగా పేరుపొంది ఈనాడు తమ పౌను విలువనుగూడా పరిరక్షించుకోలేని బలహీనతకు లోనయ్యారు.

బ్రిటన్‌కు సంబంధించినంతవరకు ప్రస్తుత స్థితిగతులివి.

ఇక మన దేశం సంగతి స్వాతంత్ర్యం పొంది రెండు దశాబ్దాలు గడిచింది. మూడు ప్రణాళికలుముగించుకుని మూడేళ్లు జరిగినా, నాల్గవప్రణాళికకు దారీ తెన్నూ దొరక్క చీకట్లో తడుముళ్ళాడుతున్నారు మన ప్రభుత్వాధినేతలు.

ఈ రెండు దేశాల మధ్య ఉన్నతస్థాయి చర్చలు జరిగి ఒక ఒడంబడికపై సంతకాలు జరిగినట్లు వార్తలు విన్నాం.

బ్రిటిష్ విదేశాంగ మంత్రి మైకేల్ స్టూవర్టు ఢిల్లీలో వారంరోజు లుండి భారతప్రభుత్వ ప్రతినిధులతో చర్చలుజరిపారు. అనేక సమస్యలపై అభిప్రాయాలు వ్యక్తం చేసుకున్నట్లు తెలియవచ్చింది.

ఇలాంటి ఉన్నతస్థాయి చర్చల పర్యవసానంగా ఎంతో కొంత ఉపయోగం వుండకపోతుందా అని చాలామంది ఆశించి వుండవచ్చు. తీరా చూస్తే కొండను త్రవ్వి ఎలుకను బట్టిన సామెతయింది.

1968-69 లో ఇండియాకు మొత్తం రు 63 కోట్లరూపాయల మేరకు ఋణ సహాయం చేయగలమని బ్రిటన్ లోగడ చేసిన వాగ్దానంలో మిగిలి వున్న రు. 36 కోట్లకు సంబంధించిన ఒప్పందం జరిగిందని వార్త. ఇది పెద్ద వార్తాగాదు. విశేషమూ గాదు.

చర్చల సరళి చూస్తే మాత్రం బావా బావమరదుల సరసంగా కనిపిస్తుంది. అతి నాజ్ఞూకుగా, వొయ్యారంగా నడిచిస్తుంది. మన దేశం యొక్క హూందాకు తగిన రీతిగా మన ప్రభుత్వ ప్రతినిధులు వ్యవహరించినట్లు కనిపించదు.

మన దేశాన్ని తమ వలసగా శతాబ్దాల పర్యంతం అణిచిపెట్టి చేసిన పాత పాపాల జోలికి పోనవసరంలేదు. ఇటీవల పాకిస్థాన్ దాడి సందర్భంలో బ్రిటన్ వహించిన పాత్ర ఆత్మగౌరవం గల ఏ భారతీయుడు మరచిపోజాలడు.

రొడీషియాలో ఇయాన్‌స్మిత్ జాత్యహంకారంతో సాగిస్తున్న దారుణ దమనకాండ, దాని వెనుక పరోక్షంగా బ్రిటిష ప్రభుత్వాధినేతలు యిస్తున్న మద్దతు మన కళ్లారా చూస్తూనే వున్నాం.

బ్రిటన్‌లో భారతీయుల ప్రవేశంపై విధించిన ఆంక్షలుగాని, ఆ దేశంలో ఈనక్ పావెల్ వంటి కరుడు గట్టిన అభివృద్ధి నిరోధకులు చేస్తున్న జాతి విద్వేష పూరిత ప్రచారంగాని మన దృష్టినుండి మరుగుపడరాని విషయాలు.

బ్రిటిష ప్రభుత్వ ప్రతినిధులతో మనం జరిపే ఏ ఉన్నత స్థాయి చర్చల్లోనైనా ఈ సమస్యలపై నిర్మొహమాటంగానూ, నిర్ద్వంద్వంగానూ వ్యవహరించవలసి వుంటుంది. ఇది మాత్రం జరిగినట్లు కనిపించదు.

బ్రిటిష్ సామ్రాజ్య అధినేతలకు ఒక ప్రతీతి వుండనేవుంది. చాణుక్యుని చంపిపుట్టిన రాజనీతిజ్ఞులని. గుర్రం కడుపులో గుట్టు-మనిషి కడుపులో మర్మం తెలుసుకోవటం కష్టమన్నారు పెద్దలు. ఈ కళలో ఆరితేరిన దిట్టలు వారు.

మన వాణిజ్యమంత్రి దినేష్‌సింగ్‌తో జరిపిన సంభాషణల్లో రెండు దేశాల మధ్య వాణిజ్యం పడిపోవటం పట్ల ఆందోళన వ్యక్తంచేసి, వ్యాపార అభివృద్ధికి వాంఛను వెలిబుచ్చారు.

కాని, బ్రిటిష్ ప్రభుత్వం ఇటీవల దిగుమతులపై విధించిన ఆంక్షలు, దిగుమతి డిపాజిట్ పథకంవల్ల భారతదేశపు వస్త్రాల ఎగుమతికి ఏర్పడిన అవరోధాలను గురించీ, ఏ దేశం విధించని దిగుమతి సుంకం మన చేనేత వస్త్రాలపై విధించటంవల్ల కలిగిన వ్యాపారమాంద్యం గురించీ భారతప్రతినిధి తెలియజేస్తే బ్రిటన్‌కు ఎగుమతులు చేసే దేశాలమధ్య వివక్షత చూపటం సాధ్యంకాదని స్టూవర్టు సమాధానం చెప్పినట్లు తెలుస్తోంది.

రొడీషియా సమస్య పరిష్కారానికి అవసరమైతే బల ప్రయోగం చేయాలనీ, జాత్యహంకార పరిపాలనను తొలగించవలసిన అవసరం వుందని కేంద్ర మంత్రి శ్రీ భగత్ చెప్పితే ఆంక్షలను కొనసాగించాలనదే తమ అభిమతంగా చెప్పి సమస్యను తేల్చివేశాడు బ్రిటిష్ ప్రతినిధి.

కాశ్మీర్ విషయంలో తమకు జోక్యం పెట్టుకునే హక్కుగాని, బాధ్యతగాని ఉభయ దేశాలూ కోరితేతప్ప లేదన్నాడు మైకేల్ స్టూవర్డు వృద్ధ నారీ ప్రతివ్రతః అన్నట్లుంది. చేయగలిగిందంతా చేసిచూచారు ఇప్పటికీ పరోక్షంగా చేస్తూనేవున్నారు. చేసిన దానికి ఫలితమూ దక్కలేదు. ముందు చేయుగల ఓపికా తగ్గింది. పైకిమాత్రం శ్రీరంగనీతులు చెబుతున్నారు.

మరొక ముఖ్య విషయం ఏమంటే దూర ప్రాచ్యంలో బ్రిటిష్ సైనిక బలగాల ఉపసంహరణవల్ల ఏర్పడిన ఖాళీ పూర్తి చేసే విషయం చర్చకు వచ్చింది. ఈ ఖాళీలో మరే అగ్ర రాజ్య ప్రవేశంజరగరాదనీ, ఆ ప్రాంతీయ దేశాలే ఆఖాళీ పూర్తిచేయాలనీ అంగీకరించినట్లు తెలుస్తోంది. ఈ మధ్య కొంతకాలంగా దూర ప్రాచ్యంలో చావుదెబ్బలు తింటున్న సామ్రాజ్యవాదులు, కమ్యూనిజం వ్యాప్తి నిరోధించాలనే ముసుగులో తమ తరఫున పోలీసు పనిచేయించేందుకు మన దేశాన్ని వినియోగపెట్టాలని ప్రయత్నిస్తున్నారు. ఈ ప్రయత్నంలో పావికగా మన దేశం పడకుండా జాగ్రత్త వహించటం మనకూ మంచిది. ప్రపంచ శాంతికి మంచిది.

దొంగవాడి చెయ్యి దాచిపెట్టినా అది అమావాస్యనాడైనా కదిలి తీరుతుంది. సామ్రాజ్యవాదులు ప్రపంచ పరిస్థితుల్లోవచ్చిన పరిణామాల వల్ల పైకి ఎంత మారినట్లు కనిపించినా, ఆ భ్రమల్లో పడటం అంత శ్రేయస్కరం కాదు. మా ఇంట్లో భోంచేసి మా యింట్లో చేయి కడుగుదామనేవాళ్లు సామ్రాజ్యవాదులు. ఇది గమనంలోవుంచుకునే వ్యవహరించవలసివుంటుంది

సకలార్థ ప్రాజెక్టుగా పోచంపాడు: ప్రైవేట్ చక్కెర మిల్లుల జాతీయం

వెంటనే చేపట్టాలని ప్రదేశ్ రైతుసంఘం జనరల్ కౌన్సిల్ డిమాండ్

సకలార్థ ప్రాజెక్టుగా పోచంపాడు నిర్మించాలని, అప్పుడే ఆ ప్రాజెక్టు నిర్మాణ ప్రయోజనం సిద్ధించి 25 లక్షల ఎకరాలు సాగులోనికి వస్తాయనీ, అలాగే చక్కెర పరిశ్రమలో ఏర్పడిన ప్రతిష్టంభన తొలగించుటకు ప్రైవేట్ చక్కెరమిల్లులను జాతీయంచేయాలని, ఇటీవల హైద్రాబాదులో సమావేశమైన ప్రదేశ్ రైతుసంఘ జనరల్ కౌన్సిల్ ప్రభుత్వాన్ని కోరింది. తీర్మానాల పూర్తిపాఠం యిస్తున్నాము. సం॥

గత హైద్రాబాద్ ప్రభుత్వ సూచనల ననుసరించి పోచంపాడు ప్రాజక్టు నిర్మాణానికి పూనుకోవాలి.

గత హైద్రాబాద్ ప్రభుత్వంలో పోచంపాడు ప్రాజక్టు సకలార్థ ప్రాజక్టుగా తయారు చేయబడింది. సర్వే చేయబడి అంచనాలు కూడ తయారుచేయబడినాయి. మొదట తయారుచేయబడిన అంచనాల ప్రకారం, ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాదు, ఖమ్మం, నల్లగొండ, వరంగల్ జిల్లాలలో వ్యవసాయాభివృద్ధికి ఉపయోగకరంగా వుండేది. మొదటి పంచవర్ష ప్రణాళికా కాలంలోనే యీ ప్రాజెక్టుకు అత్యంత ప్రాధాన్యత యిచ్చి వుండవలసింది. ఆంధ్ర ప్రదేశ్ అవతరణానంతరము ఈ ప్రాజెక్టు నిర్మాణ సమస్య పూర్తిగా వెనుకకు పోయింది. మూడవ పంచవర్ష ప్రణాళికా కాలంలో యీ ప్రాజెక్టును కుదించి మధ్యతరగతి ప్రాజెక్టుగా పథకం ఆమోదింపబడింది. దీని ప్రకారం కేవలం ఆదిలాబాద్, కరీంనగర్ ప్రాంతాలకు మాత్రమే వుపయోగ పడుతుంది. అంటే 24, 25 లక్షల ఎకరాలుసాగుకావలసిన ప్రాజెక్టును మార్చి 5, 6 లక్షల ఎకరాలకు నీటి వసతును కల్పించే ప్రాజెక్టుగా తయారైంది. ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తిచేయుటకు మూడవ ప్రణాళికలో నామ మాత్రంగా మాత్రమే ఖర్చుచేయబడింది.

ఆర్థిక వనరులు లేవనీ, వెనుక బడ్డ యీ ప్రాంతపు ప్రయోజనాలను రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేసినాయి. ఈ కారణం కూడ సరిగాదని ఆంధ్రరాష్ట్ర రైతు సంఘం అభిప్రాయపడుచున్నది. తెలంగాణా ప్రత్యేకనిధులతో అవసరమైన డబ్బును యీ ప్రాజెక్టును వాడి ప్రాజెక్టుపని రాష్ట్ర ప్రభుత్వం పూర్తిచేసివుండాలిసింది.

పోచంపాడు ప్రాజెక్టు మొదట తయారు చేసిన స్కీమును అమలుపరచి వున్నట్లయితే రాష్ట్రంలో ముఖ్యంగా తెలంగాణాలో కరువు కాటకాలకు అవకాశం లేకుండా పోయేది నిరుద్యోగసమస్య ఉధృతంగా ఉండేదికాదు.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలవల్ల తెలంగాణా ప్రయోజనాలు దెబ్బతిన్నాయి. యీ ప్రాంతంలో శాశ్వత కరువు నివారణకు కూడా అవకాశాలు లేకుండా పోయినాయి.

అందువల్ల రాష్ట్ర ప్రభుత్వం యీ ప్రాజెక్టును అదిలో తయారుచేసిన విధంగా బహుళార్థ ప్రయోజనకర ప్రాజెక్టుగా మార్చవలెనని ఆంధ్ర రాష్ట్ర రైతు సంఘం డిమాండు చేస్తున్నది.

ప్రైవేట్ చక్కెర మిల్లుల జాతీయం

ఆంధ్రప్రదేశ్ లో పంచదార మిల్లులకు సరఫరాకాబడేచెరకునకు టన్ను1కి రు.125/- నిర్ణయించవలసినదిగాచెరకు ఉత్పత్తిదారులు ఏకగ్రీవంగా కోరినప్పటికీ, గత సంవత్సరం స్వేచ్ఛా మార్కెట్టులో పంచదార విపరీత ధరలకు అమ్ముకొని గడించిన కోట్ల రూపాయల లాభాల దృష్ట్యాను, యీసంవత్సరం ఇప్పటి వరకు స్వేచ్ఛా మార్కెటులో పంచదారకు పలుకుతున్నా ధర దృష్ట్యాను టన్ను 1కి రు. 125/- చెల్లించగల స్తోమతు పంచదార మిల్లులకు ఉన్నప్పటికీ, ఆంధ్రప్రదేశ్ లో ప్రయివేటు రంగంలో చక్కెర మిల్లుల యజమానులు టన్ను 1కి రు. 80/- కంటె ఎక్కువ చెల్లించలేమని మొండివాదనపెట్టి పంచదార పరిశ్రమలో ప్రతిష్టంభన కల్పించారు.

ఈ పరిస్థితులలో, చెరకు ఉత్పత్తిదారులయిన రైతాంగం, గత్యంతరంలేక, పరిశ్రమలో ఏర్పడిన ప్రతిష్టంభన పరిష్కరించుటకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేసిన ప్రతిపాదన టన్ను 1 కి రు. 100/- అంగీకరించింది. ఈ ప్రతిపాదనను ప్రభుత్వ రంగంలోని, నిజాంషుగర్ ఫ్యాక్టరీ, సహకార రంగంలోని 8 చక్కెర ఫ్యాక్టరీలు అమోదించి, పని ప్రారంభించినవి. ఆలస్యంగానైనా ప్రయివేటు రంగంలోని 2 చక్కెర మిల్లులవారు ప్రభుత్వ నిర్ణయాన్ని అమలు జరుపుటకు అంగీకరించారు.

కాని. ప్రయివేటు రంగంలో బలీయమైన సాధనాన్ని ఆక్రమించుకొన్న ఉయ్యూరు, తణుకు ఆంధ్ర సుగర్స్, మొదలయిన వారు 8 మంది ప్రయివేటు మిల్లుల వారు మాత్రం యీ నాటికి టన్నుకు 100 లు రేటుచెల్లించుటకు నిరాకరించి ప్రతిష్టంభన కొనసాగిస్తున్నారు.

చెరకుఅడే సీజన్‌ప్రారంభమై 3 వారములు గడచిపోయింది రోజు 1కి సుమారు 16,500 టన్నులుచెరకును అడగలస్తోమతుగల 8 మంది ప్రయివేటు మిల్లులవారు తమ మిల్లులను మూసి వుంచినందువల్ల ఆంధ్ర ప్రదేశ్‌లో ఇప్పటికే 3½ లక్షల క్వింటాళ్ళు పంచదార వుత్పత్తినష్టపోయింది. రాష్ట్ర, కేంద్రప్రభుత్వములను ఎక్సైజుసుంకం. అమ్మకం పన్నుల రూపంలో రావలసిన అదాయం సుమారు 1½ కోట్ల రూపాయలు నష్టము వాటిల్లినది.

మిల్లు యజమానుల మొండి వైఖరి

చెరకునకు గత సంవత్సరం వలెనే ఈ సంవత్సరంకూడా గిట్టుబాటు ధర లభించగలదనే ఆశతో అధికమైన పెటుబడి పెట్టి శ్రమించి. చేతి కందిన పంట సొమ్ము చేసుకోవలసిన తరుణంలో, ప్రయివేటు మిల్లులవారు తమ మిల్లులను మూసివేసి, కల్పించిన ప్రతిష్టంభనవల్ల చెరకు రైతాంగం తీవ్రమైన అఘాతంగం పొందుట మాత్రమేగాక, దివాళాతీసి, తీవ్రమైన నష్టములకు గురికావలసిన పరిస్థితి ఏర్పడింది.

పండి పక్వమునకు వచ్చిన చెరకు చెడిపోతున్నది. యీ పరిస్థితులు ఇలాగే కొనసాగినట్లయితే చాలా చెరకు పైరు సకాలంలో అడకుండా, నిలచిపోయి, రైతాంగం తీవ్రంగా నష్టపోవుటయేగాక, యీ నాడు దేశమునకు ఎంతో అవసరం వున్న పంచదార ఉత్పత్తి కూడా దెబ్బతినగల ప్రమాదం ఏర్పడింది.

ఈ సంవత్సరం చెరకు విస్తీర్ణం పెరిగిన దృష్ట్యా, ప్రయివేటు మిల్లు యజమానులు ప్రతిష్టంభన కల్పించి రైతాంగాన్ని లొంగదీసి తమ మిల్లులకు కావలసిన చెరకును చౌకగా పొంది, అధిక లాభాలు ఆర్జించవలయుననే దుష్ట చింతనతప్ప, టన్నుకు రు 100 ధర చెల్లించినఎడల తమకు గిట్టింపు కావనేమూ పెట్టే లెక్కలలోగాని చేసేవాదనలో గాని, ఏ మాత్రం నిజంలేదని. వాస్తవానికి స్వేచ్ఛా మార్కెటులో పంచదారకున్న ధర దృష్ట్యాను దేశంలో వర్తమానసంవత్సరంలో కూడా కొనసాగే పంచదార ఉత్పత్తులకొరత దృష్ట్యాను అంతకంటె ఎక్కువధర చెల్లించగల స్తోమతు పంచదార పరిశ్రమకు వుందని ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం అభిప్రాయపడు తోంది.

ప్రయివేటు పంచదార మిల్లు యజ

(మిగతా 3 వ పేజీలో)

పుల్లల చెరువు గ్రామాధికారికి రు. 100 జరిమానా

అక్రమ పద్ధతులలో జప్తు చేసినందుకు

మార్కాపురం, డిసెంబరు 6

మార్కాపురం తాలూకా పుల్లల చెరువు గ్రామ మునసబు శ్రీ కొర్లకుంట సత్యనారాయణకు మార్కాపురం జిల్లా మేజిస్ట్రేటు సెషన్ 504 క్రింద దుర్భాషలాడినందుకు రు.50/- ల్యాండు రివెన్యూ రికవరీ యాక్టు (1864) సెక్షన్ 21 క్రింద అక్రమ జప్తు చేసినందుకు రు. 50/- లు జరిమానా విధించారు.

గజపల్లి వెంకటనారాయణ అనే రైతు గ్రామ మునసబు శ్రీ కొర్లకుంట సత్యనారాయణను తను చెల్లించవలసిన భూమిశిస్తు తీసుకొని సక్రమమైన రశీదు ఇవ్వమంటే రశీదు ఇచ్చుటకు నిరాకరించి ఆ రైతును దుర్భాషలాడాడు. రైతు యింటివద్ద లేని సమయములో అతని యింటిలోవున్న కందుల బస్తాను తీసుకెళ్ళి జప్తుచేశాడు.

ఇది అక్రమమని ఆ రైతు పై సెక్షన్ల క్రింద మార్కాపురం జిల్లా మునసబు మేజిస్ట్రేటు కోర్టులో కేసుపెట్టాడు. మునసబు మేజిస్ట్రేటు విచారించి పై విధంగా జరిమానా విధించుచు తీర్పు చెప్పాడు. రైతు తరపున జి. హనుమంతరావు. గ్రామ మునసబు తరపున వి. వి. సుబ్బారావు అడ్వకేట్లు వాదించారు.

సంగారెడ్డి భూమి తనఖా బ్యాంకుడబ్బు దుర్వినియోగం

సంగారెడ్డి డిసెంబరు 5

మెదక్‌జిల్లా సంగారెడ్డి తాలూకా యందు చాలాకాలంగా కాంగ్రెసు ముఠా వారి పరిపాలనలో నున్న కోఆపరేటివ్ భూమి తనఖా బ్యాంకునందు పైరవీకార్లు (కోర్టుపక్షులు) అధికార్లు లాలూచీపడి లంచాలకు యెగబడి బ్యాంకుధనం దుర్వ్యయం చేస్తున్నారు.

యీ సంవత్సరపు డైరక్టర్ల యెన్నికలో. 1 కె.నారాయణరెడ్డి 2. వారణాసి నర్సింహులు గారలు కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థులు యెన్నిక అయి బ్యాంకు పరిపాలన సక్రమంగా జరుగవలెననే ప్రయత్నంతో బ్యాంకు అధ్యక్షుల మరి యితర డైరెక్టర్ల ఆమోద సహకారము సాధించి గత నెల 24 నుండి 28 తేదీలవరకు కోఆపరేటివ్ దెవలప్‌మెంటు ఆఫీసరుని వెంబడించి బ్యాంకు అధ్యక్ష ఉపాధ్యక్షులను మరియు డైరెక్టర్లు తాలూకుయందలి కొన్ని గ్రామాలు పర్యటించి వెలుగులోనికి రహస్యాలు తెచ్చారు.

1968 సంవత్సరంలో అప్పులు మంజూరు చేయబడి బ్యాంకు సూపర్ వైజర్లు మరియు సి. యస్. ఆర్ రిపోర్టులు ప్రకారం రైతులు బావులు త్రవ్వినట్లుగాభావించి పాత పద్ధతిలోనే రైతులకు రుణం యిచ్చి వేయబడినందున వాటి పూర్వాపరాలు దర్యాప్తు చేయుటకై సంగారెడ్డి తాలూకాయందు ఉదాహరణకుగాను 11 గ్రామాలయందలి అప్పుదార్లను 78 మంది రైతులను కల్సుకొని అధికార్ల రిపోర్టుల ప్రకారంగా వుండవలసిన బావులను చూపింపమని కోరగానే ఒక్కరుగూడా యీ బ్యాంకులో అప్పు తీసుకుని త్రవ్వించబడిన బావిని చూపలేదు.

కొందరు గజం రెండు గజాలలోతు మట్టి గుంటలుమాత్రం చూపించారు.

అసలే బావుల ఎత్తాలేనివి యెక్కువ.

ఇందు అయిదార్గురు మాత్రం బావులు పూర్తిచేసేటట్లు కనుపిస్తున్నారు. విచారించగా తెలియవచ్చిన సత్యం పైరవీకార్లూ. (కోర్టుపక్షులు)అధికార్లూ లాలూచీపడి రైతుల నుండి అప్పు మొత్తంలో నూటికి యిరవై నుండి ముప్పై రూపాయలదాకా లంచాలుమేసి బావులు త్రవ్వినట్లుగా దొంగరిపోర్టులు వ్రాసి అప్పులు యిప్పించినట్లుగా తెల్పినది అన్నారు డైరెక్టర్ కె. నారాయణరెడ్డి

అధికాహారోత్పత్తి లక్ష్యంగా మన రాష్ట్ర ప్రభుత్వం రైతులకు బావుల త్రవ్వకానికై యిస్తున్నామని చెప్పుకొనే ఆత్మస్తుతి యందలి డంభాచారం ఇలాటి వాస్తవాలతో నిండి యున్నందుకు లంచగొండి ఉద్యోగుల కాణాచి ఆంధ్ర ప్రభుత్వము అనుటలో సందేహ మక్కరలేదు.

మున్సిపల్ పనివారిచే కోర్కెలవారం పాటింపు

నర్సాపురంలో

నర్సాపురం, డిశంబరు 6

పశ్చిమగోదావరిజిల్లా నర్సాపురం మునిసిపల్ పనివారు డిశంబరు 1 వ తేదీనుండి మున్సిపల్ ఆఫీసువద్ద ప్రతిరోజు నినాదాలు చేస్తూ ప్రదర్శనలు జరుపుతున్నారు.

సిబ్బందిని పెంచాలనీ, వర్కర్సుకి కాలనీ నిర్మించాలనీ, కనీస వేతనకమిటీ రిపోర్టును ప్రభుత్వంప్రకటించాలని, కరువు భత్యం జీతంలో కలపాలని మొదలయిన నినాదాలతో ఆఫీసువద్ద ప్రతిరోజూ ప్రదర్శన చేస్తున్నారు.

రాష్ట్ర ఫెడరేషన్ పిలుపు ననుసరించి జరుగుచున్న ఈ ప్రదర్శనలు డిసెంబరు 7 వ తేదీవరకు జరుగుతాయి.

సోషల్ మ్యూజిక్ అకాడమీ స్థాపన

కాళహస్తిలో

కాళహస్తి. డిసెంబరు 6

కాళహస్తిలోని బహదూరుపేటలో సోషల్ మ్యూజిక్ అకాడమీ అనే సంస్థను కొందరు స్థాపించుకున్నారు.

ఈ సంస్థకు శ్రీ టి యస్. బాబూరావు అధ్యక్షులుగానూ, శ్రీ టి సి. కన్నన్ ఉపాధ్యక్షులుగానూ, శ్రీ సి. బుజ్జి ప్రధాన కార్యదర్శిగానూ శ్రీ టి. నాగరాజు వి. కృష్ణా సహాయ కార్యదర్శులుగానూ శ్రీ సి. పెద్ద బుజ్జి కోశాధికారిగాను, శ్రీ యం. మురగేశం అర్గనైజరుగానూ ఎన్నికైనారు.

విజయవాడ మోటారు వర్కర్స్‌యూనియన్ సమావేశం

విజయవాడ, డిసెంబరు 6

విజయవాడ మోటారు వర్కర్స్ యూనియన్ కార్యనిర్వాహకవర్గ అత్యవసర సమావేశం డిసెంబరు 3 వ తేదీన జరిగింది. శ్రీ వి. ఆర్. రాజు అధ్యక్షత వహించారు.

శ్రీ వి ఆర్ రాజు అధ్యక్షులుగా, శ్రీ బండారు రాఘవులు ఉపాధ్యక్షులుగా, శ్రీ జక్కా కృష్ణమూర్తి ప్రధాన కార్యదర్శిగా, శ్రీ ఆర్. పైడిరాజు సంయుక్త కార్యదర్శిగా, శ్రీ యాదగిరి కనకాంబరంరావు కోశాధికారిగా శ్రీ కరణము తంగవేలు ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఎన్నికైనారు.

చాలా కాలంగా పెండింగులోవున్న మోటారు కార్మికులకు చెందిన కేసులను త్వరిత గతిని పరిష్కరించాలని లేబర్ అధికారులను ఈ సమావేశం కోరింది.

రాజమండ్రిలో మ్యూజియం వారోత్సవం

రాజమండ్రి డిశంబరు 6

ఆంధ్ర కేసరి యువజన సమితివారి అధ్వర్యాన మ్యూజియం వారోత్సవ సందర్భంలో విక్రమ హాలులో శ్రీ ఎం ఎస్ చారి అధ్యక్షతను సభ జరిగింది.

ఆన సంబంధశాఖా మంత్రి శ్రీ కొండా లక్ష్మణబాపూజీ కళాప్రదర్శనను ప్రారంభించారు.

సామాన్య ప్రజలపై పన్నుల పెంపకం

ఖమ్మం మునిసిపాలిటీలో

ఖమ్మం, డిశంబరు 6

ఖమ్మం మునిసిపాలిటీలో కిళ్ళీ బడ్డీలు-టీ షాపులు మంగలి షాపులపై పన్నులు విపరీతంగా పెంచడం జరిగింది. సాధారణ ప్రజలు పన్నులు కట్టుకోలేక గగ్గోలుపడి పోతున్నారు. గత పది సంవత్సరాలతో పోల్చుకుంటే ఈ పన్నుల పెంపకం పదిరెట్లు పెరిగింది పైగా మరల పన్నులు పెంచడం జరిగింది.

ఈపాటికే పెరిగివున్న పన్నులు చాలవన్నట్లు ఇటీవల క్రొత్తగా అధికారం తీసుకున్న మున్సిపల్ కార్యదర్శి తిరిగి విపరీతంగా పన్నులు పెంచుతూ నోటీసులు జారీచేశారు. ఈ పెంచబడిన పన్నులు కూడా గత ఏప్రిల్‌నుండి చెల్లించవలయుననీ, అదికూడా ఏడు రోజులలో చెల్లించని యెడల బడ్డీలను వేలంవేసి వసూలు చేసుకుంటామని ప్రకటించారు.

మున్సిపల్ అధీనంలోని స్థలములలో రోడ్ల మార్జిన్లలో బడ్డీలు - చిన్న టీషాపులు మంగలి షాపులు పెట్టుకొని జీవిస్తున్నవారికి ఈ వుత్తర్వు అశనిపాతం లాగా ఉంది.

లోగా హెచ్చించిన పన్నులు చెల్లించలేక అనేక మంది - తమ బడ్డీలను అమ్ముకొని. రిక్షా కూలీలుగా జీవిస్తున్నారు.

దీనికితోడు మరల పన్నులు పెంచడంతో మూలిగే నక్కపై తాడిపండు పడ్డట్టయింది.

దీనికితోడు ప్రభాత్ టాకీసు పెద్దగేటు వెడల్పు చేయాలనే నెపంతో కొన్ని కిళ్ళీ బడ్డీలను తొలగించారు. ఈ కిళ్ళీ బడ్డీల తొలగింపుకు వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీ తరఫున రాయబారం వెళ్ళి తొలగింపు ఆపుచేయమని విజ్ఞప్తి చేసినా ప్రయోజనం లేకపోయింది.

తుదకు ఆ కిళ్ళీబడ్డీ నిర్వాహకులు కోర్టుల కెళ్ళి స్టే ఆర్డరు తేవలసి వచ్చింది. జీవితాలే గడవక బాధపడే సమయంలో కోర్టులకో "స్టే"లకు సామాన్యులు పైకం వెచ్చించలేని స్థితిలో వున్నారు.

ప్లానులకు వ్యతిరేకంగా బజారులలో బిల్డింగులు నిర్మించిన పెద్ద ధనవంతులయెడల ఏలాంటి చర్య తీసుకోని మున్సిపల్ కార్యదర్శి సామాన్య ప్రజలయెడల మాత్రం దురుసుగా ప్రవర్తిస్తున్నాడు

తీవ ప్రజలకు నాయకులుగా చెప్పుకొనే మార్క్సిస్టులు ఈ మున్సిపాలిటీలో మెజారిటీగా వున్నారు. పైగా మార్క్సిస్టు నాయకుడు శ్రీ చిర్రావూరి లక్ష్మీనరసయ్య ఛైర్మన్‌గా వున్నారు.

ఈ దారుణాల ఎడల మార్క్సిస్టులు ఏ వైఖరి అవలంబిస్తారో అని సామాన్య జనం ఎదురుచూస్తున్నారు.

లేఖలు

అనంతపురం జిల్లాపరిషత్‌లో తెలుగు పండితుల కన్యాయం

అర్యా !

అనంతపురం జిల్లాపరిషత్తులో ఈ సంవత్సరం తెలుగు పండితుల నియామకంలోనూ ఈ స్కేళ్ళ విషయములోనూ, జరిగిన ఘోరమైన అన్యాయాల్ని ప్రభుత్వ దృష్టికి తేవటానికి ఈ లేఖను తప్పనిసరిగా వ్రాయవలసి వచ్చింది.

సీనియర్ తెలుగుపండిట్‌గా పనిచేయుటకు, ఓరియంటల్ టైటిల్ (విద్వాన్)పాసై పండిట్స్‌ట్రైనింగ్ పొందినవారికి 130బేసిక్ ప్రకారము అన్ని జిల్లా పరిషత్తులలోనూ యివ్వటం జరుగుతోంది ట్రైనింగ్‌మాత్రం పొందనివారికి 100 బేసిక్ ఇచ్చి జె టి సి. గా నియామకం చేస్తున్నారు. కాని అనంతపురం జిల్లా పరిషత్‌నందు గత జూలై, అగస్టులలో యిచ్చిన ఆర్డర్సులలో విద్వాన్ మరియు ట్రైనింగ్ పాసయినవారికి 70 బేసిక్ ప్రకారము అట్లే ట్రైనింగ్‌లేని వ్యక్తులకుకూడ 70 బేసిక్ ప్రకారము యిచ్చి నియామకం చేసినారు. కేవలం విశారద చదివిన వ్యక్తులకుకూడా 70 బేసిక్ ఇచ్చినారు.

బి. ఎ. బి. ఇడి, పూర్తి చేసినవారికి డి. యస్. సి. కాకున్నప్పటికీ, ఇదే పరిషత్తునందు130బేసిక్‌ప్రకారము మొన్న ఉత్తర్వులు ఇవ్వటం జరిగింది. కాని విద్వాన్ టైటిలూ పండిట్స్ ట్రైనింగూ, పూర్తి చేసినవారికి మాత్రం 130 బేసిక్ ఇవ్వకపోగా 70 బేసిక్ యిచ్చి నియామకం చేయటం మహాదారుణం!

డి. యస్. సి కాకపోయినా బి. ఇడి కి 130 బేసిక్ యివ్వటానికి, వారితో సమానంగా గుర్తింపబడ్డ పండిట్స్ సీనియర్ పోస్టులు వున్నప్పటికీ. 70 బేసిక్ యివ్వటంలోని అంతరార్థ మేమిటి? ఈ విధంగా యిష్టమొచ్చిన సీట్లలో నియామకం చేయటానికి అనంతపురం జిల్లాపరిషత్‌కు ప్రత్యేకమైన 'రూల్సు' అంటూ ఏమైనా ఉన్నాయా? ఇతర జిల్లా పరిషత్‌లలో తెలుగు పండిట్సుకు ఇస్తున్న స్కేళ్ళకూ, ఇక్కడిస్తున్న స్కేళ్ళకూ ఏ మాత్రం పొత్తు లేదని స్పష్టంగా తెలుస్తోంది.

జిల్లాపరిషత్ అధికారులతో కొందరు సంప్రదించగా "ఇది మాయిష్టం! మీయిష్టమైతే ఉద్యోగం చేయండి. లేకపోతే మానండి" అని హీనంగా మాట్లాడటం ఎంతటి అమానుషమైన కార్యమో అనుభవించిన వారికే తెలుస్తుంది.

ఈ సంవత్సరం తెలుగు పండితులుగా నియామకం చేయబడిన వారందరికీ. జూలై నుండీ నేటిదాకా జీతాలుకూడా ఇవ్వకపోవటం మరీ మరీ ఘోరం!

తెలుగు పండితుల జీతాల విషయంలోనూ, అపాయింట్సు విషయంలోనూ. ఇన్ని ప్రత్యక్ష ఘోరాలు జరుగుచున్నా. కళ్ళుమూసుకొని గద్దెల మీద కులుకుతూ "ఆంధ్రభాషా సేవ. మాతృభాషాభివృద్ధి. అధికార భాషగా గుర్తింపు" అని గొంతు చించుకొని అరస్తున్న నాయకులు ఏంచేస్తున్నట్టు? ఇదేం ప్రభుత్వమా లేక వల్లకాడా? ఇక్కడ ఉద్యోగాలు చేస్తున్నది తెలుగు పండితులా? లేక వీరి కాళ్ళక్రింద బానిసలా? "కడుపు చించుకుంటే, కాళ్ళముందు పడుతుందన్నట్లుంది" తెలుగు పండితుల పరిస్థితి.

ఇప్పటికైనా నాయకులు ఉపన్యాసాలన్నిటినీ కట్టిపెట్టి అనంతపురంజిల్లా పరిషత్‌లోని అమాయకులైన తెలుగు పండితులకున్యాయం చేకూర్చాలని హెచ్చరిస్తున్నాను.

ఇట్లు,
ఎస్. ఎస్. చౌదరి, అనంతపురం

కాశ్మీర్ శాసనసభ రద్దుకు డిమాండ్

న్యూఢిల్లీ డిశంబరు 6

జమ్మూ కాశ్మీర్ శాసనసభను రద్దు చేయాలనీ, గత జనరల్ ఎన్నికల సమయంలో ఈ రాష్ట్రంలో ప్రతిపక్షపార్టీల అభ్యర్థుల నామినేషన్ పత్రాలను 'మొత్తంగా' తిరస్కరించిన ఉదంతాలపై దర్యాప్తు జరిపించాలని ఎస్. ఎస్. పి. సభ్యుడు జార్జి ఫెర్నాండెజ్ నేడు లోక్‌సభలో డిమాండ్ చేశారు.

ప్రస్తుతం విచారణలోవున్న ఎన్నికల పిటీషన్‌లన్నీ కొట్టివేయబడనిదే దర్యాప్తు జరపరాదంటూ ఈ అభ్యర్థనను న్యాయశాఖ మంత్రి శ్రీ గోవిందమీనన్ తిరస్కరించారు.

నామినేషన్ పత్రాలను అక్రమంగా నిరాకరించారనే కారణంతో హైకోర్టులో 47 పిటీషనులు పెట్టబడ్డాయనీ. వీటిలో 26 పిటీషన్‌లు త్రోసివేయబడ్డాయనీ, ఎనిమిదింటిని కోర్టు అనుమతించిందనీ. ఒకపిటీషన్ ఉపసంహరించుకోండిందనీ మంత్రి తెలిపారు.

రెండు ఎన్నికల పిటీషన్లను కోర్టు ఆమోదిస్తూ రిటర్నింగ్ అసిస్టెంటు, రిటర్నింగ్ ఆఫీసర్లను శిక్షించాలని కోర్టు ఆదేశించింది. మరోరెండు కేసుల్లో రిటర్నింగ్ ఆఫీసర్లనుండి సంజాయిషీ తీసుకోవాలని ఎన్నికల కమిషనర్‌ను ఆదేశించడం జరిగిందన్నారు.

టైర్లు, ట్యూబుల ధర పెంపు అక్రమం

ఉత్పత్తిదార్లకు ప్రభుత్వ హెచ్చరిక

న్యూఢిల్లీ, డిసెంబరు 6

టైర్లు ట్యూబుల ఉత్పత్తిదార్లు ప్రభుత్వంతో సంప్రదించకుండానే ఇటీవల టైర్లు ట్యూబుల ధరలు పెంచడం "పూర్తిగాతప్పు" అని ప్రభుత్వం వారికి చెప్పింది.

టైర్లు, ట్యూబుల ధరల పెరుగుదలపై లోక్‌సభలో నేడు వచ్చిన ఒక అవ్యవధి ప్రశ్నకు పరిశ్రమల మంత్రి సమాధానమిస్తూ ఈ విషయాన్ని తెలియజేశారు.

రబ్బరు ధరలు పెరిగినందునే తాముటైర్లు ధరలు పెంచామనిఉత్పత్తిదార్లుచెపుతున్నారనీ దేశంలో ముడి రబ్బరు కొరత వున్నందున రబ్బరు దిగుమతికి ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందన్నారు. ధరలు పెంచినందుకు సంజాయిషీ యివ్వవలసినదిగా ఉత్పత్తిదార్లను ప్రభుత్వం కోరిందన్నారు.

దానిపై శ్రీ వాసుదేవన్ నాయర్ మాట్లాడుతూ దేశంలో రబ్బరుధర టన్ను ఒకటికి రు.5 వేలు, రు. 5 వేల రెండువందల మధ్య వుందని రబ్బరు బోర్డు సభ్యుడు చెపుతుండగా ఉత్పత్తిదార్లుమాత్రం ఈ ధర రు. 6 వేల వరకూ వుందని వాదిస్తున్నారనీ, ఈ విధంగా ఈ ఉత్పత్తిదార్లు దేశాన్ని, ప్రభుత్వాని పెడదారి పట్టించడానికి ప్రయత్నిస్తున్నారని అన్నారు.

దేశంలో సైకిలు, స్కూటర్, ట్రాక్టరు టైర్ల కొరత ఏర్పడిందనీ వివిధటైర్ల ఉత్పత్తి ఫ్యాక్టరీల ఉత్పాదకశక్తిని ప్రభుత్వం హెచ్చించిందనీ, కొత్త ఫ్యాక్టరీల నిర్మాణానికి లైసెన్సు లిచ్చిందనీ మంత్రి అన్నారు.

వీటి ధరల నిర్ణయానికి ఒక కమిటీని నియమించాలన్న సూచనను మంత్రి నిరాకరిస్తూ ఈ కమిటీ తన నివేదికను సమర్పించడానికి మరో రెండు మూడేండ్లు తీసుకుంటుందన్నారు.

యు.పి.లో మరికొన్ని విద్యాసంస్థలు మూసివేత

లక్నో డిసెంబరు 6

ఉత్తర ప్రదేశ్‌లోని మరో 7 జిల్లాలలో అన్ని విద్యాసంస్థలను మూసివేశారు.

జిల్లా మేజిస్ట్రేట్ల ఆదేశాలమేరకు యీ విద్యాసంస్థలు మూసి వేయబడినాయి.

యు. పి. లో ఉపాధ్యాయులు సమ్మె చేస్తున్న విషయం పాఠకులెరిగినదే.

నిన్న 14 జిల్లాలలోని విద్యాసంస్థలు యీ రోజు 7 జిల్లాలలోని విద్యాసంస్థలను మూసివేయడంతో మొత్తం విద్యాసంస్థలు స్తంభించిపోయాయి.

ఉపాధ్యాయ నాయకుని హెచ్చరిక

ఉపాధ్యాయులను శిక్షిస్తామంటూ ప్రభుత్వం చేస్తున్న బెదిరింపు ఉపాధ్యాయులను ఏమాత్రం లొంగదీయలేదని యు. పి. ఉపాధ్యాయుల అసోసియేషన్ తాత్కాలిక అధ్యక్షుడు శ్రీ ఆర్. యస్. ఠాకూర్ నేడిక్కడ ప్రకటించారు.

డిసెంబరు 10 లోపల ఉపాధ్యాయులు తమ పనులలోనికి రాకపోతే వారి వారి సర్వీసుకు అంతరాయం కలుగుతుందని ప్రభుత్వం ప్రకటించింది.

లోక్‌సభలో వామపక్షపార్టీల సభ్యుల వాకౌట్

"అత్యావసర సర్వీసుల రక్షణబిల్లు" ప్రతిపాదనకు తీవ్ర నిరసన

న్యూఢిల్లీ, డిసెంబర్ 5

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల సమ్మెను నిషేధించే ఆర్డినెన్స్ స్థానే 'అత్యావసర సర్వీసుల రక్షణ బిల్లు''ను ప్రతిపాదించినందుకు నిరసనగా లోక్‌సభ నుండి కమ్యూనిస్టు, మార్క్సిస్టు, పి. యస్. పి, యస్. యస్. పి, డి. యం. కె, యితర ఇండిపెండెంటు సభ్యులు నేడు వాకౌట్ చేశారు

అంతకుముందు బిల్లును ప్రవేశపెట్టకుండా మూడు గంటలపాటు తీవ్రంగా ఈ సభ్యులు ప్రతిఘటించారు

బిల్లును ప్రవేశపెట్టేందుకు వీలుగా హోంమంత్రి చావన్ తెచ్చిన తీర్మానం 93-36 ఓట్లతో ఆమోదించడంతో ఈ సభ్యులు "సిగ్గుసిగ్గు" అంటూ సభనుండి వాకౌట్ చేశారు.

ట్రేడ్‌యూనియన్‌లు ఏర్పాటుచేసే హక్కునుండి సమ్మెచేసే హక్కు వస్తుందనీ, యీ బిల్లు రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కుల అధ్యాయానికి విరుద్ధమని ప్రతిపక్ష సభ్యులు విమర్శించారు.

అధ్యక్ష స్థానంలోవున్న డిప్యూటీ స్పీకర్ మాట్లాడుతూ మార్పుకు ఎలాంటి ప్రత్యామ్నాయం చూపించకుండా సమ్మెచేసే హక్కు నిరాకరించవచ్చునా? అని ప్రశ్నించారు.

తరువాత న్యాయశాఖ మంత్రి శ్రీ పి. గోవిందమీనన్ సమాధానం చెబుతూ సమ్మెచేసే హక్కు ముఖ్యమైనది అయినా రాజ్యాంగం క్రింద అది ప్రాథమిక హక్కు కాదని బుకాయించారు. ఏమైనా ఇది రాజ్యాంగ విరుద్ధమా కాదా అన్న విషయాన్ని న్యాయస్థానాలు నిర్ణయించాలనీ యిక్కడ వున్న సమస్య అల్లా యీ బిల్లును శాసనం చేయడానికి పార్లమెంటుకు అధికారం వుందా లేదా అన్నదేనని అన్నారు.

ఈబిల్లు రాష్ట్రాల జాబితాకు చెందినదిగానీ, లేక ప్రాథమిక హక్కులను హరించేది కాదని అన్నారు, అందువల్ల పార్లమెంటు దీనిని చర్చించవచ్చునని అన్నారు.

చక్కెర విధానంపై లోక్‌సభలో విమర్శ

న్యూఢిల్లీ, డిసెంబరు 5

చక్కెరకు సంబంధించి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని నేటి లోక్‌సభలో కాంగ్రెసు, స్వతంత్ర, జనసంఘం డి. యం. కె. సభ్యులు తీవ్రంగా విమర్శించారు.

ఈ విషయంపై దాదాపు 100 నిముషాలపాటు చర్చ జరిగింది.

అతి తక్కువ ధరకు మిల్లుయజమానులకు చెరకుసరఫరాచేయాలని ఈయేడాదిప్రభుత్వం జారీచేసిన చక్కెర కంట్రోలు ఉత్తర్వువలన ప్రభుత్వం రైతుల ప్రయోజనాలనుపూర్తిగా నిర్లక్ష్యంచేసిందనిసభ్యులువిమర్శించారు.

నష్టం ప్రాతిపదికపై పంచదారను ఎగుమతి చేసే విధానాన్ని శ్రీరంగా విమర్శించారు.

పంచదార పంపిణీపై కంట్రోలు విధించాలని, చెరకు ధరను నిర్ణయించే అధికారాన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు విడిచిపెట్టాలని శ్రీకృష్ణమూర్తి (డి యం. కె) కోరారు.

ఆటోమేషన్ సమస్యపై కమిటీ నియామకం

రాజ్యసభలో కార్మిక మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 5

నిర్ణీత ప్రాతిపదికపై దేశంలో స్వయం చాలక యంత్రాల వినియోగం సమస్యను పరిశీలించడానికి ఒక కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నదని నేటి రాజ్యసభలో కేంద్ర కార్మిక మంత్రి శ్రీ జె. యల్. హాథీ ప్రకటించారు.

జీవితబీమా ఉద్యోగుల సమ్మెకు సంబంధించి తీసుకవచ్చిన సావధాన తీర్మానంపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ ఆయన పై విధంగా అన్నారు.

స్వయంచాలక యంత్రాల ప్రవేశంవలన ఉద్యోగ అవకాశాలు తరిగిపోవని శ్రీ మురార్జీ ఒక ప్రకటనచేస్తూ అన్నారు.

ప్రతిపక్షాల సవాలు

స్వయంచాలక యంత్రాల ప్రవేశం వలన ఉద్యోగులకు నష్టం వాటిల్లుతుందని ప్రతిపక్ష సభ్యులు శ్రీ యతులు చిత్తబాసు, మహితోష్ పూర్ కాయస్థ, ఎ పి. చటర్జీ, భూపేష్‌గుప్తా రాజ్‌నారాయణ్ సవాలు చేశారు.

జీవిత బీమా కార్పొరేషన్‌గా రెండవ స్వయంచాలక యంత్రాన్ని ప్రవేశపెట్టే ప్రతిపాదనను స్వస్తి చెప్పేదిలేదని శ్రీ మురార్జీ అన్నారు.

కార్పొరేషన్ ఎఎ చేస్తున్న తీరును గురించి మొరార్జీ కమిటీ దర్యాప్తు చేస్తున్నదని ఆ కమిటీ నివేదిక కై ఎదురుచూస్తున్నామని తెలిపారు.

నేపాల్ రాజు మహేంద్ర స్వదేశాగమనం

ఖాట్మండు, డిసెంబరు 5

నేపాల్‌రాజు మహేంద్ర విదేశాలలో ఒక మాసంపాటు పర్యటించిన అనంతరం నిన్న

ఢాకాలో అయూబ్‌కు నల్ల జెండాలు

ఢాకా, డిసెంబరు 5

ఢాకా వచ్చిన పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్‌కు వ్యతిరేకంగా నేడు ప్రదర్శనలు జరిగాయి.

ప్రదర్శకులు నల్ల జెండాలు చేబూని ప్రభుత్వ వ్యతిరేక నినాదాలిస్తూ ఊరేగింపు జరిపారు.

అయూబ్‌ఖాన్ ఈ రోజు మధ్యాహ్నం యిక్కడకు చేరుకున్నారు

తూర్పుపాకిస్తాన్‌లో 8 రోజులపాటు పర్యటిస్తారు.

విమానాశ్రయంలో ప్రసంగిస్తూ తూర్పు పాకిస్తాన్‌లో వరద నిరోధానికి పాకిస్తాన్ ప్రభుత్వం ఒక పథకాన్ని తయారు చేసిందని చెప్పారు. ఈ విషయమై ప్రపంచ బ్యాంక్ అధ్యక్షుడు మెక్ నమారాతో చర్చలు జరిపానని అన్నారు.

ప్రపంచ బ్యాంక్ సహాయంతో యీ పథకాన్ని నిర్వహించగలమని అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వాలకు విస్తృతాధికారాలు

—శాసనసభలో పలువురి డిమాండ్

హైదరాబాదు, డిసెంబర్ 5

నాల్గవ సార్వత్రిక ఎన్నికల తరువాత, రాజకీయ పరిస్థితిలో మార్పువచ్చిన కారణంగా, రాష్ట్రాలకు యెక్కువ అధికారాలు యివ్వాలనీ, యీ మేరకు రాజ్యాంగాన్ని సవరించాలని రాష్ట్ర శాసనసభలో పలువురు ప్రతిపక్షసభ్యులు నేడు డిమాండ్ చేశారు.

ఈ మేరకు ఇండిపెండెంటు సభ్యులు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ప్రవేశ పెట్టిన వాయిదా తీర్మానంపై ప్రసంగిస్తూ యీ డిమాండ్ చేశారు.

విదేశాంగ వ్యవహారాలు కమ్యూనికేషన్లు, ప్రణాళికలకే కేంద్రం పరిమితి గావడానికి వీలుగా రాజ్యాంగాన్ని సవరించాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని అంగీకరింప చేయాలని తెలిపారు.

రాష్ట్ర-కేంద్ర ప్రభుత్వాల మధ్య సమన్వయాన్ని పెంచడానికి, ఫెడరల్ స్వరూపం, వాస్తవమైన ప్రజాస్వామ్యాన్ని నెలకొల్పడానికి వీలుగాకూడా యీసవరింపు అవసరమని తెలియచేయాలని అన్నారు. అధ్యక్షస్థానంలో డిప్యూటీ స్పీకర్ శ్రీ వాసుదేవనాయక్ వున్నారు.

తన వాయిదా తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ శ్రీ వావిలాల యిలా అన్నారు:

1967 ఎన్నికల తరువాత రాజకీయ చిత్రపటం స్వరూపం మారి పోయింది. కొన్ని కాంగ్రెసేతర ప్రభుత్వాలు ఏర్పడినాయి. మొత్తం రాష్ట్రాలలోనూ, కేంద్రంలోనూ కాంగ్రెస్ అధికారంలో వుండే యిబ్బంది యేమీ వుండదు. అయితే నేటి పరిస్థితి మారి పోయింది. కేంద్రానికున్న విస్తృతాధికారాలు మూలాన కొన్నిచిక్కులు ఏర్పడుతున్నాయి దీనికి నివారణ రాష్ట్రాల జాబితా పెంపడం. శ్రీ వావిలాల 45 నిముషాలపాటు ప్రసంగించారు. ఆయన స్వాతంత్ర్యోద్యమాన్ని, కాంగ్రెస్ తీర్మానాలను డా॥ రాజేంద్రప్రసాద్, పండిట్ నెహ్రూ, డా॥ అంబేద్కర్, సుభాస్‌చంద్ర బోసులు, యీ విషయంలో చెప్పిన అనేక మాటలను ప్రస్తావించారు.

శ్రీ పూల సుబ్బయ్య ప్రసంగం

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ పూల సుబ్బయ్య ప్రసంగిస్తూ ప్రాంతీయ అసమానతలు దేశంలో అనైక్యతకు త్రోవ తీస్తున్నాయని అన్నారు. ఈ అసమానతలు తొలగించే, జాతి పురోభివృద్ధి సాధించలేమని అన్నారు. రాష్ట్రాలకు ఆర్థిక విషయాలలో సార్వభౌమాధికారం ఉండాలని అన్నారు. నాల్గవ సార్వత్రిక ఎన్నికల తరువాత రాజకీయ

అని అన్నారు.

శ్రీ రత్నసభాపతి (డి యమ్) ప్రసంగిస్తూ ప్రస్తుతం భారత రాజ్యాంగం పూర్తి ప్రజాస్వామ్యానికి అవకాశం యివ్వడంలేదనీ అధికారాల కేంద్రీకరణ తక్షణావసరంఅని అన్నారు.

ఇండిపెండెంటు సభ్యుడు శ్రీ టి. యస్. మూర్తి ప్రసంగిస్తూ రాష్ట్రాలు పురోగతి సాధించడానికి వీలుగా ద్రవ్య విషయక అధికారాలు అధికంగా యివ్వాలని అన్నారు.

మార్క్సిస్టు సభ్యుడు శ్రీ బి. యన్. రెడ్డి ప్రసంగిస్తూ వివిధజాతుల సమ్మేళనమే భారతదేశం అనీ, కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలపట్ల జాతి వివక్షతతో వ్యవహరిస్తున్నదనిఅన్నారు. కాబట్టి రాష్ట్రాలకు యెక్కువ అధికారాలు యివ్వడం అనివార్యం అని చెప్పారు.

రిపబ్లికన్ సభ్యుడు శ్రీ రమణయ్య ప్రసంగిస్తూ హిందువులదే భారతదేశం అన్న ఆర్.యస్.యస్. నాయకుడు గోల్వాల్కర్ నినాదాన్ని ఖండించారు. ఇలాంటి నినాదాలు జాతి సమైక్యతకు నష్టదాయకం అని అన్నారు.

యన్. సి. సి శిక్షణ ఆదేశాలు హిందీలోనే కొనసాగింపు

ఉపరక్షణ మంత్రిసమాధానం

న్యూఢిల్లీ, డిసెంబరు 5

యన్.సి సి. శిక్షణకు హిందీలో ఆదేశాలు యివ్వడాన్ని తాము వాంఛించడం లేదనే అభ్యర్థన పై యే రాష్ట్రంలో కూడా యన్ సి.సి. శిక్షణను రాష్ట్ర ప్రభుత్వం ఆపడానికి వీలు లేదని నేటి రాజ్య సభలో ఉపరక్షణ మంత్రి శ్రీ యం.ఆర్. కృష్ణ తెలిపారు

హిందీలో ఆదేశాలను 11 సంవత్సరాలకు పైగా వినియోగిస్తున్నారని, మద్రాసు విద్యార్థులు హిందీలో ఆదేశాలను అర్థం చేసుకోలేరనే వాదనతో తాము ఏకీభవించడం లేదని ఆయనఅన్నారు.

యన్. సి. సి శిక్షణకు స్వస్తి చెప్పదానికిగాను మద్రాసు ప్రభుత్వం చేసిన నిర్ణయానికి సంబంధించి వచ్చిన ప్రశ్నలకు

ఆంధ్రా బ్యాంకు వుద్యోగుల ఆందోళన విరమణ

(విశాలాంధ్ర విలేకరి)

గుంటూరు, డిసెంబరు 5

ఆంధ్రా బ్యాంకు వుద్యోగుల సంఘానికి మేనేజిమెంటుకూ అంగీకారం కుదిరినందున ఈ రోజు వుదయం నుంచి బ్యాంకు వుద్యోగులు తిరిగి మామూలుగా పనిలోకి ప్రవేశించారు.

నిన్న సాయంత్రము బ్యాంకు మానేజిమెంటుకూ, వుద్యోగుల సంఘానికి రీజియనల్ లేబర్ కమిషనర్ సమక్షంలో అంగీకారం కుదిరింది

సస్పెండ్ చేసిన 18 మంది ఉద్యోగులను తిరిగి పనుల్లోనికి తీసుకొనుటకు, యితర సమస్యలపై జనవరి 4 వ తేదీనుంచి యూనియన్ ప్రతినిధులతో సంప్రతించి పరిష్కరించుటకు మేనేజిమెంటు అంగీకరించినట్లు యూనియన్ ప్రతినిధులు తెలిపారు.

భారత-బ్రిటన్‌ల సంబంధాల అభివృద్ధి ఆవశ్యకత

సంయుక్త ప్రకటనలో వెల్లడి

న్యూఢిల్లీ, డిసెంబరు 5

ఉభయ దేశాల పరస్పర ప్రయోజనాల దృష్ట్యా రెండు దేశాల మధ్యవున్న అనేక సంబంధాలను ప్రత్యేకంగా వాణిజ్య, ఆర్థిక, సాంస్కృతిక రంగాలలోని సంబంధాలను అభివృద్ధి చేయడానికి నిరంతరం కృషి చేయాలని భారత-బ్రిటన్ దేశాలు అంగీకరించాయి.

మంత్రుల స్థాయిలోనూ, అధికార స్థాయిలోనూ ఉభయ దేశాలమధ్య చర్చలు ముగిసిన అనంతరం రెండు దేశాలు ఒక సంయుక్త ప్రకటన యిస్తూ, ఈ విషయాన్ని తెలిపాయి.

ఉభయ దేశాల మధ్య సంబంధాలు నూతనమైన స్థాయికి చేరుకొన్నాయనీ, యీ సంబంధాలు ఉభయదేశాలకు లాభదాయకంగా వున్నాయని యీ సంయుక్త ప్రకటనలో తెలియచేయబడింది

వచ్చేసారి సంప్రదింపులు వచ్చే సంవత్సరం లండన్‌లో జరుగుతాయని యీ ప్రకటనలో తెలిపారు.

ఏలూరు మున్సిపల్ చైర్మన్‌గా కాంగ్రెస్ అభ్యర్థి ఎన్నిక

ఫ్రంటుకు శ్రీకీర్ల బ్రహ్మయ్య ద్రోహం ఫలితంగా

ఏలూరు, డిసెంబరు 5

నేటి మధ్యాహ్నం 2 గంటలకు ఏలూరు మున్సిపల్ చైర్మన్ ఎన్నికలలో మున్సిపల్ కాంగ్రెసుపార్టీకి చెందిన శ్రీ తూతా లక్ష్మీ నారాయణ 3 ఓట్ల మెజారిటీతో చైర్మన్‌గా ఎన్నికయ్యారు.

ఆయనకు 19 ఓట్లు రాగా, ఆయనతో పోటీచేసిన మున్సిపల్ ఫ్రంటు అభ్యర్థి శ్రీ పైండా వెంకట రత్నంకు 16 ఓట్లు వచ్చాయి

ఇంతవరకు మున్సిపల్ ఫ్రంటు నాయకులుగా ఉన్న శ్రీ కీర్ల బ్రహ్మయ్య, యఫ్ ఇ బర్డర్ ఫ్రంటుకు అభ్యర్థికి ద్రోహం చేసి, మున్సిపల్ కాంగ్రెస్ అభ్యర్థి పేరును ప్రతిపాదించి, బలపరచి ఫ్రంటు అభ్యర్థి ఓటమికి కారకులయ్యారు.

నేటి సమావేశానికి 36 మంది కౌన్సిలర్లకుగాను 35 మంది హాజరయ్యారు.

ఈ ఎన్నికను పశ్చిమ గోదావరిజిల్లా కలెక్టరు శ్రీ కె. సుబ్రమణ్యం నిర్వహించారు

విజయవాడ అప్పర్ ప్రైమరీ పాఠశాలల్లో బి.ఇడి. పోస్టులు నింపనీయకుండా

శ్రీ అప్పికట్ల జోసెఫ్ జోక్యం

విజయవాడ, డిసెంబరు 5

విజయవాడ మునిసిపాలిటీలోని అప్పర్ ప్రైమరీ పాఠశాలలకు 6 బి. ఇడి పోస్టులు రెండేళ్ళ క్రితమే మంజూరు కాబడ్డాయి అందులోని 4 పోస్టులను 1967 వ సంవత్సరములోనే నింపటంజరిగింది. మిగిలిన2పోస్టులను శ్రీ అప్పికట్ల జోసెఫ్ జోక్యంఫలితంగానింపకుండాఆపటం జరిగిందని ఇచ్చట ఉపాధ్యాయులు భావిస్తున్నారు. ఇందుకు కారణం శ్రీ అప్పికట్ల జోసెఫ్ భార్య ఒక అప్పర్ ప్రైమరీ పాఠశాలకు ప్రధానోపాధ్యాయిని కావటమే నని తలుస్తున్నారు. మిగిలిన రెండు బి. ఇడి పోస్టులలో ఒకటి శ్రీ అప్పికట్ల జోసెఫ్ భార్య పనిచేసే పాఠశాలకు కేటాయించటమే ఈ చర్యకు కారణమని ఉపాధ్యాయులు అనుకుంటున్నారు.

తిరిగి ఈ సంవత్సరం కూడా ఆ పోస్టులు రెన్యువల్ కాబడ్డాయి. తిరిగి బి ఇడి. ఉపాధ్యాయులను నియమించకుండా శ్రీ జోసెఫ్ అడ్డుపడుతున్నారని తెలుస్తోంది. తత్ఫలితంగా ఈ రెండు పోస్టులు మురిగిపోయే ప్రమాదం కలదని ఉపాధ్యాయులు ఆందోళన చెందుతున్నారు

ఇట్టి వ్యక్తి ఉపాధ్యాయులు ప్రైవేట్‌లు చెప్పుటం నిషేధించాలని శాసనమండలిలో నీతులు పలకటంచూసి ఇచ్చట ఉపాధ్యాయులు ఏవగించుకుంటున్నారు.

ఆరు రోజుల పోరాట విరమణకు వియత్కాంగ్ సంసిద్ధత

సైగాన్, డిసెంబరు 5

క్రిస్మస్, నూతన సంవత్సరాది రెండు సందర్భాలలోనూ కలిపి ఆరు రోజులపాటు కాల్పుల విరమణను పాటిస్తామని వియత్కాంగ్ సైనిక అధిపతి నేడు ప్రకటించారు.

జాతీయ విముక్తి సంఘటన రేడియోలో ప్రసారం చేసిన ఈ సందేశాన్ని సైగాన్‌లో ప్రసారం చేశారు.

కాల్పుల విరమణ డిసెంబరు 24 వ తేదీ ఉదయం ఒంటిగంటకు ప్రారంభమై 27 వ తేదీ ఉదయం ఒంటి గంటకు ముగుస్తుందని, తిరిగి డిసెంబరు 30 వ తేదీన ఉదయం ఒంటి గంటకు ప్రారంభమై జనవరి 2 వ తేదీ ఒంటిగంటకు ముగుస్తుందని తెలిపారు.

సైగాన్ మాత్రం 24 గంటలపాటు కాల్పుల విరమణను మాత్రమే అమలు జరుపుతుందని దక్షిణ వియత్నాం కీలుబొమ్మ ప్రభుత్వ అధ్యక్షుడు థియూ ప్రకటించారు.

వియత్కాంగ్ ప్రకటించిన ఆరు రోజులలోనూ అమెరికా దాడులు చేసే దాడులన్నింటినీ పోరాట విరమణ అంగీకారాన్ని ఉల్లంఘించినట్లుగా పరిగణిస్తామని విముక్తి రేడియో తెలిపింది.

వియత్కాంగ్ ప్రకటనపై కీలుబొమ్మ సైనిక అధిపతి తక్షణమే వ్యాఖ్య చేయలేదు. అయితే అమెరికా, దక్షిణ వియత్నాం కీలుబొమ్మ ప్రభుత్వం 24 గంటలపాటు విరమణనే కట్టుబడి ఉంటాయని యిక్కడ విశ్వసిస్తున్నారు.

పారిస్‌లో 60 వేల మంది కార్మికుల సమ్మె

పారిస్, డిసెంబరు 5

రెనాల్ట్ మోటారు ఫ్యాక్టరీలకు చెందిన 60 వేల మంది కార్మికులు నేడు 12 గంటలపాటు సమ్మె జరిపారు అధిక వేతనాలు యివ్వాలని డిమాండ్‌చేస్తూ ఈ సమ్మె నిర్వహించారు.

ఇటలీలో

15 లక్షల మంది కార్మికుల సమ్మె

—ప్రజాజీవితం స్తంభన

రోమ్ డిసెంబరు 5

ఇటలీలో 15 లక్షల మంది కార్మికులు 24 గంటల పాటు నిరసన సమ్మె చేయడంతో రోమ్ పరిసర రాష్ట్రాలలో ప్రజాజీవితం స్తంభించిపోయింది.

అధిక వేతనాల సాధనకు జరిగిన యీ శాంతియుత పోరాటం ఫలితంగా, ఫ్యాక్టరీలు, రవాణా స్తంభించిపోయాయి ఒక్క వార్తాపత్రికకూడా బయటకు రాలేదు వ్యవసాయ క్షేత్ర కార్మికులు తమ పనులకు హాజరు కాలేదు.

ఇటలీ ఉత్తర ప్రాంతంనుండి దక్షిణ ప్రాంతంవరకు అన్ని రవాణా మార్గాలు స్తంభించిపోయాయి. పాఠశాలలు మూసివేశారు. హాస్పిటళ్ళలో, డాక్టర్లు, నర్సులు అత్యవసరమైన కేసులకు మాత్రమే హాజరయ్యారు

ఇటలీకి చెందిన మూడు కార్మికసంఘాల అధ్వర్యాన ఈ సమ్మె జరిగింది.

25 వేలమంది ప్రదర్శన

రోమ్‌లో యీ రోజు 25000 మంది కార్మికులు, విద్యార్థులు నిరసనప్రదర్శన జరిపారు. అరుణ పతాకాలు ధరించి రోమ్ నగర వీధుల గుండా ప్రదర్శకులు ఊరేగింపు జరిపారు.

40 మంది కార్మికులు చేతులు కలుపుకొని, ఒకే వరుసగా నడుస్తూ ప్రదర్శనకు నాయకత్వం వహించారు. ప్రదర్శనకు యిరువైపులా పోలీసులు నడిచారు.

"కార్మికునిదే అధికారం." "కార్మికులు విద్యార్థులు ఐక్యం గావాలి" అని నినాదాలు చేశారు

తరువాత సెంట్‌జాన్ లాటెరాన్ స్క్వేర్‌లో 40 వేల మందితో బహిరంగసభ జరిగినది ప్రముఖ కార్మిక సంఘాల నాయకులు ప్రసంగించారు

బ్యాంకింగ్ చట్టాల (సవరణ) బిల్లుకు రాజ్యసభ ఆమోదం

ప్రతిపక్ష సభ్యుల నిరసనల మధ్య

న్యూఢిల్లీ, డిసెంబరు 5

బ్యాంకుల సామాజిక అజమాయిషీ పథకం అనే పేరుతో ప్రభుత్వం తీసుకు వచ్చిన బ్యాంకింగ్ చట్టాల (సవరణ) బిల్లు నేటి రాజ్యసభలో ప్రతిపక్ష సభ్యుల ప్రతిఘటనల, నిరసనలమధ్య ఆమోదం పొందింది.

ఈ బిల్లుకు లోక్‌సభలో ఇదివరకే ఆమోదం లభించింది. రాజ్యసభలో ఈబిల్లును అనుకూలంగా 68 మంది, వ్యతిరేకంగా 21 మంది ఓటుచేశారు.

ఈ బిల్లు చట్టం కావడానికి రాష్ట్రపతి ఆమోదముద్ర లభించవలసి ఉంది.

బ్యాంకు ఆవరణలో బ్యాంకు ఉద్యోగులు ప్రదర్శనలు జరపడాన్ని నిషేధిస్తున్న 36ఎ.డి క్లాజుకు ప్రతిపక్ష సభ్యులు ప్రతిపాదించిన సవరణలు వీగి పోయాయి.

శ్రీ భూపేష్ విమర్శ

అంతకు ముందు జరిగిన చర్చలో కమ్యూనిస్టు పక్ష నాయకులు శ్రీ భూపేష్‌గుప్తా పాల్గొంటూ పార్లమెంటరీ ప్రజాస్వామ్య చరిత్రలో ఈ చట్టం అగౌరవమైన చట్టంగా పరిగణించ బడుతుందని, ప్రజాభిప్రాయం ఈ బిల్లుకు వ్యతిరేకంగా ఉన్నదని, 40శాతం ఓటర్లతో ఎన్నికైన ఈ ప్రభుత్వం ఈ బిల్లు తెచ్చిందని నిశితంగా విమర్శించారు.

బ్యాంకు ఉద్యోగుల ప్రాథమిక హక్కు బిల్లుపై జరిగిన చర్చకు శ్రీ మురార్జీ దేశాయ్ సమాధానమిస్తూ ప్రతిపక్ష సభ్యులు వ్యతిరేకిస్తున్న క్లాజు కార్మికుల హక్కులను దెబ్బతీసేదికాదని అన్నారు

న్యాయస్థానం తీర్పు అనంతరమే కార్మికుడిని బ్యాంకు మేనేజిమెంటు శిక్షించాలని ఇది కార్మికులకు రక్షణ అని చెప్పారు.

బ్యాంకుల కార్యకలాపాలను చట్ట విరుద్ధంగా, హింసాత్మక సాధనాలద్వారా నిరోధించడానికి వీలులేకుండా చేయడమే 15 వ క్లాజు ఉద్దేశమని ఆయన అన్నారు.

ప్రజాభిప్రాయాన్ని శ్రీ మురార్జీ ఉల్లంఘించారని ప్రతిపక్ష సభ్యులు విమర్శించారు.

బిల్లుకు ప్రతిపాదించిన మూడు సవరణలను శ్రీయుతులు చిత్తబాసు (ఫార్వర్డుబ్లాకు) బంకా బిహారీదాస్ (పి. యస్. పి.) తీసుకు వచ్చారు.

ఈ బిల్లు ట్రేడ్‌యూనియన్ ఉద్యమానికి వ్యతిరేకం కాదని శ్రీ అబిద్ అలీ (కాం) అన్నారు.

కొద్దిమంది చేతుల్లో కేంద్రీకరించ బడిన ఆర్థికాధికారం, గుత్తపెట్టుబడిదారులు ప్రధాన సమస్య కాగా, బ్యాంక్ ఉద్యోగుల ప్రదర్శనలను దేశ ప్రధాన సమస్యగా ఈ బిల్లు చిత్రించిందని శ్రీ ఎ. పి. చటర్జీ (మార్క్సిస్టు) విమర్శించారు.

బిల్లు తృతీయ పఠనం సందర్భంలో కూడా స్వతంత్రపార్టీ సభ్యులు మినహా మిగతా పక్షాల సభ్యులందరూ బిల్లును ఉపసంహరించాలని ఉపప్రధానిని కోరారు.

ధన దుర్వినియోగం చేసినందుకు

పారిస్ శాంతి చర్చలు

వచ్చే ఆదివారం సైగాన్ ప్రతినిధివర్గం పారిస్ రాక

పారిస్, డిసెంబర్ 5

సైగాన్ కీలుబొమ్మ ఉపాధ్యక్షుడు గుయెన్ కావోకీతో సహా పారిస్ శాంతి చర్చల్లో పాల్గొనే తమ ప్రతినిధివర్గం వచ్చే ఆదివారం పారిస్ చేరు కుంటుందని దక్షిణ వియత్నాం అధికారులు నేడిక్కడ తెలియ చేశారు

కీ ప్రభృతులకు స్వాగతం చెప్పడానికి పెద్ద యెత్తున ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలియ చేశారు.

ఉత్తర వియత్నాం స్పష్టీకరణ

జాతీయ విమోచన సంఘటనను స్వతంత్రమైన పక్షంగా అమెరికా గుర్తించ నిరాకరిస్తున్నందువల్ల విస్తృత శాంతి చర్చలకు సంబంధించిన ఏర్పాటుకు చెందిన విషయాలలో తుది ఒప్పందం ఆలస్యం అవుతున్నదని ఉత్తర వియత్నాం ప్రతినిధి నేడిక్కడ అన్నారు.

విస్తృత శాంతి చర్చలకు మరొక అవరోధం-ఈ సమావేశాన్ని నాలుగుపక్షాల సమావేశంగా గుర్తించకపోవడం అని ఆయన అన్నారు.

విస్తృత సమావేశం నాలుగు పక్షాల సమావేశం అనీ, జాతీయ విమోచన సంఘటన యీ చర్చల్లో సమానమైన పక్షం అనీ భావించి విస్తృత సమావేశానికి ఏర్పాట్లు చేయాలని అన్నారు.

శ్రీమతి మందాకిని ప్రభృతుల రిమాండ్

తెలిచ్చేరి, డిసెంబరు 5

నక్సల్‌బరీ నాయకులు శ్రీ కున్నిక్కల్ నారాయణ్ భార్య శ్రీమతి మందాకినితో సహా 48 మందిని నేడిక్కడ మేజిస్ట్రేటు ఎదుట హాజరు పరచగా కన్ననూరు సెంట్రల్ జైలులో డిసెంబరు 19 వరకు రిమాండ్‌లో ఉంచవలసిందిగా ఉత్తర్వులిచ్చారు.

కాలికట్ సబ్ జైలుకు కుమారి అజిత

కేరళలోనక్సల్‌బరీ ఉద్యమం నాయకురాలు కుమారి అజితను యిక్కడ సబ్‌జైలులో రిమాండ్‌లో ఉంచారు.

ఆమెతోపాటు మరి ఐదుగురిని, మాజీ విద్యార్థి నాయకుడు శ్రీ ఫిలిప్ ప్రసాద్‌ను, మరి నలుగురిని కూడా రిమాండ్‌లో వుంచారు.

ప్రత్యేక సైన్య ప్రణాళికకు ప్రధాని విముఖత

న్యూఢిల్లీ డిసెంబరు 5

దేశంలో సైన్య, సాంకేతిక విద్యను పెంపొందించడానికి నాల్గవ పంచవర్ష ప్రణాళికతో పాటుగా ప్రత్యేక సైన్య ప్రణాళికను సైతం రూపొందించాలన్న శ్రీ కృష్ణకాంత్ సూచనను ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ నేడు రాజ్యసభలో తిరస్కరించారు.

దేశంలో శాస్త్రవిజ్ఞానాన్నీ, సాంకేతిక పరిజ్ఞానాన్నీ పెంపొందించాలనేది ప్రణాళిక కార్యక్రమంలో భాగం. నాల్గవ ప్రణాళిక నుండి సైన్యను విడదీయడం అసాధ్యంఅని ఆమె అన్నారు.

ప్రభుత్వం తన ప్రణాళికల్లో శాస్త్ర విజ్ఞానానికి అత్యంత ప్రాధాన్యత యిస్తున్నదని ఆమె సభకు హామీ యిచ్చారు.

శాస్త్ర విజ్ఞానం, సాంకేతిక విద్యపై సలహాలు యిచ్చేందుకు ప్రభుత్వం ఒక కమిటీని నియమించిందనీ ఆ కమిటీ నివేదికను సమర్పిస్తే దానిని ప్రభుత్వం దృష్టిలోకి తీసుకుంటుందనీ ఆమె అన్నారు.

శ్రీయుతులు భూపేష్‌గుప్తా అర్జున్ అరోరా మాట్లాడుతూ శాస్త్రీయ, పారిశ్రామిక పరిశోధనా మండలి డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఆత్మారామ్ "తన వ్యక్తిగత విద్వేషాలతో" ప్రవర్తిస్తూ ఈసంస్థ ప్రయోజనాలకు విఘాతం కల్పిస్తూ వున్నారని విమర్శించారు.



నెలసరి రు. 10/- వాయిదాలతో

ట్రాన్సిస్టరు

[illegible] మోడల్ 'World Voice' 3 బాండ్ ఆల్ వరల్డు ట్రాన్సిస్టరు నవీన మోడల్, శక్తివంతమైనది. హామీగలది. నైట్ లాంపుతో ప్రతిగ్రామానికి [illegible]పంపుతాము.

ALL WORLD ACENCY,
(V V) Kalyanpura Delhi-6



డాక్టరుగా వుండండి

పోస్టు ద్వారా హోమియోపతి నేర్చుకొని యం. హెచ్. డి డిప్లమా పొందండి. ఉచిత ప్రాస్పెక్టసుకు వ్రాయండి

Hind Homoeopathic College,
(V A H) Sonepat, Haryana.

గుర్తుంచుకోండి. మంచి వస్తువులు ధర ఎక్కువ.

Edison

ఎలక్ట్రికల్ అప్లయన్స్‌స్
చిరకాలం నమ్మకంగా
పని చేయునవి.

M/s. MULAJ ELECTRIC TRADING CO.

సోల్ డిస్ట్రిబ్యూటర్స్: అనంద్ ఏజెన్సీస్,
డి. 1/29 పట్టాభిపురం, గుంటూరు-1

మన జవానులను జ్ఞప్తి ఉంచుకొనండి

సైనికులకోసం మనం చేసిన ప్రతిజ్ఞను గుర్తుంచుకొనండి

1968 డిసెంబరు 7 వ తేదీని మరువకండి

పతాక దినోత్సవ నిధికి

ఉదారంగా విరాళం యివ్వండి

ఈ నిధి

మాజీ సైనికులూ, సాయుధ దళాలలో పనిచేస్తున్న జవానుల సంక్షేమార్థం వినియోగించ బడుతుంది,

మీ విరాళాన్ని దిగువ చిరునామాకు పంప ప్రార్థన.

కార్యదర్శి:
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సైనికులు,
నావికులు, వైమానికుల మండలి
పాత ఎం. ఎల్. ఎ. క్వార్టర్ల రోడ్డు,
హైదరాబాదు 1

గుజరాత్ కాంగ్రెసు నాయకుని రాజీనామా

అహ్మదాబాద్, డిసెంబర్ 6

గుజరాత్ శాసనసభ కాంగ్రెసుపార్టీ కార్యదర్శి శ్రీ గంగారాం అనద్వాల్ నేడు తన పదవికి రాజీనామాయిచ్చారు.

తన రాజీనామాకు అనేక కారణాలున్నాయని అయన తన రాజీనామా లేఖలో పేర్కొన్నారు. ఎన్నిక ద్వారా ఇకనుండి పార్టీ నాయకుని ఎన్నుకొనే విధానాన్ని ప్రవేశపెట్టాలి అని అయన పేర్కొన్నారు.

కనబడుటలేదు



కోగంటి అమర్‌కుమార్ వయస్సు 16 సం॥. ఎత్తు 5 అ. 4 అం. నలుపుచాయ తేది 25-11-68 నుండి కనుపించుటలేదు. ఇతని ఆచూకి తెలిసినవారు ఈ క్రింది అడ్రసుకు సమాచారము యివ్వ ప్రార్థించుచున్నాను. తగు బహుమతికూడ ఇవ్వబడును.

బాబు! నీ తల్లి, నేను, బాబాయి నీవు కనుపించనందుకు చింతిల్లుచున్నాము. నీ స్కూలు జీతము చెల్లించినాను. నీవు నిర్భయముగా తిరిగి రావలయును.

కోగంటి వెంకటేశ్వరరావు,
దిల్‌కుష్‌బాగ్, నయానగరు,
హైదరాబాద్-39 టెలిఫోను : 45596

జూనియర్ ఫుట్‌బాల్

ఆంధ్రజట్టు ఫైనల్సుకు చేరిక

జబల్పూరు, డిసెంబరు 5

నేడిక్కడ జరిగిన జాతీయ జూనియర్ ఫుట్‌బాల్ పోటీలో ఆంధ్రప్రదేశ్ జట్టు 1-0 గోల్సుతో కేరళ జట్టును ఓడించి ఫైనల్సుకు చేరుకున్నది.

ఆట రెండు భాగాలలో ఒక్కజట్టు కూడా గోలు చేయలేక పోయింది. రెండుజట్ల మధ్య పోటీ తీవ్రంగాను, సమాన స్థాయిలోను జరిగింది. ఆట సమయంలో రెండుజట్లు ఒక్క గోలుకూడా చేయలేకపోయినందు వలన అదనంగా మరికొంతకాలం ఇవ్వబడింది.

అదనంగా ఇచ్చిన కాలంలో ఇన్‌సైడ్-రైట్ షేక్ అహ్మద్ (సీనియర్) గోలును చేసి ఆంధ్ర జట్టుకు విజయాన్ని సాధించి పెట్టాడు.

డిసెంబర్ 8 వ తేదీన జరిగే ఫైనల్స్ పోటీలో ఆంధ్ర జట్టు పశ్చిమ బెంగాల్ జట్టుతో ఆడవలసి వుంటుంది.

ప. గో. జిల్లా ఆటల పోటీలు

ఏలూరు, డిసెంబరు 5

పశ్చిమ గోదావరిజిల్లా ఆటల పోటీలు డిసెంబర్ 27-30 తేదీలలో జరుగుతాయి. పోటీలను నిర్వహించాలని సోమవారంనాడు ఇక్కడ సమావేశమైన పశ్చిమ గోదావరిజిల్లా క్రీడా సమితి నిర్ణయించింది.

బ్లాక్‌స్థాయి పోటీలు డిసెంబరు 20-22 ల మధ్య జరుగుతాయి.

బ్లాక్‌స్థాయి పోటీలలో పాల్గొనేవారు ఎంట్రీలను డిసెంబర్ 14 వ తేదీ లోపల, జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొనేవారు డిసెంబరు 24 లోపల పంపవలసివుంటుంది.

ఆంధ్రయూనివర్శిటీ గెలుపు

తిరుపతి, డిసెంబరు 5

దక్షిణ మండల అంతర్ యూనివర్శిటీ పురుషుల టెన్నిస్ పోటీలో ఆంధ్ర యూనివర్శిటీకి చెందిన పంకాజ్ పరంజ 6-2, 6-3 స్కోరుతో మధురై యూనివర్శిటీకి చెందిన బరనబసను ఓడించాడు.

ఈ రోజు వర్షం కురిసినందువలన ఈ ఒక్క పోటీమాత్రమే జరిగింది.

మద్రాసు, ఢిల్లీల విజయం

విశాఖపట్నం, డిశంబరు 6

నేడు ఇక్కడ జరిగిన అఖిల భారత అంతర్ యూనివర్శిటీ స్త్రీలటెన్నిస్ పోటీలో మద్రాసు, ఢిల్లీ యూనివర్శిటీలు చెరొక సింగిల్సును గెలుచుకున్నాయి. వెలుతురు సరిగాలేనందువలన డబుల్స్ పోటీ పూర్తిగా జరగలేదు.

జయబాల సుబ్రహ్మణ్యం (మద్రాసు) 4-6, 6-3, 6-0 తో శోభాయాదవ్ (ఢిల్లీ)ని ఓడించింది. కమలరావ్ (ఢిల్లీ) 6-2, 6-3 స్కోరుతో లక్ష్మి (మద్రాసు)ని ఓడించింది.

వెస్టిండీస్‌చే 9 వికెట్లకు 267 పరుగులు

బ్రిస్‌బెన్, డిసెంబర్ 6

ఆస్ట్రేలియా, వెస్టిండీస్‌ల మధ్య నేడు ప్రారంభమయిన మొదటి టెస్టు పోటీలో వెస్టిండీస్ జట్టు 9 వికెట్ల నష్టానికి 267 పరుగులు చేసింది.

SOVIET TEXT BOOKS

SCIENCE & TECHNOLOGY

ONLY METRIC SYSTEM USED

Popular Prices

Most of them prescribed or Recommended by the INDO - SOVIET Text Book Board

Theoretical Physics	Kompaneyets	pp 550	10-90
The Structure of Atoms and Molecules	Kondratyev	544	5-40
Hand book of Elementary Physics	Koshkin	211	4-25
Controduction to Physics	Kitaigorodsky	719	9-60
Theory of Elasticity	Fillonenko-Borodich	378	7-20
Quantitative Analysis	Alexeyev	491	8-40
Organic Chemistry	Pavtov and Terentyev	592	3-40
Text book of General Chemistry	Nekrasov	480	7-20
Higher Mathematics	I. Suvorov	310	7-20
Problems in Mathematical Analysis	Demidovich	400	7-20
General Geology	Lange	300	5-40
Reclemative Social Science	Plyusnin	393	7-20
General Metallurgy	N Sevryukov & others	545	7-00
Metallurgist's Hand book	A. Group of authors	224	6-50
Fundamentals of Electrical Engineering	M Kuznetsov	460	7-20
Power Stations and Sub-stations	L. Biptidanov & V. Taracev	452	7-20
Mine Electrician	Y. Mikheyev & Fodbizovich	455	7-20
Materials for Eletrics Engineering	B. M Tarayer	200	4-50
Electric slag Welding	B. Paton	365	7-20
Heat Treatement of Metals	B. Zakharov	311	7-20
Heat Treatement	Kamenichny	275	3-50
Production of Ferro-Alloys	Piss	283	6-80
Open Hearth Practice	Bornatsky	341	7-20
Gas Welding & Cutting	Glizamenenko	430	7-20
Materials Handling Equipment	Rudenko	335	7-20
Building Construction Drawing	P. Sarasukov	302	6-00
Conveyers and Related Equipment	V Dyachkov & V Spivakovsky	375	7-20
Structural Design of Sea Going Ships	N Barabanov	464	7-20
Marine Power Plant	P Akimov	58	8-40
Marine Auxiliary Machinery and Systems	M Khetagurov	498	7-20
Mathematical Costrol Machines	A. Lasktov	380	7-20
Essentials of Crystallography	Y. Flint	226	5-40
A Course of Mineralogy	A Betekhtin	643	9-50

POSTAGE EXTRA

VISALAANDHRA PUBLISHING HOUSE,
Eluru Road Centre : VIJAYAWADA-2

VISALAANDHRA BOOK HOUSE,
Sultan Bazar : HYDERABAD

ADMARK

ప్రదేశ్ ఇస్కస్ మహాసభల దృశ్యాలు

(1) ఇస్కస్ మహాసభలకు హాజరైన రష్యన్ కళాకారులు (2) రష్యన్ ప్రతినిధివర్గంలో ఢిల్లీ రాయబార కార్యాలయంలోని సాంస్కృతిక శాఖాధిపతి దానిలోవ్, మద్రాసు రష్యన్ వైస్ కాన్సల్ రమోస్కిన్.



రాజమండ్రి ఇస్కస్ మహాసభల సందర్భంలో భారత, సోవియట్ జాతీయపతాకాలను డా॥ ఎ. బి. నాగేశ్వరరావు, శ్రీ క్రొవ్విడి లింగరాజు ప్రతిష్ఠించినప్పటి దృశ్యం



ఇస్కస్ మహాసభలో ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ పోతుల వీరభద్రరావు ప్రసంగిస్తున్న దృశ్యం, శ్రీయుతులు కొల్లి రామకోటేశ్వరరావు, క్రొవ్విడి లింగరాజు, మంత్రి కొండా లక్ష్మణ్ బాపూజీ, రష్యన్ ప్రతినిధి దానిలోవ్, శాసనసభ్యులు శ్రీ చిట్టూరి ప్రభాకరచౌదరి, శ్రీమతి సరిదేవా, రమోస్కిన్, విశాలాంధ్ర ప్రధాన సంపాదకులు శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ వేదికపై వున్నారు.

కేరళలో మార్క్సిస్టుపార్టీ మహాసభలు

కలకత్తా, డిసెంబరు 6

మార్క్సిస్టుపార్టీ పొలిట్‌బ్యూరో, రాజకీయ నివేదిక తుదిరూపాయిదాను చర్చించేందుకు ఈనెల 17 న ఎర్నాకుళంలో సమావేశమౌతుంది. డిసెంబరు 23 వ తేదీ నుండి జరిగే మార్క్సిస్టు పార్టీ మహాసభలో ఈ నివేదిక ప్రవేశపెట్టబడుతుందని ఆ పార్టీ ప్రతినిధి ఒకరు నిన్న ఇక్కడ చెప్పారు.

కేరళలోని ఉగ్రవాదులను నిర్దాక్షిణ్యంగా అణచివేయవలసినదిగా శ్రీ నంబూద్రిపాద్‌కు మార్క్సిస్టుపార్టీ పొలిట్‌బ్యూరో ఆదేశాలిచ్చినట్లు కొన్ని పత్రికలు ప్రచురించిన వార్తలు వాస్తవం కాదని ఆయన అన్నారు.

శ్రీ షేక్ అబ్దుల్లాపై వెంటనే చర్య తీసుకోదలచలేదు

శ్రీ చావన్ ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 6

ఇటీవల జరిగిన కాశ్మీర్ రాష్ట్ర ప్రజాసదస్సులో శ్రీ షేక్ అబ్దుల్లా ఇచ్చిన ఉపన్యాసంపై చర్య తీసుకోవలసిన అవసరమున్నట్లు తాను భావించటంలేదని హోం మంత్రి శ్రీ వై. బి. చావన్ లోక్‌సభలో నేడు చెప్పారు.

శ్రీ షేక్ అబ్దుల్లా ఆ సదస్సులో యిచ్చిన ఉపన్యాసం దౌర్జన్యాన్ని ప్రోత్సహించిందా లేదా, కాశ్మీర్ రాష్ట్రానికి స్వతంత్ర ప్రతిపత్తిని కోరుతున్న శ్రీ షేక్ అబ్దుల్లాపై కేంద్ర ప్రభుత్వం తీసుకోదలచుకున్న చర్య ఏమిటన్న శ్రీ హేందాజువా ప్రశ్నకు జవాబిస్తూ శ్రీ చావన్ పై విధంగా చెప్పారు.

ప్రభుత్వం వెన్వెంటనే చర్య తీసుకోదలచటం లేదనీ, యీ సదస్సువలన కలిగే పరిణామాలను వేచిచూడాలనుకుంటోందనీ శ్రీ చావన్ చెప్పారు.

అశోకా హోటల్లోని 'రివాల్వింగ్ టవర్' వ్యవహారం

న్యూఢిల్లీ, డిసెంబరు 6

అశోకాహోటలు ఆవరణలో 'రివాల్వింగ్ టవర్' నిర్మాణం తిరిగి త్వరలోనే ప్రారంభింపబడుతుందని వినోదయాత్రాశాఖ మంత్రి శ్రీ కరణ్‌సింగ్ నేడు లోక్‌సభలో చెప్పారు.

ఈ టవర్ నిర్మాణానికి వ్యతిరేకంగా పార్లమెంటరీ కమిటీ జారీచేసిన ఆదేశాల ఫలితంగా దాని నిర్మాణం ఆపుచెయ్యబడింది. అటుతర్వాత ప్రభుత్వం ఏర్పాటు చేసిన దర్యాప్తుసంఘం తయారుచేసిన నివేదిక యిటీవలనే అందిందని మంత్రి చెప్పారు.

శ్రీ విభూతిమిశ్రా అడిగిన ప్రశ్నకు జవాబిస్తూ ఈ టవర్ నిర్మాణానికి మొత్తం రు. 47 లక్షలు అవుతుందనీ అందులో యిప్పటికి రు. 8 లక్షల, 37 వేలు ఖర్చయిందనీ, జపాను నుండి రావలసిన సరకులు అందగానే మిగిలిన సొమ్ము ఖర్చవుతుందనీ మంత్రి చెప్పారు. తిరిగే ఆ టవర్‌లో ఒక రెస్టారెంటు కూడా ఉంటుందని కూడా శ్రీ కరణ్‌సింగ్ చెప్పారు.

మరో ప్రశ్నకు జవాబు చెప్తూ డాక్టర్ కరణ్‌సింగ్ అశోకాహోటల్లో నవంబరు మాసంలో 58 శాతం గదులు అద్దెకు తీసుకోబడ్డాయని చెప్పారు.

అటవీ బంజరు సమస్యపై కార్యాచరణ : రాష్ట్ర వ్యవసాయ కార్మికసంఘం కార్యవర్గ నిర్ణయం

[విశాలాంధ్ర విలేకరి]

హైదరాబాద్, డిసెంబరు 6

అటవీ బంజరు సమస్యపై యిప్పటి నుండీ గ్రామాల్లో కృషిచేయాలనీ, గ్రామాల్లో యీ సమస్యపై సభలు జరిపి, సభ్యత్వాన్ని చేర్పించి, కార్యాచరణ సంఘాలను ఏర్పాటు చేయాలని, దీనికొరకు భూములను అంటిపెట్టుకొని వుండి కార్యకర్తలు గట్టిగా కృషిచేయాలని ప్రదేశ్ వ్యవసాయ కార్మిక కార్యవర్గం నిర్ణయం చేసింది.

ఈ సమావేశం ఈ నెల 1,2 తేదీల్లో, శ్రీ కొండ్రు సుబ్బారావు అధ్యక్షతన హైద్రాబాద్‌లో జరిగింది

ప్రధాన కార్యదర్శి శ్రీ జి. ఎల్లమందారెడ్డి అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘ కార్యవర్గ నిర్ణయాలపైన, నవంబరు 1 వ తేదీన దేశవ్యాపిత ప్రదర్శనలపైనా, రాష్ట్రంలో జరిగిన ప్రధాన కార్యక్రమాలపైనా నివేదిక నిచ్చారు.

కార్యవర్గ సభ్యులు తమ జిల్లాల్లో గత సమావేశం నుండి యింతవరకు జరిగిన కార్యక్రమంపై నివేదిక నిచ్చారు. ఈ క్రింది తీర్మానాలు చేశారు :

గుంటూరు జిల్లా కార్మిక నాయకులు శ్రీ సుధాకర్, వరంగల్ జిల్లా మానుకోట తాలూకా వ్యవసాయ కార్మిక నాయకులు శ్రీ ఎస్. వీరాస్వామి, చిత్తూరు జిల్లా కాళహస్తి తాలూకా వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు శ్రీ అరకయ్య, భూస్వాముల తుపాకిగుండ్లకు గురయిన తునికిపాడు గ్రామస్థుడు శ్రీ పురుషోత్తంల అకాలమరణానికి సంతాపాన్ని తెలియజేస్తూ తీర్మానించారు.

అడవిబంజరు సమస్య విషయమై, గ్రామాల్లో సభలుజరిపి, సభ్యత్వం చేర్పించి, కార్యాచరణ సంఘాలను ఏర్పాటుచేసి, భూములను అంటిపెట్టుకొనివుండి, కార్యకర్తలు గట్టిగా యిప్పటినుండే కృషిచేయాలని నిర్ణయించడమైనది.

వర్జీనియా పొగాకుకు సంబంధించి పని చేసే వ్యవసాయ కార్మికుల వేతనాలు పని పరిస్థితుల ననుసరించి ఒక నివేదికను తయారు చేయుటకు ఒక ఉపసంఘాన్ని నియమించడమయింది. శ్రీ ఎం. వి సుబ్బారావు (కన్వీనర్‌గా) శ్రీయుతులు వై. స్వామిరెడ్డి, కె రాములన్, కె. సుబ్బారావు, పి. భూపతిరావులను సభ్యులుగా నిర్ణయించడమైనది.

కొల్లేరు సరస్సు బంజరు భూములు, బంజరు సాగుదార్ల సమస్యలు పరిశీలించి, ఒక నివేదికను తయారు చేయుటకు ఒక ఉపసంఘాన్ని- శ్రీ కొండ్రు సుబ్బారావు (కన్వీనర్), వంకా సత్యనారాయణ, పి. విజయసారధి, జె. ఎస్. ఆర్. ఆంజనేయశాస్త్రిలను సభ్యులుగా ఏర్పాటు చేయడమైనది.

1969 ఏప్రియల్ మొదటివారంలో రాష్ట్ర వ్యవసాయ కార్మిక మహాసభ జరపాలనీ, ప్రతి 100 మంది సభ్యులకు ఒక ప్రతినిధిని పంపాలనీ, ప్రతినిధి రుసుం రు. 1 చెల్లించాలని నిర్ణయించడమైనది. రాష్ట్ర కార్యాలయానికి జనవరి 25 వ తేదీ లోపల సభ్యత్వ రుసుం 4 పైసలు చెల్లించని యెడల సభ్యత్వం గుర్తించబడదని. మహాసభలో వారిని ప్రతినిధులుగా కూడ గుర్తించకూడదని నిర్ణయించడమైనది. మొత్తం 1 లక్ష 50 వేల సభ్యత్వాన్ని చేర్పించాలని కోటాలు తీసుకొన్నారు.

సభ్యత్వం పుస్తకాలు లేదా, ఫారాలు జిల్లా సంఘాలు అచ్చువేయించుకోవాలి. సభ్యత్వము చేర్పించిన తరువాత తాలూకా సంఘ కార్యాలయాలకు చేర్పించాలి.

మార్చి 20 వ తేదీలోపల అన్ని జిల్లాల్లో జిల్లా మహాసభలు జరిపి అన్ని ఏర్పాట్లు చేయాలని కార్యవర్గం నిర్ణయించింది.

ఆర్. యస్. యస్. పై చర్యకు డిమాండ్

హైద్రాబాద్, డిశంబరు 5

ఆర్. యస్. యస్. అధినేత శ్రీ గోల్వాల్కరు పై వెంటనే చర్యలు తీసుకోవలసిందిగా రిపబ్లికన్ పార్టీ ఆంధ్రప్రదేశ్ శాఖా కార్యవర్గం కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది.

'భారతదేశం హిందువులకే' అని గోల్వాల్కర్ ఢిల్లీలో చేసిన ప్రసంగం, రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులను, లౌకిక రాజ్యాంగ విధానాన్ని వ్యతిరేకించటమేనని రిపబ్లికన్ పార్టీ పేర్కొన్నది

వరంగల్లు తాలూకా కమ్యూనిస్టు సమితి నిర్ణయాలు

వరంగల్లు, డిసెంబరు 6

వరంగల్లు తాలూకా కమ్యూనిస్టు సమితి సమావేశం డిసెంబరు నాలుగైదు తేదీల్లో శ్రీ ఎ. వెంకటయ్య అధ్యక్షతన జరిగింది.

సమావేశానికి శ్రీయుతులు కొండపల్లి గోపాలరావు, ఎన్. పి. మోహనరావు, ఎల్. వెంకట రామయ్యలు కూడా హాజరయారు.

హత్య చెయ్యబడిన అమరజీవి శ్రీవీరాస్వామి మృతిపట్ల సమావేశంలో సానుభూతి తీర్మానం చెయ్యబడింది,

తదుపరి శ్రీ కొండపల్లి గోపాలరావు ప్రదేశ్ సమితి సమావేశ నిర్ణయాలపై నివేదికను సమర్పించారు దానిపై సభ్యులు చర్చలు జరిపారు.

సకాలంలో సేనలను పంపడంద్వారా జెకోస్లొవేకియాను కాపాడిన వార్సారాజ్యాల సైనిక చర్యపట్ల సమావేశం తన హర్షాన్ని వ్యక్తంచేసింది.

తాలూకాలో రెండువేల మంది పార్టీ సభ్యులను చేర్పాలన్న నిర్ణయాన్ని పూర్తి చేసేందుకై సమావేశంలో కోటాలు తీసుకోబడ్డాయి.

ప్రజాస్వామ్య పునఃప్రతిష్ఠకై పాక్ ప్రజల పోరాటం

తుదివరకు కొనసాగుతుందని స్పష్టీకరణ

ఢాకా, డిసెంబరు 6

ఢాకాలో ఒక వారంపాటు పర్యటించడానికై నిన్న వచ్చిన పాక్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్‌కు వ్యతిరేకంగా ప్రతిపక్ష పార్టీలు అనేక ప్రదర్శనలు జరుపుతున్నాయి.

ఈ సందర్భంగా జరిగిన సభలో పాక్ మాజీ వైమానికశాఖాధికారి అస్ఘర్ ప్రసంగిస్తూ "ప్రజాప్రభుత్వం నెలకొల్పబడేవరకూ ప్రజాస్వామ్య పునరుద్ధరణకై పోరాటం కొనసాగి తీరుతుందని" ఉద్ఘాటించారు.

గత మాసం రోజులుగా పశ్చిమ పాకిస్థాన్ అంతటినీ ఊపివేసినవిరసన ప్రదర్శనలకు సంఘీభావం తెలుపుతూ తూర్పుపాకిస్థాన్ ప్రతిపక్ష పార్టీలు ఈ ప్రదర్శనలను ఏర్పాటు చేశాయి

పాకిస్థాన్‌లోని రాజకీయ ఖైదీలను విడుదల చేయాలని డిమాండ్‌చేస్తూ ముల్తాన్ లాహోర్, నవాబ్‌షాహి ప్రాంతాల్లో మొన్న శాంతియుతంగా ప్రజా ప్రదర్శనలు జరిగాయి నవాబ్‌షాహిలో వెయ్యిమంది విద్యార్థులు ఈ ప్రదర్శనలో పాల్గొని, విద్యార్థి నాయకుల విడుదలకు డిమాండ్‌చేస్తూ నినాదాలిచ్చారు.

అస్ఘర్‌ఖాన్ విమర్శ

పాకిస్థాన్ మాజీ వైమానికదళ కమాండర్ ఎయిర్ మార్షల్ అస్ఘర్‌ఖాన్ పశ్చిమ పాకిస్థాన్‌లోని సర్గోదాలో నిన్న ప్రసంగిస్తూ అయూబ్ ప్రభుత్వం తూర్పు పాకిస్థాన్ పట్ల "వలసవాద వైఖరి" అవలంభిస్తున్నదని విమర్శించారు.

పశ్చిమ పాకిస్థాన్ తమను పరిపాలిస్తున్నదని తూర్పు పాకిస్థాన్ ప్రజానీకం భావిస్తున్నారు. తూర్పు పాకిస్థాన్ ప్రజలకు "పరిపాలనలో న్యాయంగా రావలసిన వాటా"ను యివ్వాలి అని ఆయన డిమాండ్ చేశారు.

పశ్చిమ పాకిస్థాన్‌లో అస్ఘర్‌ఖాన్ పర్యటన తీవ్ర సంచలనం సృష్టిస్తూ వుంది. నిన్న యిక్కడ వేలాదిమంది ప్రజానీకం ఆయన వెళ్ళే దారికిరువైపులా నిలబడి ఆయనపై పుష్పవృష్టి కురిపించారు. నాటేలను ఎగజల్లి పూమాలలతో ముంచెత్తారు

తదనంతరం పీపుల్సుపార్టీ అధ్వర్యాన జరిగిన బహిరంగసభలో ఆయన ప్రసంగిస్తూ అధ్యక్ష ఎన్నికలు సక్రమంగానూ, నిష్పాక్షికంగానూ జరిగేందుకు అయూబ్‌ఖాన్ ఎన్నికలకు రెండు మాసాల ముందు తన పదవికి రాజీనామా యివ్వాలని సవాలుచేశారు.

క్రితంసారి జరిగిన ఎన్నికలు అక్రమాలకు ఆలవాలమని ఆయన విమర్శించారు.

పబ్లిక్ రంగంలో రెండవ కేబుల్సు ఫ్యాక్టరీ

న్యూఢిల్లీ, డిసెంబర్ 6

పబ్లిక్ రంగంలో రెండవ కేబుల్ ఫ్యాక్టరీని స్థాపించే ప్రతిపాదనపై ప్రభుత్వం పరిశీలిస్తుంది ఈ విషయాన్ని నేడు రాజ్యసభలో కమ్యూనికేషన్సుశాఖా స్టేట్ మంత్రి శ్రీ బి. కె. గుజ్రాల్ తెలియ చేశారు.

అంతవరకు హిందూస్థాన్ కేబుల్సు ఫ్యాక్టరీలో ఉత్పత్తిని పెంచడంతలు చేయుటం జరుగుతుందని శ్రీ గుజ్రాల్, శ్రీ చంద్రశేఖర్ ప్రశ్నకు సమాధానంగా తెలియజేశారు.

హిందూస్థాన్ కేబుల్సు ఫ్యాక్టరీని విస్తృతం చేసేందుకు ప్రభుత్వం బ్రిటిష్ సంస్థతో ఒప్పందం చేసుకున్నదని సభ్యుడు చేసిన ఆరోపణను శ్రీ గుజ్రాల్ త్రోసిపుచ్చారు.


2 వ వారం
ఇంతగా కడుపుబ్బ నవ్వించిన చిత్రం ఇదివరలో రాలేదని చూసిన వారంతా మెచ్చుకుంటున్న గొప్ప హాస్యరస చిత్రం!
తప్పక చూడండి!!
రవికుమార్ మూవీస్ సమర్పించు
రామకుమార్ ఫిలిమ్సు తెలుగు చిత్రం...
రచన..అనిసెట్టి
దర్శకత్వం సి.వి.రాజేంద్రన్
గలాటా పెళ్లిళ్లు
జయలలిత
శివాజీగణేశన్
నగేష్ తంగవేలు
జ్యోతిలక్ష్మి
విజయకంబైన్స్ రిలీజ్
VIJAYA.

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరఫున ప్రింటర్ అండ్ పబ్లిషర్ : టి. వెంకటేశ్వరరావు. ఎడిటర్: వేములపల్లి శ్రీకృష్ణ [illegible] విజయవాడ-4.